22-09Pg1fV.qxd:22-09Pg1fV.qxd 1/1/02 7:34 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-9-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 232 పేజీలు: 12 వెల: 6.50

भारत सरकार
GOVERNMENT OF BHARAT
सत्यमेव जयते

## నవరాత్రి పర్వదినం సందర్భంగా

# జీఎస్‌టీ పొదుపు

## వేడుక ప్రారంభం

తగ్గించిన జీఎస్‌టీ ధరలు నేటి నుంచి దేశమంతా వర్తిస్తాయి

అనేక రోజువారీ వస్తువులపై జీఎస్‌టీ సున్నా లేదా 5 శాతమే

ప్రాథమిక పన్ను శ్లాబులు ఇప్పుడు రెండు మాత్రమే



## వస్తు సేవలు 99 శాతం పన్ను రహితం లేదా 5.18 శాతాల పరిధిలో ఉంటాయి

| వర్గం | నుంచి | కు | పొదుపు |
|---|---|---|---|
| కిరాణా సరుకులు | 18/12/5% | NIL/5% | 13% దాకా పొదుపు |
| రోజువారీ నిత్యావసరాలు | 18/12% | 5% | 13% దాకా పొదుపు |
| దుస్తులు - పాదరక్షలు | 18/12% | 5% | 7% దాకా పొదుపు |
| ఆరోగ్యం - జీవిత బీమా | 18% | NIL | 18% దాకా పొదుపు |
| మందులు | 12% | NIL/5% | 7-12% దాకా పొదుపు |
| రాత సామగ్రి | 5/12% | NIL/5% | 7% దాకా పొదుపు |








### వీటిపై కూడా జీఎస్‌టీ రేట్ తగ్గింపు

ట్రాక్టర్ (1800 సిసి వరకు)



పొదుపు: రూ.40,000

చిన్న కార్లు (1500 సిసి వరకు)



పొదుపు: సుమారుగా రూ.70,000

బైకులు/స్కూటర్లు (350 సిసి వరకు)



పొదుపు: సుమారుగా రూ.8,000

టెలివిజన్



పొదుపు: రూ.3,500

ఎయిర్ కండీషనర్



పొదుపు: రూ.2,800

## ఇప్పుడు ఇంటింటా మరింత పొదుపు.... ఆనందం రెట్టింపు



“కొత్త జీఎస్‌టీ సంస్కరణతో దేశంలో ప్రతి కుటుంబానికి ఎనలేని బ్రీపయోజనం. పేదలు, నవ్య-మధ్యతరగతి, మధ్యతరగతి, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువతరం యావత్తూ పన్ను తగ్గింపు నుంచి లబ్ధి పొందుతారు.”

**నరేంద్ర మోదీ**
ప్రధానమంత్రి

జీఎస్‌టీ మెరుగైనది... సరళమైనది!

తగ్గించిన రేట్లు... 'జీఎస్‌టీ' లో ఇతర మార్పుల జాబితా కొరకు స్కాన్ చేయండి

@cbic_india @cbicindia @CBICINDIA @cbicindia @CBICIndia www.cbic.gov.in

CBC 15502/13/0020/2526



ఆదివారం జబల్పూర్‌లో ప్రధాని మోడీ పుట్టిన రోజు సందర్భంగా 'నమో యువ రన్' నిర్వహించిన యువకులు

# వచ్చే దశాబ్దానికి కూడా మోడీయే ప్రధాని

## రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో కూడా ప్రధానిమోడీయే ప్రధాని అభ్యర్థి అవుతారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేసారు. దేశంలో ఎన్నిసార్లు ఎన్నికలు జరిగినా ప్రధాని పోస్టుకు ఖాళీలేదని, అది మోడీకే కేటాయించినట్లు రాజ్‌నాథ్ వెల్లడించారు. ప్రధాని మోడీతో తనకున్న సాన్నిహిత్యాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజలతో మమేకం అయ్యే విధంగా ఆయనకున్న వైవిధ్యభరితమైన తీరు మరెవ్వరికీ లేదని, సంక్షోభాల్లో ఆయన కీలక నిర్ణయాలు తీసుకోగలుగుతారన్నారు.ప్రధాని నాయకత్వంలో ఎలాంటి మార్పు ఉండబోదని, 2029, 2034 ఆపై ఐదేళ్లలో కూడా ప్రధానిగా మోడీయే నిలుస్తారని రక్షణ మంత్రిరాజ్‌నాథ్ స్పష్టంచేసారు.

## వారం - వర్జ్యం

22-09-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి రా.2.57
ఉత్తరఫల్గుణి ఉ.11.26
వర్జ్యం : రా.8.37-రా.10.22
దు.ము.12.25-1.14, 2)ము.2.51-3.40
రాహుకాలం - ఉ.7.30-9.00

## వారాఫలం

**మేషం :** ముఖ్యమైన విషయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

**వృషభం:** దూరప్రాంత ప్రయోజనాలు కలిసి వస్తాయి. కొంతలో కొంత ఋణాలను తీరుస్తారు.

**మిథునం:**కారణం లేని చికాకు మీకు కొంత ఇబ్బంది కలిగిస్తుంది. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కర్కాటకం:**ఇంటా బయటా అనుకూల వాతావరణం నెలకొంటుంది. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**సింహం:**కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామితో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించడం చెప్పదగిన సూచన.

**తుల :** ముఖ్య పత్రములను పోగొట్టుకొనడం లేదా కనపడకపోవటం వంటి సమస్యలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం:**బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు చేస్తారు.

**మకరం:** సోదరుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం:** ఓర్పుతో, నేర్పుతో అందరితో కలిసి పనిచేసే ధోరణి వలన విజయాల దిశగా పయనిస్తారు.

**మీనం :** మాటల వరకే కోపమును పరిమితము చేయటం వలన లాభపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఆదివారం న్యూఢిల్లీలో మెప్మా సంస్థ ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డును స్వీకరిస్తున్న దృశ్యం

# 'మెప్మా'కు 9 స్కోచ్ అవార్డులు

## పట్టణ పేదరిక నిర్మూలన కృషిలో మెప్మా సరికొత్త రికార్డు

### ఢిల్లీలో అవార్డు అందుకొన్న మిషన్ డైరెక్టర్ భరత్

**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి చెందిన మెప్మా సంస్థకు 9 ప్రతిష్ఠాత్మక అవార్డులు వచ్చాయి. పేదరిక నిర్మూలనకు చేసిన విశేష కృషికి గాను ఈ అవార్డులు వరించాయి. మొత్తం 9 విభాగాల్లో అవార్డులురాగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ స్కోచ్ ప్లాటినం అవార్డులను స్వీకరించారు. మెప్మా సంస్థ పట్టణ పేదరిక నిర్మూలనకు చేపడుతున్న వినూత్న పథకాలకు దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని ఆయన కొనియాడారు. ఈ స్కోచ్ ప్లాటినం అవార్డు ఆంధ్రప్రదేశ్‌కు రావటం గర్వకారణమని తెలిపారు. పట్టణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వినూత్న మార్గాలను ఈ అవార్డు దేశానికి చాటిచెప్పిందని తేజ్ భరత్ అన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణ సహకారంతో ఈ 9 అవార్డులు కైవసం చేసుకోవడం సాధ్యపడిందని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2007 జులైలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఏర్పాటైంది. నగరపాలిక, పురపాలికలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లోని మహిళలతో సంఘాలను ఏర్పాటు చేసి వారికి పొదుపుతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మరో విభాగంలో ఎపిఎస్ఆర్‌టిసి ప్రతిష్ఠాత్మక 'స్కోచ్ అవార్డ్' సాధించింది. 2025 ఏడాదికిగాను ప్రతిష్ఠాత్మకమైన 'స్కోచ్ అవార్డ్'ను ఆర్టీసీ కైవసం చేసుకుంది. డిజిటల్ టికెట్లు జారీ చేసే విధానం సమర్థంగా అమలు చేస్తున్నందుకు ఈ అవార్డు సాధించింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఛీఫ్ ఇంజనీర్ వై. శ్రీనివాస రావు అవార్డు అందుకున్నారు. అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఆయన ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. రెవెన్యూ శాఖకు 2 'స్కోచ్' అవార్డులు లభించాయి.

# జిఎస్టీ పండుగ

>> ప్రధానిమోడీ తన సందేశంలో భారత్ ఇపుడు ఆత్మనిర్భర్‌భారత్‌వైపు ముందడుగు వేసిందని అన్నారు. ఆదివారం దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. నేటినుంచి భావితరం జిఎస్టీ సంస్కరణలు అమలవుతున్నాయని, పండుగల సందర్భంగా జిఎస్టీ హేతుబద్ధీకరణతో పండుగ ప్రారంభం అయిందని అన్నారు. మీ పొదుపు కార్యాచరణ మరింతపెరుగుతుందని, మీకు ఇష్టమైన వస్తువులన్నింటినీ మరింత సులువుగా కొనుగోలుచేసుకోగలుగుతారని అన్నారు. సామాన్య, మధ్యతరగతి, యువత, మహిళలు, ట్రేడర్లు ఈ జిఎస్టీ హేతుబద్ధీకరణ కొత్తతరం జిఎస్టీ సంస్కరణలతో మరింత లబ్దిపొందుతారని చెప్పారు. జిఎస్టీలో తెచ్చిన సంస్కరణలు భారత్ అభివృద్ధి గతిని మార్చివేస్తాయని, సరళీకృత వాణిజ్యంతో ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించగలుగుతామని చెప్పారు దేశ అభివృద్ధిలో ప్రతి రాష్ట్రం కూడా సమానభాగస్వామి అవుతుందని అన్నారు. 2017లోనే తమ ప్రభుత్వం చరిత్రాత్మక ముందడుగువేసి జీఎస్టీని అమలులోకి తెచ్చిందని గుర్తుచేసారు. దశాబ్దాలుగా దేశ ప్రజలు విభిన్న పన్నులతో సతమతం అయ్యేవారని, ఏకీకృత పన్ను విధానంకింద జాతిశ్రేయస్సు దృష్ట్యా ఒకే పన్న వ్యవస్థను అమలులోకి తెచ్చామని దేశంలో పన్నులరంగంలో జరిగిన అతిపెద్ద సంస్కరణ ఉన్నదంటే అది జిఎస్టీయేనని ప్రధాని అన్నారు. సంస్కరణలు అనేవి నిరంతర ప్రక్రియ అని సమయానుకూలంగా దేశానికి మార్పులు భావితరం సంస్కరణలు కూడా అవసరమన్నారు. దేశంలో ప్రస్తుత సంస్కరణలను పరిగణనలోనికి తీసుకునే జిఎస్టీ వ్యవస్థలో కొత్త సంస్కరణలు తెచ్చామన్నారు. జిఎస్టీ 2.0లో 12,28 శ్లాబ్‌లను తొలగించామని, ఐదు, 18శాతం శ్లాబ్‌లను మాత్రమే కొనసాగిస్తున్నట్లు మోడీ చెప్పారు. ఈ రెండుశ్లాబులతోనే మొత్తం అన్ని సేవలు, ఉత్పత్తులు కవర్ అవుతాయని, విలాస వస్తువులకోసం మాత్రమే 40శాతం శ్లాబ్ కొనసాగించామని అన్నారు 12శాతం పరిధిలో ఉన్న ఉత్పత్తుల్లో 99శాతం ఐదుశాతం పరిధిలోకి వచ్చాయని, జిఎస్టీతో వన్‌నేషన్ వన్ ట్యాక్స్ చిరకాల స్వప్నం సాకారం అయిందన్నారు. నాగరిక్ దేవోభవ నినాదంతో ముందుకెళుతున్నామని, నిత్యజీవితంలో అనేక విదేశీ వస్తువులు వాడకాన్ని తగ్గించాలని, భారత్‌లో తయారైన వస్తువులే మనం వాడాలని, ప్రజలంతా స్వదేశీ మంత్రి పాటించాలనికోరారు. చిన్న, సూక్ష్మ, కుటీర, ఎంఎస్ఎంఈలు అయినా భారతదేశం శ్రేయస్సు శిఖరాగ్రంలో ఉన్నప్పుడు చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైనవన్నారు. భారతదేశ తయారీ, నాణ్యత ఒకప్పుడు ఉన్నతంగా ఉండేవని.. మనం ఆ వైభవాన్ని తిరిగి పొందాలన్నారు. మన పరిశ్రమలు ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండాలని మనం ఉత్పత్తి చేసేది ప్రపంచంలోని అత్యుత్తమ ప్రమాణాలను అధిగమించాలని మోదీ పిలుపునిచ్చారు. మన ఉత్పత్తులు భారతదేశ, ప్రపంచ ప్రతిష్టను పెంచాలన్నారు. గత 11 సంవత్సరాలలో 250 మిలియన్ల మంది ప్రజలు పేదరికాన్ని అధిగమించారని ఒక పెద్ద నవ మధ్యతరగతి ఉద్భవించిందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. 1.2 మిలియన్ల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపులు మధ్యతరగతికి గణనీయమైన ఉపశమనాన్ని అందించాయని పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలు గృహనిర్మాణం, స్కూటర్లు, కార్లు, హోటల్స్ వంటి ఖర్చులను తగ్గిస్తాయన్నారు. పేదలు, నవమధ్యతరగతి రెండింతలు ప్రయోజనం పొందుతారని ఆయన తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో పన్నులు, టోల్‌ల సంక్లిష్టతల నుంచి విముక్తి కంపెనీలకు ఒక సవాలుగా ఉందన్నారు. నిత్యావసర వస్తువులయిన కాఫీ, నెయ్యి, బిస్కట్లు, నూనెలు వంటివి నేటినుంచి మరింత చౌకగా అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్తకార్లు కూడా చౌకధరలకే వస్తాయన్నారు. ఆరోగ్యబీమా వంటివాటిప్రీమియంలపై జిఎస్టీ కూడా తగ్గుతుందన్నారు. దీనివల్ల ప్రజల్లో వినిమయ సామర్థ్యం పెరుగుతుందని, పండుగ సీజన్లలో కొనుగోళ్లు మరింత పెరుగుతాయన్నారు. జిఎస్టీ హేతుబద్ధీకరణకు సంబంధించి రెండుశ్లాబులు తెచ్చినతర్వాత ఈ ఏడాది తొలినాళ్లలోనే ఆదాయపు పన్ను కొత్త శ్లాబులు కూడా ప్రకటించిన అంశాన్ని గుర్తుచేసారు. 12 లక్షలవరకూ కొత్త ఆదాయపు పన్నుపరిమితిని పెంచినట్లు ప్రధాని గుర్తుచేసారు. ఆదాయపు పనున్న సేవింగ్స్, జిఎస్టీలో పొదుపు వంటి కీలక నిర్ణయాలతో దేశంలో ఒక్క ఏడాదిలోనే రూ.2.5 లక్షలకోట్లు ప్రజాధనం పొదుపుచేయగలిగినట్లు ప్రధాని చెప్పారు. ప్రతి ఇంట్లో స్వదేశి చిహ్నమే ఉండాలని, ప్రతి షాపును కూడా స్వదేశీ ఉత్పత్తులతోనే ఏర్పాటుచేయాలని కోరారు. నేను స్వదేశీ వస్తువులనే కొంటాను, స్వదేశీ వస్తువులనే అమ్ముతానని గర్వంగా చెప్పాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ప్రతిపౌరుడు స్వదేశీ ప్రతిజ్ఞ తీసుకోవాలని ప్రధాని దేశప్రజలకు విజ్ఞప్తిచేసారు.

# ఆర్డీటీ సేవలు యధాతథం

## కేంద్రంతో మాట్లాడుతున్నాం, మానవత్వానికి చిరునామా మాంఛో ఫెర్రర్: మంత్రి లోకేష్

>> కలిగిన అంతరాయం తదనంతర పరిణా మాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి అన్ని మార్గాలు చూస్తున్నామని, కేంద్రంతో ఇదివరకే సంప్రదించా మని, ఆర్డీటీ సేవలు కొనసాగించేందుకు అవసర మైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. తెలుగుప్రజలతో ఆత్మీయ, మానవతా సేవా బంధం పెనవేసుకున్న ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు.

# ఇవి చారిత్రక సంస్కరణలు

>> సులభంగా హృదయానికి చేరుతుందని చెప్పడం తెలిసిందే. వాణిజ్య పన్నుల శాఖ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయాన్ని ఇరు తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది వ్యాపారులు, అకౌంటెంట్లు, అధికారులు, ఉద్యోగులు, నిపుణులు అభినందించారని జిఎస్టీ 2.0 అనేది కేవలం పన్ను సంస్కరణ కాదు.. ఇది ప్రజలే ముందు అనే విధానం. ఇది ఖర్చులను తగ్గిస్తుంది, అనుసరించే విధానాన్ని సులభతరం చేయడంతోపాటు ప్రతి ఇంటిని, రైతులను, విద్యార్థు లను శక్తివంతం చేయడంతోపాటు వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ట్రాక్టర్ల నుండి పాఠ్యపుస్తకాలు, మందుల వరకు ఆదా చేసిన ప్రతి రూపాయి సుస్థిరాభివృద్ధికి దోహదపడుతుంది. ఇది కేవలం పన్ను సంస్కరణ కాదు ఇది ఒక మార్పు తెలిపారు సోమవారం ఉదయం తొలిగంటల నుంచి పౌరసంబంధాలల్లోకి రానున్న జిఎస్టీ 2.0 నెక్స్ట్‌జెన్ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయి. ఈ సంస్కరణల ద్వారా అదనంగా దాదాపు ..2 లక్షల కోట్ల ప్రయోజనం లభిస్తుందని అంచనా. 'ప్రజలే ముఖ్యం' అనే విధానంతో తీసుకొచ్చిన ఈ కొత్త జిఎస్టీ విధానం ప్రతి ఇంటికీ, రైతులకు, విద్యార్థులకు, వివిధ రంగాలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు ఈ మార్పు వల్ల ..8,000 కోట్ల ప్రయోజనంలభించనుంది. వస్తువులపై జిఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు ధరల భారం తగ్గింది. వెన్న, నెయ్యి, పనీర్, సబ్బులు, షాంపూ, హెయిర్ ఆయిల్, ప్రాసెస్డ్ ఫుడ్, బిస్కెట్లు, కాఫీ వంటి వాటిపై పన్ను తగ్గింది. అలాగే, పాశ్చరైజ్డ్ పాలు, ప్యాకేజ్డ్ పనీర్, బ్రెడ్ వంటి వాటికి జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు లభించింది. ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, టివిలు, ఎసిలు, సిమెంట్ వంటి వాటిపై జిఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడంతో మధ్యతరగతి వారికి పెద్ద ఊరట లభించింది.

**రాష్ట్రానికి దక్కనున్న ప్రయోజనాలు:**

ఆరోగ్యకర, సుసంపన్న, సంతోషకరమైన సమాజాన్ని సాధించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనకు జిఎస్టీ 2 సంస్కరణలు దోహదం చేస్తాయి. ప్రభుత్వం నిర్దేశించిన 10 మార్గదర్శక సూత్రాలైన పేదరికం లేని సమాజం, జనాభా నిర్వహణ మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యం ఉపాధి, నీటి భద్రత, రైతు సంక్షేమం, ప్రపంచస్థాయి లాజిస్టిక్స్ అభివృద్ధి, ఇంధన వినియోగంలో ఖర్చు తగ్గింపు, చేతి వృత్తుల అభివృద్ది, స్వచ్ఛ ఆంధ్ర, డీప్ టెక్ సాంకేతికత వినియోగం వంటి సూత్రాల సాధనకు ఈ సంస్కరణలు తోడ్పడతాయని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు ఏ ఆ ప్రకటనలో తెలిపారు.

# భారత్ అఖండ విజయం

>> లోనూ నాలుగు క్యాచ్‌లు జారవిడవడంతో పాక్ బ్యాటర్లు పరుగుల పండుగ చేసుకున్నారు. ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్(58) అర్థ శతకంతో చెలరేగగా.. సయిూం ఆయిూబ్(21) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే.. శివం దూబే రెండు వికెట్లు తీసి పాక్ జోరుకు కళ్లెం వేశాడు. ఆఖర్లో సల్మాన్ అఘా (17 నాటౌట్) ధనాధన్ ఆడగా పాక్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది.ఆసియాకప్ లీగ్ దశలో భారత బౌలర్లను ఎదుర్కోలేక చాపచుట్టేసిన పాకిస్థాన్ ఈసారి గొప్పగా పోరాడింది. సూపర్ 4 మ్యాచ్‌లో టాస్ ఓడిన పాకిస్థాన్ బ్యాటర్లు సమిష్టిగా రాణించడంతో భారీ స్కోర్ చేసింది. 21 పరుగులకే తొలి వికెట్ కోల్పోయిన ఆ తర్వాత పుంజుకుంది. భారత బౌలర్లు, ఫీల్డర్ల వైఫల్యంతో ధనాధన్ ఆడిన సయిూం ఆయూబ్ (21), ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్ (58) కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. పవర్ ప్లేలో ఇద్దరూ బౌండరీలతో రెచ్చిపోగా వికెట్ నష్టానికి 55 రన్స్ చేసింది పాక్. ఆ తర్వాత కూడా ఈ జోడీ దూకుడు పెంచుతూ పోయింది. హుస్సేన్ టలాట్ 10, మొహమ్మద్ నవాజ్ 21, సల్మాన్ అఘా 17, ఫహీమ్ అష్రాఫ్ 20 పరుగులు చేయడంతో పాకిస్తాన్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. భారత బౌలర్లలో శివమ్ దూబె 2 వికెట్లు తీయగా, హార్దిక్ పాండ్యా, కుల్‌దీప్ యాదవ్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం పాక్ నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యఛేదనలో భారత ఓపెనర్లు దంచేశారు. తొలి ఓవర్ నుంచే ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ బౌండరీలతో హోరెత్తించారు. ఇద్దరూ సమయోచితంగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులెత్తించారు. పవర్ ప్లేలో భారత్ వికెట్ కోల్పోకుండా 69 పరుగులు చేసింది. మంచి దూకుడు మీదున్న సమయంలో ఫహీమ్ అష్రాఫ్ బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 28 బంతులెదుర్కొని 8 ఫోర్లతో గిల్ 47 పరుగులు చేశాడు. వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ క్రీజులో నిలబడలేకపోయాడు. మూడు బంతులెదుర్కొని పరుగుల ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. అనంతరం తిలక్ వర్మతో కలిసి జట్టు ఇన్నింగ్స్ చక్కదిద్దుతున్న సమయంలోనే అబ్రార్ అహ్మద్ బౌలింగ్ అభిషేక్ శర్మ బంతిని బౌండరీ తరలించే యత్నంలో హారిష్ రవూఫ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. సంజూ శాంసన్ 13 పరుగులు చేసి వెనుదిరిగాడు. హార్దిక్ పాండ్యా(7)తో కలిసి తిలక్ వర్మ (19) జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇంకా ఏడు బంతులుండగానే, భారత్ 4 వికెట్లు కోల్పోయి 172 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. భారత బ్యాటర్లలో అభిషేక్ వర్మ (74), శుభ్‌మన్ గిల్ (47), తిలక్ వర్మ 30, సంజూ శాంసన్ 13, హార్దిక్ పాండ్యా 7 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో హారిస్ రవూఫ్ 2 వికెట్లు పడగొట్టగా, అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రాఫ్ చెరో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించిన అభిషేక్ వర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# ఐఐటి ఖరగ్‌పూర్‌లో పిహెచ్‌డి విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** దేశంలోని అత్యుత్తమ ఐఐటిలో ఒకటిగా పేరొందిన ఖరగ్ పూర్ ఐఐటిలో పిహెచ్‌డి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఖరత్‌పూర్ ఐఐటిలో ఈ ఏడాది ఇది ఐదవ ఘటన కావడం గమనార్హం. వివరాలు ఇలావున్నాయి. ఝూర్ఖండ్‌కు చెందిన హర్ష్‌కుమార్ పాండే (27) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి చేస్తున్నాడు. పాండే హాస్టల్‌లో వుంటున్నాడు. శనివారం మధ్యాహ్నం అతని తండ్రి మనోజ్ కుమార్ పాండే కుమారుడికి ఫోన్ చేయగా స్పందించలేదు. దీంతో అనుమానం వచ్చిన ఆయన సెక్యూరిటీ అధికారులకు సమాచారం అందించి వాకబు చేయమని కోరాడు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఐఐటి సెక్యూరిటీ అధికారులు అంబేద్కర్ హాల్‌లోని హర్ష్ కుమార్ గదికి రాగా లోపలి నుంచి గడియ పెట్టి వుంది. దీంతో సెక్యూరిటీ అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చిన తరువాత అందరు కలిసి తలుపులను బద్దలు కొట్టగా హర్ష్ కుమార్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని వున్నాడు. వెంటనేహర్ష్ కుమార్‌ను క్యాంపస్‌లోని బిసిరాయ్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చని పోయినట్లు వైద్యులు తెలిపారు.

# తెలుగురాష్ట్రాల గుండెలపై ఆల్మట్టి కుంపటి

**హైదరాబాద్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** ఆల్మట్టి ఎత్తు పెంపునకు కర్నాటక ప్రభుత్వం చేపడుతున్న ఎగువ కృష్ణ ప్రాజెక్టు ఫేజ్-3 వల్ల తెలుగురాష్ట్రాలు కరువు కోరల్లో విలవిలలాడే పరిస్థితి ఏర్పడబోతుంది.ఆల్మట్టి పెంపు వల్ల దిగువన ఉన్న తెలంగాణకు,ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుంది. చెన్నై తాగునీటి పథకంకి కూడా ప్రమాదం పొంచి ఉంది. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును ప్రస్తుత 519 మీటర్ల నుండి 524 మీటర్లకు పెంచడానికి సన్నద్ధమైందని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య చేసిన ప్రకటనలు తెలుగు రాష్ట్రాలలో ప్రకంపనలు రేపుతున్నాయి. భూసేకరణ కోసం 70,000 కోట్ల ఖర్చుచేసి 1.33 లక్షల ఎకరాల భూమిని సేకరించే ప్రతిపాదనను ఆమోదించడంతో తెలంగాణలో బిఆర్ఎస్,కాంగ్రెస్‌మధ్య రాజకీయ విమర్శలు ప్రతివిమర్శలు మొదలైనాయి. భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలమట్టిపై మౌనం వహించడాన్ని ప్రశ్నించింది. ఎట్టకేలకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆల్మట్టిని నిర్ద్వంద్వంగా వ్యతిరేకిస్తామని ప్రకటించారు. ఆల్మట్టి ఎత్తుపెంపును మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్‌ను వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును అనుమతించాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఆల్మట్టి ఎత్తు పెంపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యొక్క నదీతీర హక్కులకు శాశ్వతంగా హానికరం కాబట్టి స్టే ఆర్డర్ పొందింది. ఆల్మట్టి ఎత్తు పెంపు వివాదం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, కర్ణాటక ప్రభుత్వం ఆనకట్ట ఎత్తును పెంచడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంపుదల వల్ల కర్ణాటక అదనంగా 100 టిఎంసి అడుగుల నీటిని నిల్వ చేసుకునేందుకు వీలు కలుగుతోంది. ఆల్మట్టి డ్యామ్‌కారణంగా ఇప్పటికే ప్రతి వర్షాకాలం పశ్చిమ మహారాష్ట్రాలోని సాంగ్లీ,కొల్లాపూర్ జిల్లాలు ముంపుకు గురవడమే కాకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొవడం రివాజుగా మారింది.

# నేడు మహారాజా అగ్రసేన్ జయంతి మహోత్సవం

## హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో వేడుకకు భారీ ఏర్పాట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు21:** మహారాజ అగ్రసేన్ 5149వ జయంతి మహోత్సవం జరుగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్, రోడ్ నెంబర్12, మహారాజా అగ్రసేన్ చౌక్‌లో అగ్రసేన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగనున్నాయి.. అఖిల భారత వైశ్ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ, వార్త సిఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరవుతున్నారు. గౌరవ అతిథులుగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ,జూపల్లి కృష్ణారావు,డాక్టర్ డి.అనసూయ సీతక్క, గడ్డం వివేకానంద, ఎ.లక్ష్మణ్‌కుమార్,వాకిటి శ్రీహరి,టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పాల్గొంటున్నారు. ఎంపి అనిల్‌కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నగేందర్, మాజీ ఎంపీ,టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ గౌరవ అతిథులుగా హాజరవుతున్నారు. అగర్‌వాల్ సమాజ్, అగ్రసేన్ సమాజం వారు పెద్ద ఎత్తున హాజరు కానున్నారు. తరువాత అగ్రసేన్ కాశీలో భగవాన్ శివుడిని ప్రసన్నం చేసుకోవడానికి కఠిన తపస్సు చేశాడు. అగ్రసేన్ తపస్సుతో సంతోషించిన శివుడు, మహాలక్ష్మి దేవిని ఆరాధించమని సూచించాడు. అగ్రసేన్ మహాలక్ష్మి దేవిని ఆరాధించాడు. ఆమె ప్రత్యక్షమై, తన ప్రజల సంక్షేమం కోసం వ్యాపారాన్ని వృత్తిగా చేపట్టమని చెప్పింది. ఆమె అగ్రసేన్‌ను ఆశీర్వదించి, కొత్త రాజ్యాన్ని స్థాపించమని ఆదేశించింది. మహాలక్ష్మి ఆశీస్సులతో అగ్రసేన్ మహారాజు, రాణితో కలిసి దేశమంతా కొత్త రాజ్యానికి స్థలం వెతికేందుకు బయలుదేరారు. ఒక ప్రదేశంలో ఆయన పులి పిల్లలు మరియు తోడేళ్ల పిల్లలు కలసి ఆడుకుంటున్న దృశ్యాన్ని చూశాడు. దీనిని శుభసూచకంగా భావించి, ఆ ప్రాంతాన్ని వీరభూమి (వీరుల భూమి)గా గుర్తించి, అక్కడే రాజ్యం స్థాపించాడు. ఆ నగరానికి "అగ్రోహా" అని పేరు పెట్టారు. అగ్రోహా వ్యవసాయం, వ్యాపారంలో అభివృద్ధి చెందింది. మహారాజ అగ్రసేన్ తన ప్రజల శ్రేయస్సు కోసం అనేక యజ్ఞాలు చేశారు. ఆ రోజుల్లో యజ్ఞం చేయడం అనేది శ్రేయస్సుకు చిహ్నంగా భావించేవారు. అలాంటి ఒక యజ్ఞం జరుగుతున్నప్పుడు, బలి ఇవ్వడానికి తీసుకువచ్చిన ఒక గుర్రం యజ్ఞవేదిక దగ్గర నుండి తప్పించుకోవడానికి బాగా ప్రయత్నిస్తున్నది. దానిని గమనించిన మహారాజ అగ్రసేన్ కరుణతో నిండిపోయి, సిరి సంపదను మృగాల బలితోనే సాధించాలా అని ఆలోచించాడు.ఈ విషయాన్ని ఆయన మంత్రులతో చర్చించాడు.మంత్రులు... మహారాజ అగ్రసేన్ అహింసను అవలంబిస్తే, పొరుగు రాజ్యాలు దీనిని బలహీనతగా భావించి అగ్రోహాపై దాడి చేయవచ్చు అని అన్నారు. దానికి మహారాజ అగ్రసేన్, అన్యాయం, హింసలను ఆపడం బలహీనత కాదని సమాధానమిచ్చి, తన రాజ్యంలో ఎలాంటి హింసా చాటువలు జరగకూడదని, జంతువులను చంపకూడదని ప్రకటించాడు. తర్వాత మహారాజ అగ్రసేన్ 18 మహా యజ్ఞాలు నిర్వహించాడు. ఆయన తన రాజ్యాన్ని 18 మంది కుమారులలో పంచి, వారి గురువుల పేర్ల ఆధారంగా 18 గోత్రాలను స్థాపించాడు. ఈ 18 గోత్రాలు భగవద్గీతలోని 18 అధ్యాయాల వలె వేర్వేరుగా ఉన్నా, మొత్తం కలసి ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటాయి.


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME, STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 07382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

1. ECHS Cell, Headquarters Telangana and Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of deceased soldiers and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana and Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vac | Location of Vacancies (ECHS Polyclinics) |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 06 | Anantpur, Chittoor, Giddalur, Kadapa, Khammam & Nellore |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/ | 04 | Chittoor, Giddalur, Golconda & Secunderabad-I |
| Medical Officer | MBBS | 75,000/- | 26 | Anantpur, Eluru, Giddalur(03), Guntur (03), Kadapa, Khammam, Kurnool, Mahabubnagar, Nellore, Secunderabad-I (09), Secunderabad-II, Vijayawada (02) & Sainikpuri |
| Dental Officer | BDS | 75,000/- | 11 | Eluru, Golconda, Guntur, Karimnagar, Kurnool, Mahabubnagar, Nellore, Secunderabad-I (02), Vijayawada & Sainikpuri |
| Dental Hygienist | Diploma in Dental Hygienist/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 11 | Anantapur, Chittoor, Eluru, Guntur, Kadapa, Khammam, Mahabubnagar, Nellore, Sainikpuri, Secunderabad-I & Secunderabad-II |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 13 | Anantur, Chittoor, Golconda, Guntur, Kadapa, Karimnagar, Khammam, Mahabubnagar, Nellore, Secunderabad-I(02), Secunderabad-II, & Vijayawada |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with | 28,100/- | 08 | Anantpur, Karimnagar, Mahabubnagar, Secunderabad-I(02), Secunderabad-II, Vijayawada & Sainikpuri |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 03 | Golconda, Guntur & Secunderabad-II |
| Nursing Assistant | BSc Nursing, GNM/ Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 11 | Anantpur, Chittoor, Giddalur, Golconda (02), Karimnagar, Mahabubnagar, Secunderabad-I(02), Secunderabad-II & Vijayawada |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 04 | Chittoor, Giddalur, Golconda & Secunderabad-I |
| IT Net Tech | Diploma/Certificate/Equivalent in IT Networking, Computer Application | 28,100/- | 02 | Secunderabad-I (02) |
| Data Entry Operator/Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 22,500/- | 11 | Anantpur, Eluru, Golconda, Mahabubnagar, Secunderabad-I (04), Secunderabad-II, Sainikpuri & Vijayawada |
| Female Attendant | Literate | 16,800/- | 06 | Chittoor, Eluru, Guntur, Kadapa, Khammam & Sainikpuri |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 08 | Anantpur, Eluru, Golconda, Guntur, Karimnagar, Khammam, Kurnool & Sainikpuri |
| Driver | 8th Class/ Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Anantpur, Chittoor, Kadapa, Karimnagar, Mahabubnagar, Nellore & Secunderabad-II |
| Safaiwala | Literate | 16,800/- | 10 | Anantpur, Chittoor, Eluru, Giddalur, Golconda, Karimnagar, Khammam, Mahabubnagar, Secunderabad-II & Sainikpuri |
| Peon | 8th Class or GD Trade (Armed Forces) | 16,800/- | 06 | Eluru, Golconda, Guntur, Karimnagar, Secunderabad-II & Sainikpuri |

**PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY**

2. **For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES**. For additional details, contact on Tele No 07382361574 & email ID : echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen. 3. **Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad-500010, Telangana by **05 Oct 2025 (1800 hours)**. Any application received after **05 Oct 2025** will not be accepted. **Online applications will not be accepted. 4. Written Test cum Interview Date, Timing & Venue. Date & time of written test will be intimated to all accepted applicant through email. Candidates meeting the Qualitative Requirements will only be called for written test. Subsequently written test qualified candidates will be called for interview.** Candidates must bring all the original educational certificates, work experience certificate, registration certificate (medical and para medical staff) discharge book, PPO, Service Records, PAN Card, Aadhar Card and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

**NOTE : CANDIDATES NOT SUBMITTING COMPLETE / INCORRECT DOCUMENT WILL NOT BE CALLED FOR INTERVIEW**

: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

విశాఖపట్నం

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

22-9-2025
సోమవారం
సంపుటి: 31
సంచిక: 232
పేజీలు: 12 వెల: 6.50





# దసరాతో జీఎస్టీ పండుగ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** జీఎస్టీ సంస్కరణలు, శ్లాబుల హేతుబద్ధీకరణతో దేశాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని నేటినుంచి రెండు పండుగలు ప్రారంభం అవుతున్నాయని, ఒకటి శరన్నవరాత్రి వేడుకలు అయితే మరోటి జీఎస్టీ పొదుపు పండుగ అని పేర్కొన్నారు. దేశప్రజలకు నవరాత్రి శుభాకాంక్షలు తెలిపిన >>2

**తాజా సంస్కరణలతో అభివృద్ధి మరింత వేగిరం**

**ఆత్మనిర్భర్ వైపు ఇది మరో ముందడుగు: ప్రధాని మోడీ**

**పేదలు, మధ్యతరగతి ప్రజలలో హర్షాతిరేకాలు**

**కత్తెర నుంచి కారుదాకా అన్నీ మరింత అందుబాటులోకి**

**90శాతం వస్తువులు 5% శ్లాబ్‌లోకి**

**33 ప్రాణాధార ఔషధాలపై జీఎస్టీ రద్దు**

**'నాగరిక్ దేవో భవ' నినాదంతో ముందడుగు: పిఎం**

## రెండు శ్లాబ్‌ల పన్ను నేటి నుంచే అమలు

### 5 శాతం

- సాధారణ ఔషధాలు, వైద్యపరికరాలు డయాగ్నస్టిక్ కిట్లు,
- నెయ్యి, పన్నీరు, బట్టర్, నమ్‌కీన్; కెచప్, జామ్, డ్రైఫ్రూట్స్, కాఫీ, ఐస్‌క్రీమ్స్,
- హెయిరాయిల్, టాయిలెట్ సోప్‌బార్‌లు, షాంపూలు, టూత్‌బ్రష్‌లు, టూత్‌పేస్ట్, టాల్కమ్‌పౌడర్, ఫేస్‌పౌడర్, షేవింగ్‌క్రీమ్, ఆఫ్టర్‌షేవ్‌లోషన్, మినరల్ వాటర్, తదితరాలు.
- హెల్త్‌క్లబ్బులు, సెలూన్లు, ఫిట్‌నెస్ సెంటర్లు, యోగా కేంద్రాలు
- రూ.2500 కంటే తక్కువ ఉన్న కాటన్ క్విల్ట్స్,కండెన్స్‌డ్ మిల్క్ కాటన్,జూట్ చేతిసంచులు, వెదురు ఫర్నిచర్

### 18 శాతం

- సిమెంట్, కాంక్రీట్ ఉత్పత్తులు, చిన్నకార్లు, డిష్ వాషర్లు, ఎయిర్ కండిషనర్లు టెలివిజన్‌సెట్లు, సెట్‌టాప్ బాక్స్‌లు,
- 122 సిసి కంటే తక్కువ ఉన్న పెట్రోలు, డీజిల్, ఎల్పీజి, సిఎన్‌జి కార్లు, 1500 సిసికంటే తక్కువ ఇంజిన్ ఉన్న డీజిల్ వాహనాలు
- బొగ్గు, లిగ్నైట్, పీట్ రూ.2500 కంటే ఎక్కువ ఉన్న దుస్తులు, ప్రత్యేక రకాల కాగితం, పేపర్‌బోర్డు

సిగరెట్లు, పాన్‌మషాలాలు బీడీ, చుట్ట, పొగాకుసాయంతో చేసే ఉత్పత్తులపై 40శాతం పన్ను



**పాక్‌కు మరో దెబ్బ**

# భారత్ అఖండ విజయం

## ఆసియా కప్‌లో పాక్‌పై ఆరు వికెట్ల తేడాతో టీమిండియా గెలుపు

**రాణించిన అభిషేక్, గిల్, తిలక్**

**అభిషేక్ శర్మకే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్**

**పాకి'నిబీన్ 171-5, భారత్ 174-4**

**దుబాయ్, సెప్టెంబర్ 21:** ఆసియా కప్‌లో భారత్ తన ఆధిపత్యాన్ని కొనసాగింది. లీగ్ దశలో పాక్‌ను చిత్తు చేసిన భారత్ సూపర్-4లోనూ ప్రత్యర్థిని మరోమారు మట్టికరిపించింది. పాక్‌పై 6 వికెట్ల తేడాతో భారత్ ఘనవిజయం సాధించింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే... టాస్ గెలిచిన సూర్యకుమార్ సేన బౌలింగ్ ఎంచుకోగా, పాకిస్తాన్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. అంతకు ముందు ఆసియా కప్ లీగ్ దశలో పాకిస్థాన్‌ను తక్కువకే కట్టడి చేసిన భారత బౌలర్లు సూపర్ 4లో తేలిపోయారు. ప్రధాన పేసర్ బుమ్రా, పాండ్యా.. కుల్దీప్ యాదవ్ విఫలమవ్వగా.. ఫీల్డింగ్ >>2



తెలుగులో ప్రచురించిన కొత్త జీఎస్టీ జీవోల పత్రాలను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

# ఇవి చారిత్రక సంస్కరణలు : సిఎం చంద్రబాబు

## తెలుగులో ప్రచురించిన జీఎస్టీ జీవోల ప్రతులను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యకర, సుసంపన్న, సంతోషకరమైన సమాజాన్ని సాధించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనకు జీఎస్టీ 2 సంస్కరణలు దోహదం చేస్తాయని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన 10 మార్గదర్శక సూత్రాలైన పేదరికం లేని సమాజం, జనాభా నిర్వహణ మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యం ఉపాధి, నీటి భద్రత, రైతు సంక్షేమం, ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్ అభివృద్ధి, ఇంధన వినియోగంలో ఖర్చు తగ్గింపు, చేతి వృత్తుల అభివృద్ధి, స్వచ్ఛ ఆంధ్ర, డీప్ టెక్ సాంకేతికత వినియోగం వంటి సూత్రాల సాధనకు ఈ సంస్కరణలు తోడ్పడతాయని తెలిపారు. జీఎస్టీ 2.0కు సంబంధించి తెలుగులో విడుదల చేసిన అన్ని జీవోల బుక్‌లెట్‌ను ఆదివారం ఉండవల్లి తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి, సంబంధిత అధికారులతో రాష్ట్ర పన్నుల విధానం పై సమీక్షించారు.రాష్ట్ర పన్నులు మరియు వాణిజ్య పన్నుల చీఫ్ కమిషనర్ బాబు. ఏ సమీక్ష వివరాలను మీడియాకు తెలిపారు.ఈ అంశాలను పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో వాణిజ్య పన్నుల శాఖ మొదటిసారిగా జీవోలను తెలుగులో విడుదల చేయడం ప్రారంభించింది. దీనివల్ల సామాన్య ప్రజలు ఇప్పుడు పన్నులకు సంబంధించిన జీవోలను తమ మాతృభాష తెలుగులో సులభంగా చదువుకోగలుగుతారు. ఏదైనా విషయాన్ని మాతృభాషలో చదివినప్పుడు అది >>2



22-9P□g7exHMNWJQE.qxdo/p:22-9P□g7exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1



## ప్రతిపక్ష హోదా కోసం చిన్నపిల్లాడిలా మారాం చేస్తున్న జగన్

### చాక్లెట్,బిస్కెట్ కాదు ఇవ్వడానికి: హోం మంత్రి అనిత



**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీకి వెళ్ళి అధ్యక్షా అనాలని అందరికీ కల ఉంటుంది. జగన్ పుణ్యమా అని వైసీపీలో గెలిచిన ఎంఎల్‌ఏలను దురదృష్టం వెంటాడు తోందని హోం మినిస్టర్ వంగలపూడి అనిత తెలిపారు. అసెంబ్లీకి వెళ్ళే అవకాశం జగన్ ఎం ఎల్‌ఏలకు ఇవ్వకపోవడం దురదృష్టం అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక జగన్‌కి ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇచ్చేది కాదు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలి. ప్రతిపక్ష హోదా ఇచ్చే సీట్లు రాలేదు కాబట్టి పులివెందుల ఎంఎల్‌ఏగా జగన్ అసెంబ్లీకి రావాలి అని డిమాండ్ చేసింది. ప్రతిపక్ష హోదా కావాలని చిన్న పిల్లాడిలా జగన్ మారాం చేస్తు న్నాడు. ప్రతిపక్ష హోదా చాక్లెట్టో,బిస్కెట్టో కాదు అని మంత్రి అనిత పేరొ్కంది.ఇక,గత వైసీపీ ప్రభుత్వంలో అసెంబ్లీలో చంద్రబాబును అవ మానిస్తే ఆయన వాకౌట్‌చేసి వెళ్ళిపోయారు అని వంగలపూడి అనిత గుర్తుచేసింది. టీడీపి ఎంఎల్‌ఏలను అసెంబ్లీకి వెళ్ళొద్దని చంద్రబాబు చెప్పలేదు. తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌ఏలు గత ప్రభుత్వంలో అసెంబ్లీకి వచ్చి పోరాటం చేశారు. జగన్ అసెంబ్లీకి రాకపోతే మిగిలిన వైసీపీ ఎం ఎల్‌ఏలను అసెంబ్లీకి పంపాలి కదా అని సూచిం చింది. జగన్ రాకపోతే అసెంబ్లీ ఆగలేదు. 11 మంది రాజీనామా చేసి వెళ్తే నష్టమేమీ లేదు. ఉప ఎన్నికల్లో ఉన్నవాళ్లు కూడా ఓడిపోతారని చెప్పుకొచ్చింది. ఇక లిక్కర్ స్కాంపై విచారణ జరుగుతుంది. విచారణ పూర్తైన తర్వాత లిక్కర్ స్కాంపై మాట్లాడుతామని మంత్రి వంగలపూడి అనిత వెల్లడించింది.

## భూమన అండతోనే దొంగతనం: మంత్రి లోకేష్



**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయాంలో టిడిపి పరకామణి నుంచి రూ.వంద కోట్లు దోచుకున్న ఘటనలో తాడేపల్లి ప్యాలెస్‌కూ వాటాలు అందాయని మంత్రి నారా లోకేష్ తెలిపారు. అప్పటి తితిదే బోర్డు చైర్మన్ భూమన కరుణాకరరెడ్డే ఆ వాటా సొమ్మును తాడేపల్లి ప్యాలెస్‌కు చేర్చారని నిందితులు ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారని పేర్కొన్నారు. భూమన అండదండలతనే పరకా మణిలో దొంగలు పడ్డారని ఎక్స్ వేదికగా శనివారం దుయ్యబట్టారు.'భక్తులు ముడుపులు కట్టి,హుండీలో వేసిన కానుకల్ని రవికుమార్ అనే ఉద్యోగి దోచుకొని రియల్ ఎస్టేట్‌లో పెట్టుబ డులు పెట్టారు. అప్పట్లో భూమన మనుషులు ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయాలని ప్రయత్నించారు. గనులు,భూములు, అడవులు, ఇలా వేటినీ వదలని జేగ్యాంగ్ చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదల్లేదు' అని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులే వైకాపా పాపాల చిట్టా విప్పబోతున్నారు గుడిని, గుడి లోని హుండీని దోచేసిన పాపాల వైకాపా పాల కుడు జగన్,ఆయన గ్యాంగ్ పాపం పండిందని లోకేష్ హెచ్చరించారు. ఇప్పుడు పరకామణి వీడియోలు బయటపడ్డాయి. రేపు నిందితులే వైకాపా పాపాల చిట్టా విప్పబోతున్నారు. అధికారం అండతో వారు చేయని అపచారం లేదు. భక్తులు మహాప్రసాదంగా భావించే లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేశారు. అన్న ప్రసాదం నాణ్యత దెబ్బతింది. సామాన్యులకు శ్రీవారి దర్శనం దూరం చేశారు. శ్రీవారికి అపచారం చేయద్దని చంద్రబాబు బలిమాలినా జగన్ వినలేదు'అని లోకేష్ పేర్కొన్నారు. పరకామణిలో నగదు దొంగిలిస్తున్న వీడియోల్ని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# మాటలయుద్ధంగా మారిన తిరుమల పరకామణి కేసు

### హైకోర్టు ఆదేశించినా ఆగని దూషణలు

**తిరుపతి,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు ఎంతో విశ్వాసంతో సమర్పించే కానుకలు లెక్కించే పరకామణిలో విదేశీ కరెన్సీ నాణేల చోరీ కేసు పునర్విచారణకు హైకోర్టు ధర్మాసనం ఆదేశించినా చేయకుండా లోక్‌అదాలత్‌తో రాజీచేయడమేంటని మండిపడ్డారు. అంతేగాక ఈ కేసులో అప్పటి టిటిడి బోర్డుకు, ఓ ఉన్నతాధికారికి ప్రమేయం ఉందని, వారంతా జైలుకెళ్లక తప్పదని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఈ కేసును సిఐడికి



### సిబిఐతో విచారణ చేయాలంటూ భూమన సవాల్

### జైలుతప్పదంటున్న బోర్డు సభ్యుడు భాను



అప్పగిస్తూ హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసు విచారణ చేపట్టనున్న తరుణంలో రాజకీయంగా తిరుపతిలో పరకామణి కేసు మంటలురేపుతోంది. రాజకీయంగా దూషణలు ఆగడంలేదు. ఈ ఘటనను గత వైసిపి ప్రభుత్వంలోని ధర్మకర్తల మండలి వెలికితీసిందని, అప్పట్లోనే అతనిపై కేసు నమోదు చేయించి చర్యలు తీసుకున్నా ,దేవుని సొమ్మును కాజేసిన రవికుమార్‌నుండి శ్రీవారికా నుకగా ఆయన ఆస్తులు రాసిచ్చారని వైసిపి నేత,టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు.గత పదేళ్ళలో నిందితుడుగా ఉన్న రవికుమార్ పరకామణిలో చోరీచేస్తున్నా పట్టించుకోని టిడిపి ప్రభుత్వం,బోర్డు గత 2023లో పరకామణిలో చోరీతో విజిలెన్స్ అధికారి పట్టుకోవడం జరిగిందన్నారు. దీనిపై ఇప్పుడు కూటమి ప్రభుత్వం, టిటిడి బోర్డు రాద్ధాంతం చేయడమెందుకని భూమన వాద నలు. అయితే ఈ విషయంలో తాజా టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి మాత్రం పూర్తి ఆధారాలతో రవికుమార్ పరకామణిలో వందకోట్ల రూపాయలు విలువైన విదేశీ కరెన్సీని దొంగతనం చేస్తే పోలీసు కేసు విచారణ

ధమ్ముంటే సిబిఐతో విచారణ చేయించాలని భూమన ఆదివారం సవాల్ విసిరారు. సిఐడితో కాదని సిబిఐతో దర్యాప్తు జరపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రవికుమార్‌కు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడుల్లో ఆస్తులు ఉన్నాయని వెల్లడించారు. రవికుమార్ కేసులో అప్పటి టిటిడి ఛైర్మన్‌గా తన తప్పిదముంటే ,తన ప్రమేయం ఉంటే అలిపిరి వద్ద తలనరుక్కుంటానని కూడా భూమన తెలిపారు. ఈ నేపధ్యంలో పరకామణి దొంగతనం కేసులో రవికుమార్ పరిస్థితి ఇప్పుడు ఏం కానుందనేది టిటిడి వర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. అయితే ఈ వ్యవహారంలో గత బోర్డులో కొందరికి కోట్లరూపాయల్లో ముట్టా యనేది ప్రస్తుత టిటిడి బోర్డుసభ్యులు భాను ప్రకాశ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి వాదనలు.

## పోలవరం ఆలస్యానికి కారణమే చంద్రబాబు

### మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరంపై చంద్రబాబు అవాస్తవాలు చెప్తు న్నారు అని మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. చంద్రబాబుకి పోలవరంపై అవగా హనా లోపం ఉందన్నారు. కాఫర్ డ్యాం పూర్తి చేయకుండా డయాఫ్రం వాల్ ఎలా కడతారు? అని ప్రశ్నించారు. పోలవరం మొదలుపెట్టింది మేమే అంటున్నారు. ఇంకేం చెప్తాం.వాళ్ళకు, ఆయనకు చెప్పే వాళ్ళేలేరు. పోలవరమే కాదు, నాగార్జునసాగర్ కూడా చంద్రబాబు కట్టిచ్చినట్లే ఉందని చెప్పుకొచ్చారు. ప్రతిపక్షంగా మేము మీరు చేసేది తప్పు అంటే ఆయనకు కోపం వస్తుంది అని మాజీ మంత్రి బుగ్గన అన్నారు. ఇక, ఇప్పుడు ప్రభుత్వాన్ని ప్రజల సమస్యలపై మాట్లాడితే కేసులు పెడుతున్నారు అని బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పుకొచ్చారు. వైఎస్ రాజశేఖ రరెడ్డి హయాం లోనే అన్ని పనులు కలిపి ఒకే టెండరు పెట్టారు కానీ చంద్రబాబు మేమే మొ దలు పెట్టామని ఇప్పుడు అంటున్నారు. ఏం చెప్పాలి మేము... భూసేకరణ కుడి కాలువకు 2004 నుంచి 2014 వరకు జరిగిపోయింది. 3 లక్షల 67వేల ఎకరాలు భూమిని సేకరించారు. 2014లో కేంద్రకేబినెట్ 23 టీఎంసీల తాగు నీటి కోసం వైజాగ్ ప్లాంట్‌కి ఇచ్చే నీటిని కూడా వదిలేశారా లేదా? అని మాజీ మంత్రి బుగ్గన ప్రశ్నించారు.

## జగన్‌కి శాసనసభా చట్టాలు తెలియవా!

### డి.స్పీకర్ ఆర్.రఘురామకృష్ణరాజు



**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి శాసనసభా చట్టాలు తెలియకపోవడం ఆశ్చర్య కరంగా ఉందని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఆరోపించారుజ.. గతంలో జగన్ ఎంపీగా, ఐదేళ్ళ ప్రతిపక్ష నాయ కుడిగా, ముఖ్యమంత్రిగా చేశారని ఆయనకు రూల్స్ తెలియకుండా కామెంట్స్ చేస్తారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. భారత రాజ్యాంగం 190(4) చాలా స్పష్టంగా ఉందని తెలిపారు. ఎవరైనా లీవ్ ఆఫ్ ఆక్షన్స్ అడగకుండా కంటి న్యూస్‌గా 60రోజుల పాటు సమావేశాలకు హాజరుకాకపోతే శాసనసభ సభ్యత్వానికి, పార్లమెంటు సభ్యత్వానికి అనర్హులు అవుతారని జగన్‌కు తెలియదా అని నిలదీశారు. అసెంబ్లీ రూల్స్ నెట్‌లో ఉంటాయని జగన్ చూసుకో వాలని రఘురామ కృష్ణరాజు హితవు పలికారు. వైసీపీ అధ్యక్షులు, సలహాదారులు, ఎమ్మెల్యేలు అసెంబ్లీ రూల్స్‌ను చూసుకుంటే ఎవరూ ఎవరిని తప్పుదోవ పట్టిస్తున్నారనేది అర్థం అవుతోందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో ప్రతిపక్షానికి ఎంత సమయం ఇవ్వాలనేది ఆయా పార్టీల స్ట్రెంత్‌ను బట్టి సమయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ప్రతిరోజూ క్వశ్చన్ అవర్‌లో రెండు ప్రశ్నలు వైసీపీ సభ్యులకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ సభ్యులు ఎవరూ కూడా సభలో ఎందుకు ఉండటంలేదని ప్రశ్నించారు. గత జగన్ ప్రభు త్వంలోని ఐదు సంవత్సరాల్లో ఏపీ అసెంబ్లీ 68, 69 రోజులు మించి ఎందుకు జరగలేదని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రశ్నల వర్షం కురిపించారు.



## మహాలయ అమావాస్యతో కపిలతీర్థంకు తరలివచ్చిన భక్తులు

### పిండప్రదానం తర్పణాలకు తప్పనితోపులాట

### స్వయంగా తిరుపతి ఎస్పీనే క్యూలైన్ల నియంత్రణ

**తిరుపతి,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివారం..ఆపై మహాలయ అమావాస్యఘడి యలతో పితృదేవతలకు పిండప్రదానం,తర్పణం వదలడానికి తిరుపతి నగరప్రజలేగాక పరిసరాల చుట్టుపక్కల నుండి ప్రజలు భారీగా కపిలతీర్థం వద్దకు చేరుకున్నారు.ఒక్కసారిగా ఉదయం నుండి ఆ పరిసరాలు భక్తజనంతో నిండిపోయింది. ముందుగానే టిటిడి సేవాభావంతో క్యూలైన్లను ఏర్పాటుచేసింది. అయినా ఈ కార్యక్రమాన్ని కొందరు బయటి అర్చకులు నిర్వహణ చేస్తారు. టిటిడికి ఏ మాత్రం సంబందంలేదు. భారీగా ప్రజలు పిండప్రదానం చేసేందుకు రావడంతో పురోహితులు కూడా అమాంతం తమ ఫీజును రెండువేల రూపాయలు వరకు నిర్ణయించి వసూలుచేశారు. ఉదయం నుండి భారీగా .జనం రావడంతో ఆ పరిసరాలు, కపిలతీర్థం ప్రధాన ప్రవేశద్వారం వద్ద నియంత్రణలేకపోవడంతో జనం తోపులాటకు గురయ్యారు. నామమాత్రంగా పోలీసులు భద్రత ఉన్నా జనాన్ని నియంత్రణ చేయలేకపోయారు. స్వల్పతోపులాట జరగడంతో సిసికెమెరాలు, డ్రోన్‌కెమెరాలద్వారా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరచారి,డిఎస్పీ భక్తవతల్సం, అలిపిరి సిఐ రామకిశోర్‌లు కపిలతీర్థం వద్దకు చేరుకున్నారు. జనాన్ని క్రమబద్ధీకరించి నియంత్రించారు. దాదాపు ఉదయం 11గంటల ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకోవడంతో అఘమేగాలపై స్వయంగా ఎస్పీ సుబ్బరాయుడు చేరుకోవడంతో పరిస్థితి చక్కదిద్దారు. ఆ తరువాత కపిలతీర్థం ప్రధాన ప్రవేశద్వారం వద్ద అడ్డదిడ్డంగా నిలిపివేసిన వాహనాలను అక్కడ నుండి తరలించడంతో కొంత స్థలం కలసివచ్చింది.

**తొక్కిసలాట జరగలేదు:ఎస్పీ సుబ్బరాయుడు**

మహాలయ అమావాస్య సందర్భంగా కపిలతీర్థం వద్ద తొక్కిసలాట జరిగిందని ప్రచారం అబద్ధమని, అలాంటి పరిస్థితి లేదని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, అలిపిరి సిఐ రామకిశోర్ తెలిపారు. తప్పుడు వార్తలు ప్రచారం చేయడం మంచిదికాదన్నారు. భారీగా భక్తులు చేరుకోవ డంతో ఆలయం వద్ద సరైన పార్కింగ్ లేక భక్తులు క్యూలైన్లో రాక ఇబ్బడిముబ్బడిగా రావడంతో స్వల్పతోపులాట జరగడంతో వెంటనే నియంత్రించారు. భక్తుల భద్రత కోసం, ఆలయాల వద్ద ఆయా సందర్భాలను బట్టి పోలీసు భద్రత కల్పిస్తున్నామని, ప్రజలు కూడా పుకార్లు నమ్మవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. భక్తుల రద్దీని సమర్ధవంతంగా నియంత్రించడానికి ,వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

### రైల్వే ఎస్‌డిజిఎం సి.ఎన్.సింగ్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** నీతి,నిజాయితీ,క్రమశిక్షణ వృత్తిపట్ల బాధ్యతలతో పనిచేయాలని దక్షి ణమధ్య రైల్వే ఎస్ డి జీ ఎం, సి వి ఓ చేతనానంద్ సింగ్ రైల్వే యంత్రాంగాన్ని కోరారు. రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్‌లో తిరుపతి రేణిగుంట గుంతకల్లు సెక్షన్‌లో విస్తృత తనిఖీలు చేశారు. అనంతరం గుంతకల్లుకు చేరుకొని డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్ లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.డివిజన్ పరిధిలో అమృత్ భారత్ పథకంలో భాగంగా చేపట్టిన స్టేషన్లలో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను,మౌలిక సదుపాయాల కల్పన, ప్రయాణీకుల,ట్రాఫిక్ సౌకర్యాల కల్పన తదితర అంశాలను సమీక్షి ంచారు. రైల్వేలో పనిచేస్తున్న ప్రతి రైల్వే ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వ హించి రైల్వే ప్రతిష్టలను కాపాడాలని కోరారు. అనంతరం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన డివిజనల్ కంట్రోల్ కార్యాలయాన్ని సందర్శించారు. కంట్రోల్ కార్యాలయం పనితీరు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వివిధ విభా గాలకు చెందిన విజిలెన్స్ అధికారులు రాకేష్, శివప్రసాద్, రామారావు, హరీష్,ఎస్ ఆర్ షిల్కే, డివిజనల్ ఉన్నతాధికారులు రామక్రిష్ణ,మనోజ్, జిబిఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, డి.సూర్య నారాయణ, చంద్రశేఖర్, సుదర్శన్ రెడ్డి, సందీప్, వీరయ్య,శ్రీనివాస్, మంగాచార్యులు, హెచ్‌ఎల్‌ఎన్ ప్రసాద్,ఆకాశ్ కుమార్ జైశ్వాల్, అనిల్ కుమార్, లక్ష్మణ్ కె.శ్రీనివాస్,రాజగోపాల్ రెడ్డి, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ఒకే ప్లాట్ ఇద్దరికి రిజిస్ట్రేషన్

### ముగ్గురి అరెస్టు.. సబ్‌రిజిస్ట్రార్‌పై కేసు నమోదు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో ఓ ప్లాట్‌ను సబ్‌రిజిస్ట్రార్ ఇద్దరు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు సబ్ రిజిస్ట్రార్‌పై పోలీసులు కేసు నమోదు చేసిన పోలీసులు మరో ముగ్గురిని అరెస్టు చేశారు. వివరాలు ఇలావున్నాయి. ఆదిలాబాద్ పట్టణం లో మిలింద్ అనే వ్యక్తికి చెందిన ప్లాట్‌ను సబ్‌రిజిస్ట్రార్ అశోక్ మరోవ్యక్తికి రెండో సారి రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న మిలింద్ దీనిపై జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు సబ్‌రిజిస్ట్రార్‌పై కేసు నమోదు కాగా ఇదే కేసులో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి వెంకటరమణ, మాజీకౌన్సిలర్ రఘుపతి, రిమ్స్ ఉద్యోగి టెజ్జవార్ సంజీవ్ కుమార్‌ను అరెస్టుచేయగా పరారీలో వున్న అశోక్ కోసం గాలిస్తున్నారు.

## కెఎ పాల్‌పై కేసు నమోదు

### లైంగికంగా వేధించాడని బాధిత మహిళ ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే.ఏ.పాల్ పై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తాను లైంగి కంగా వేధించాడని కెఎ పాల్‌పై బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. దగ్గరగా ఆనుకుని కేఏ పాల్ మాట్లాడాడు అని యువతి ఆరోపించింది. పాల్ ఆఫీసులో పనిచేస్తున్న ఒక యువతి..తనను లైంగికంగా వేధిస్తున్నారని షీ టీమ్స్‌ను ఆశ్రయించింది. దీనికి సంబంధించిన వారి వాట్సాప్ మెసేజ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# అమెరికా ఆర్థిక టెర్రరిజాన్ని ఎదుర్కోండి

### యువతకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు

**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా ట్రంప్ ఆర్థిక టెర్రరిజాన్ని ఎదుర్కోవాలని,ప్రతి పట్టణం లోనూ యువత నిరసన వ్యక్తం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇప్పటికే ట్రంప్ కక్షపూరితంగా మన దేశంపై టారిఫ్ యుద్ధాన్ని ప్రకటించారని, ఇంకో అడుగు ముందుకేసి మన యువతకు ఉద్యోగ అవకాశాలను దెబ్బదీసి అభద్రతాభావంలోకి నెట్టారని తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అమెరికా కంపెనీలకు హెచ్1బి వీసాలపై పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని, రాష్ట్రానికి వచ్చి తిరిగి వెళ్ళని వారు త్రిశంకు స్వర్గంలో పడ్డారని తెలిపారు. భారతీ యులు పెద్ద సంఖ్యలో అమెరికా, ఆస్ట్రేలియా, కెనెడా, యుకె వంటి దేశాల్లో పనిచేస్తున్నారని ,వారిని చూపి విశ్వగురువుగా మారామని డాంభికాలు పలికిన ప్రధాని ఇప్పుడు విదేశాలపై ఆధారపడటం పెద్ద తప్పయిందని తలపట్టుకుం టున్నారని తెలిపారు. ఇలాంటి అవకాశ వాదంతో యువతను మభ్య పెట్టలేరని,ఇప్పటికైనా ప్రధాని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని మన ఉద్యోగులకు ఎటువంటి అభద్రత లేకుండా ఆదుకోవాలని, అమెరికాపై ఒత్తిడి తెచ్చి యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు. అమెరికా ఆర్థిక టెర్రిజానికి వ్యతిరేకంగా ఎక్కడికక్కడ నిరసన తెలియచేయాలని, రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకించి యువతకు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణపై ఆందోళనలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు



**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రైవేట ీకరణ, ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరే కంగా రాబోయే రోజుల్లో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు ప్రకటించారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు సందర్భంగా నందిగామ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఆదివారం విలేకరుల సమావేశం లో బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలలైనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. సూపర్ సిక్స్ హామీలు అరకొరగా అమలు చేస్తూ సూపర్ హిట్ అని చెప్పటం సబబు కాదన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రభుత్వం భరించలేక ప్రైవేటీకరణ చేయటం దుర్మార్గమన్నారు. గతంలో విజయవాడ సిద్దార్థ మెడికల్ కాలేజ్ ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో వుంటే ఆనాడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జాతీయ ంకరణ చేసిన చరిత్ర టిడిపి వుంటే, ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేయటం సిగ్గు చేటన్నారు. గత వైసిపి ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో మెడికల్ కాలేజ్ సీట్లు అమ్ముకుంటే, కూటమి ప్రభుత్వం ఏకంగా మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేయటం హేయమైన చర్య అన్నారు. ఒక పక్క ప్రజా రోగ్యం పూర్తిగా కుంటుపడి వాంతులు, విరేచ నాలు అవుతున్నా ప్రజాప్రతినిధులకు ఏమాత్రం పట్టడం లేదన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో డయే రియా, వైరల్ జ్వరాలు విజృంభిస్తుంటే నియం త్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. ఎ.కొండూరు మండలం లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని కిడ్నీ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదవారికి ఇళ్ల స్థలాలకు రెండు నుండి మూడు సెంట్లు చొప్పున పేద ప్రజలకు ఇస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు చేయడం లేదన్నారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో పెద్ద ఎత్తున భూసేక రణ చేసి బడా కంపెనీలకు, స్మార్ట్ సిటీలకు కట్టబెడుతూ దోచుకుంటున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులపై పెద్ద ఎత్తున అవినీతి ఆరో పణలు వస్తున్నాయన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కృష్ణా, బుడమేరుకు వస్తున్న వరదల నివారణ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వరదల నుండి ప్రజలను కాపాడటంలో పాలకులు విఫలమవుతు న్నారని ధ్వజమెత్తారు. విజయవాడ మహోత్స వాలకు ప్రజాప్రతినిధులు ఎంత ఉత్సాహంగా ఉన్నారో ప్రజాసమస్యల పరిష్కారంలో కూడా అంతే ఉత్సాహంగా వుండాలని కోరారు. గొల్ల పూడిలో దేవాలయ భూములలో విజయవాడ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. అదే దేవా లయ భూములలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించుకోవటానికి అనుమతులు ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, ఎన్ సి హెచ్ శ్రీనివాస్, సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, గోపి నాయిక్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు ప్రత్యేక అధికారుల నియామకం



పెమ్మసాని చంద్రశేఖర్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఒ



దుర్గమ్మకు పట్టువస్త్రాలు తీసుకొస్తున్న విజయవాడ సిపి దంపతులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో ఈ నెల 22 నుండి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలలో సేవలందించడానికి షిఫ్టు పద్ధతిలో పలువురు అధికారులు, సిబ్బందిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**దుర్గమ్మవారికి సిపి పట్టువస్త్రాలు:** దుర్గమ్మవారికి దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడ సిపి రాజశేఖర్ బాబు దంపతులు ఆదివారం పట్టువస్త్రాలను సమర్పించారు. వారికి ఇఒ వికె శీనా నాయక్ స్వాగతం పలికి పట్టువస్త్రాలను శ్రీ అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం సిపి దంపతులకు దుర్గ మ్మవారి జ్ఞాపిక,ప్రసాదం, శేషవస్త్రాలను అందిం చారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మసేవలో వివిపిలు:** దుర్గమ్మవారిని ఆదివారం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సిని దర్శకుడు త్రివిక్రం శ్రీనివాస్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవ స్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వ చనాలు పలికారు.

**దుర్గమ్మవారి దర్శనం ఉదయం 8 గంటలకు ప్రారంభం:** దుర్గమ్మవారి దర్శనం దసరాల్లో మొదటిరోజు సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి 11 వరకు దర్శనాలుం టాయి. రెండవ రోజు నుండి ఉదయం 3 నుండి రాత్రి 11 వరకు దర్శనాలు కొనసాగిస్తారు. మూలా నక్షత్రం రోజు ఉదయం 2 నుండి రాత్రి 12 వరకు దర్శనాలుండే ఏర్పాటు చేశారు. ఈ దసరా ఉత్సవాల్లో అంతరాలయ దర్శనం రద్దు చేశారు.





విద్యుదీపాలంకారంలో దేదీప్యమానంగా వెలుగులీనుతున్న రాజగోపురం

# హెచ్-1బి వీసా ఫీజు పెంపు సరైన నిర్ణయం కాదు

### తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా ఫీజును సుమారు రూ.90 లక్షలు (1 లక్ష అమెరికన్ డాలర్లు) వరకు పెంచిన నిర్ణయంపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో- అమెరికా సంబంధాల బలం ప్రతిభ, సాంకేతికత పరస్పర మార్పిడిలో ఉందని.. ఇంత భారీగా ఒక్కసారిగా ఫీజు పెంపు చేయడం భారత యువతపై, అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న కంపెనీలపై తీవ్రమైన అనిశ్చితి కలిగిస్తుంద న్నారు. హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని అమెరికాకు వెళ్తున్న వేలాది మంది ఐటీ నిపుణులు ఈ నిర్ణయం వల్ల ఉద్యోగ, వ్యాపార అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. అమెరికా ప్రభుత్వం ఈ విషయం లో ఆర్థిక, వ్యాపార పరమైన దుష్పరిణామాలను అర్థం చేసుకునేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమ సంఘాలు, ఎన్ఆర్ఐ నెట్‌వర్కులు ఒకే వేదికపైకి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

21-9Pg5.qxdo/p:21-9Pg5.qxd 1/1/02 6:50 AM Page 1



# హెచ్-1బి వీసా కొత్త మార్గదర్శకాలు ఇవే..




## లక్ష డాలర్లు ఒక్కసారి చెల్లిస్తే చాలు

### ఇప్పటికే వీసా ఉన్నవారికి కొత్త ఫీజు వర్తించదు

### వారి ప్రయాణ హక్కులకు ఎలాంటి విఘాతం లేదు

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్, వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ హెచ్-1బి వీసాపై చేసిన ప్రకటన తీవ్ర గందరగోళం సృష్టించింది. దీంతో శ్వేతసౌధం మళ్లీ పలు అంశాలపై స్పష్టతనిచ్చి గందరగోళం తొలగించే యత్నం చేసింది. ఈ క్రమంలో లక్ష డాలర్లు వన్‌టైమ్ ఫీజుగా తేలింది. అమెరికా కాలమానం ప్రకారం సుమారు ఉదయం 9.31 గంటలకు అమల్లోకి వచ్చింది.

ఈ నిబంధన సెప్టెంబరు 21 కంటే ముందే దాఖలు చేసిన హెచ్-1బి వీసా పిటిషన్‌లకు వర్తించదని అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) వెల్లడించింది. హెచ్-1బి వీసా కేటాయించాలని కంపెనీలు అధికారికంగా చేసుకొనే దరఖాస్తును పిటిషన్‌గా వ్యవహరిస్తారు. ఇప్పటికే ఆమోదం లభించిన పిటిషన్లు కూడా దీని పరిధిలోకి రావని వెల్లడించింది. ఇక ఇప్పటికే హెచ్-1బి వీసా చెల్లుబాటులో ఉన్నవారు కూడా అమెరికాకు రాకపోకలు సాగించవచ్చని తెలిపింది. ఈ మేరకు యుఎస్‌సిఐఎస్ డైరెక్టర్ జోసఫ్ ఎడ్‌లో ఒక మెమోలో వెల్లడించారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు తమ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత వీసాదారుల ప్రయాణ హక్కులపై కొత్త నిబంధన ప్రభావం చూపదన్నారు.

**భారత ఎంబసీ హెల్ప్‌లైన్ ఏర్పాటు..**

అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా ఫీజును భారీగా పెంచడంతో నెలకొన్న ఇబ్బందికర పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం స్పందించింది. భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేసింది. ఇందుకోసం +1-202-550-9931 నంబర్‌కు ఫోన్ లేదా వాట్సప్ చేయాలని సూచించింది. భారతీయులకు మాత్రమే అత్యవసర సాయం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపింది. హెచ్-1బి వీసాల్లో అత్యధికంగా 72 శాతం వరకు భారతీయులకే కేటాయిస్తున్నారు.

**పండుగ, పెళ్లి ప్రయాణాలు రద్దు**

హెచ్-1బి వీసా రుసుం అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వైట్‌హౌస్ చేసిన పరస్పర విరుద్ధ ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. ఈవిషయంలో సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. హెచ్-1బి వీసా రుసుమును లక్షల డాలర్లకు పెంచుతున్నట్లు తొలుత డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేశారు. దీంతో వీసా హోల్డర్లు, దరఖాస్తుదారులు భయాందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో యుఎస్‌లో ఉన్న టెక్ కంపెనీలు.. తమ ఉద్యోగులు వెంటనే యుఎస్‌కు తిరిగి రావాలంటూ మెయిల్స్ పంపించాయి. ఇది అనేక మందిని కలవరపాటుకు గురిచేసింది. ఇప్పుడు దేశం వీడితే మళ్లీ యుఎస్‌లోకి అడుగు పెట్టలేమేమో అని కంగారుపడ్డారు. దీంతో తమ ప్రయాణాలను రద్దు చేసుకున్నారు. ట్రంప్ ప్రకటన చేసిన కాసేపటికే 'లక్ష డాలర్లు అనేది వన్‌టైమ్ ఫీజు మాత్రమే' అని వైట్‌హౌస్ ప్రకటన చేసింది. ఈ క్రమంలోనే అనేకమంది తమ విమానటికెట్‌లను రద్దుచేసుకోవాల్సి వచ్చింది. శాన్‌ఫ్రాన్సిస్కో ఎయిర్‌పోర్టునుంచి భారత్‌కువస్తోన్న ఓవిమానం టేకాఫ్‌కు కొద్ది సేపటి ముందు భారతీయ ప్రయాణికులు దిగిపో యారని సమాచారం. ఈ నేపథ్యంలో విమానం 3 గంటలు ఆలస్యంగా నడిచిందంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తనపెళ్లి కోసం చేయాల్సిన ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చిందంటూ మరో వ్యక్తి పోస్టు పెట్టినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి.



# ఏడు యుద్ధాలను ఆపా!

## నాకు నోబెల్ ఇవ్వాల్సిందే

### డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటన

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** భారత్- పాకిస్థాన్ మధ్య యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పాత పాట పాడారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక ఏడు యుద్ధాలను ఆపినందుకు తనకు నోబెల్ శాంతి బహుమతి రావాలన్నారు. న్యూయార్క్‌లో కార్నర్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకుడు ఇచ్చిన విందులో పాల్గొన్న ట్రంప్ 60 శాతం యుద్ధాలను వాణిజ్యంతోనే ఆపానని చెప్పారు. "ప్రపంచ వేదికపై తాము ఎన్నో గొప్ప పనులు చేస్తున్నాం. శాంతి ఒప్పందాలను కుదిరేలా చేస్తున్నాం. అనేక యుద్ధాలను ఆపేస్తున్నాం. ముఖ్యంగా భారత్- పాక్ ఉద్రిక్తతలను, థాయిలాండ్- కాంబోడియా, ఆర్మేనియా -అజర్‌బైజాన్, కొసావో-సెర్బియా, ఇజ్రాయెల్-ఇరాన్, ఈజిప్ట్-ఇథియోపియా, రువాండా-కాంగో యుద్ధాలను ఆపాము" అని ట్రంప్ చెప్పుకొచ్చారు. తాను వాణిజ్యాన్ని అడ్డం పెట్టుకొని ప్రపంచవ్యాప్తంగా ఈ 7 పెద్ద యుద్ధాలను ఆపాను. వాటిలో 60 శాతం ఉద్రిక్తతలు అమెరికా వాణిజ్య ఒప్పందాలు చేసుకోదేమోననే భయంతోనే ఆగిపోయాయని వివరించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగితే, నాకు నోబెల్ శాంతి బహుమతి కచ్చితంగా వస్తుందని చాలా మంది చెప్పారు. అది సరే కానీ, మిగతా ఏడు యుద్ధాల సంగతేంటి? అని ప్రశ్నించారు. తాను ఇప్పటి వరకు ఏడు యుద్ధాలను ఆపాను. అందుకైనా నోబెల్ ఇవ్వాలికదా! అని పేర్కొన్నారు. పుతిన్‌తో మంచిసంబంధాలు ఉండటంతో రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని సులభంగా నిలువరించవచ్చని తొలుత భావించాను. అయితే అది చాలా సంక్లిష్టంగా ఉందన్నారు. కానీ ఏదో ఒక రీతిలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని తాను భావిస్తున్నానని ట్రంప్ అన్నారు.

## ఎయిర్‌బేస్ తిరిగి ఇవ్వకుంటే అఫ్గాన్‌పై కఠిన చర్యలు: ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, సెప్టెంబర్ 21:** బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను తిరిగి ఇచ్చేయాలని లేని పక్షంలో అఫ్గాన్‌పై కఠిన చర్యలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. ఈ మేరకు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. న్యూయార్క్‌లో మీడియా సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించారు. బగ్రామ్ ఎయిర్ బేస్ స్వాధీనం చేసుకునే అంశంపై అఫ్గానిస్థాన్‌తో చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. దాన్ని తిరిగి తీసుకుంటామని, ఒక వేళ వారు అలా చేయకపోతే తాను ఏం చేస్తానో ఎవరూ ఊహించలేరని వ్యాఖ్యానించారు. బగ్రామ్ ఎయిర్ బేస్‌ను అమెరికాకు తిరిగి ఇచ్చేయాలని ట్రంప్ డిమాండ్ చేశారు. అయితే ఎయిర్ బేస్‌ను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా బలగాలను ఆ ప్రాంతానికి పంపుతారా అని ఓ విలేకరి ప్రశ్నించారు. దానికి బదులిచ్చేందుకు ట్రంప్ నిరాకరించారు.

**ఎయిర్‌బేస్ ఇవ్వం... మా జోలికొస్తే దీటుగా బదులిస్తాం: తాలిబన్లు**

బగ్రామ్ వైమానిక స్థావరాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్‌ను తాలిబన్లు తీవ్రంగా తిరస్కరించారు. కాబూల్‌లో ఆదివారంనాడు అఫ్గన్ సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఫసిహుద్దీన్ ఫిత్రాత్ 'ఎయిర్‌బేస్ తిరిగివ్వడం సాధ్యం కాదు, అఫ్గనిస్తాన్ పూర్తిగా స్వతంత్ర దేశం. ఏ విదేశీ శక్తిపైనా ఆధారపడదు. తామెలాంటి బెదిరింపులకు, దురాక్రమణదారులకు భయపడం. కాదని, ఎవరైనా తమ జోలికొస్తే దీటుగా బదులిస్తాం' అని హెచ్చరించారు.



## గాజాపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడులు

### రెసిడెన్షియల్‌కాంప్లెక్స్‌పై దాడిలో 34 మంది మృతి

**గాజా సిటీ, సెప్టెంబరు 21:** ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న గాజా దాడుల్లో తాజాగా 34 మంది చనిపోయారు. రాత్రివేళల్లో జరిపిన దాడుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఓవైపు ఐక్యరాజ్యసమితి సమావేశాలు జరగనున్న సందర్భంలోనే ఈ దాడులుజరిగాయి. ప్రపంచంలోని 140కిపైగా దేశాలు పాలస్తీనాను గుర్తిస్తామనిప్రకటించినప్పటికీ ఇజ్రాయెల్ మొండిగా తన దాడులు కొనసాగిస్తూనే ఉంది. షిఫా ఆసుపత్రిలో మొత్తం 14 మంది చనిపోయారని, రాత్రి వేళ జరిగిన దాడుల్లోనే ఎక్కువమంది చనిపోతున్నారు. గాజా దక్షిణ భాగంలో ఒక రెసిడెన్షియల్ బ్లాక్‌పై జరిగిన దాడిలో పౌరులు మరణించినట్లు ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది చెపుతున్నారు. ఈ వారంలో ప్రారంభించిన ఇజ్రాయెల్ ఆపరేషన్ మరింతగా పెరుగుతూ పోతోంది మధ్యప్రాచ్యంలో మరింతగా ఉద్రిక్తతలకకు దారితీస్తోంది. కాల్పుల విరమణ అనేది ఇప్పట్లో సాధ్యం కాదన్న అంశం తేటతెల్లం అవుతోంది. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేంతవరకూ తమ దాడులు ఆగవని, పాలస్తీనియన్లు ఆప్రాంతం నుంచి వెళ్లిపోవాలని పిలుపునిస్తోంది. ఈ దాడులు మరికొన్ని నెలలపాటు కొనసాగిస్తామని ఇజ్రాయెల్ ప్రకటించింది. యూఎన్ సమావేశాలు 23నుంచి ప్రారంభం అవుతున్నాయి. అగ్రరాజ్యాలు యుకె, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా, మాల్టా, బెల్జియం, లగ్జెంబర్గ్, పోర్చుగల్ దాడులు కొనసాగిస్తామని చెపుతున్నారు. ఇప్పటివరకూ జరిగిన దాడుల్లో 65 వేల మంది చనిపోయారు. 90శాతం జనాభాకు మానవతా సాయం కూడా అందడంలేదని తెలుస్తోంది.

## ఇక దేశవ్యాప్తంగా 'సర్' : ఇసి అలర్ట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** బీహార్‌లో చేపట్టినట్లే ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. అక్టోబర్- నవంబర్ మాసాల్లో చేపట్టనున్నట్లు సంకేతాలిస్తూ, ఈ నెల 30లోగా సన్నద్ధం కావాలని ఈ మేరకు అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ఇసి ఆదేశాలిచ్చింది. పుట్టిన స్థలం రికార్డులను పరిశీలించి ఓటరు జాబితా నుంచి అక్రమ విదేశీ వలసదారులను తప్పించడం ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యం. కేంద్ర ఎన్నికల సంఘం అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఇటీవల రాష్ట్రాలు, కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాల ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించింది. రాబోయే 10-15 రోజుల్లో ఎస్ఐఆర్ రోల్‌అవుట్‌కు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఇసి ఆదేశాలిచ్చింది. ఈ నెల 30 తేదీ లోపు చివరిసారిగా నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్‌ను సిద్ధంగా ఉంచాలని పేర్కొంది. గత ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల జాబితాలను పలు రాష్ట్రాల సిఇఒలు ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ఉంచారు. న్యూఢిల్లీలో చివరి సారిగా 2008లో ఎస్ఐఆర్ నిర్వహించారు. ఉత్తరాఖండ్‌లో 2006లోచివరిసారిగా ఎస్ఐఆర్ నిర్వహించారు. చాలా రాష్ట్రాల్లో చివరిసారి ఎస్ఐఆర్ 2002-04 మధ్య జరిగింది. బీహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించనన్నట్టు ఇసి ఇటీవల ప్రకటించింది. 2026లో అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది.

## హెచ్1బి వీసాలవల్ల అమెరికన్లలో పెరుగుతున్న నిరుద్యోగం

### కొలువులన్నీ విదేశీ ఉద్యోగులకే పోతున్నాయని వైట్‌హౌస్ వెల్లడి

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** హెచ్‌వన్‌బి వీసాలు దుర్వినియోగాన్ని అరికట్టేందుకే వీసా దరఖాస్తు రుసుం పెంచడం జరిగిందని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. హెచ్‌వన్‌బి వీసాలు 2003లో 32 శాతం వరకూ పెరిగితే ఇటీవలి కాలంలో 65 శాతానికి చేరాయి. దీనివల్ల అమెరికా పౌరుల్లో నిరుద్యోగం పెరుగు తోందని, హెచ్‌వన్‌బి వీసాల దుర్వినియోగంతో అమెరికా పౌరులకంటే విదేశీయులు తక్కువ జీతాలకే రావడంవల్ల తమ పౌరులకు అన్యాయం జరుగుతోందన్న భావన పెరిగిందని, అందుకోసమే లక్షడాలర్లు ఫీజును నిర్ణయించినట్లు చెపుతోంది. కంప్యూటర్ సైన్స్ పట్టభద్రుతుల్లో నిరుద్యోగం 6.1శాతం, కంప్యూటర్ ఇంజనీరింగ్ పట్టభద్రుల్లో 7.5శాతం నిరుద్యోగం పెరిగిందని, బయాలజీ, చరిత్ర పట్టభద్రులకు అంతకంటే రెట్టింపుస్థాయిలో నిరుద్యోగం పెరిగిందని అన్నారు. విదేశీ స్టెమ్ వర్కర్లు అమెరికాలో 2000 నుంచి 2019 వరకూ చూస్తే రెట్టింపుకంటే ఎక్కువ మంది




ఉన్నారని, అందువల్లనే అమెరికాలో నిరుద్యోగం పెరిగి స్టెమ్ ఉద్యోగులకు ఉపాధిపెరుగుతోందని వైట్‌హౌస్ స్పష్టంచేసింది. మొత్తం 44.5శాతం పెరిగిందని వైట్‌హౌస్ స్పష్టంచేసింది. అమెరికా కంపెనీలు ఇపుడు హెచ్‌వన్‌బి వర్కర్ల స్థానంలో అమెరికా ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ఇదొక శుభపరిణామం అని అన్నారు. ఒక కంపెనీ 5189 మంది హెచ్‌వన్‌బి వర్కర్లను 2025లో ఆమోదిస్తే అదే కంపెనీ ఈ ఏడాది 16 వేల మంది ఉద్యోగులను తొలగించిందని మరో కంపెనీ 1698మంది హెచ్‌వన్‌బి వర్కర్లకు ఆమోదం తెలిపితే 2400 మంది అమెరికా ఉద్యోగులను ఒరెగాన్‌లోని కంపెనీ తొలగించిందని గుర్తుచేసారు. మూడో కంపెనీ కూడా 2022నుంచి 27వేల మంది ఉద్యోగులను తొలగించిందని, ఈ కంపెనీకి 25,075 మందికి హెచ్‌వన్‌బి అప్రూవల్ ఇచ్చిందన్నారు. మరో కంపెనీ 1000 మందికిపైగా అమెరికన్ ఉద్యోగులను తొలగించిందని, 1137 హెచ్‌వన్‌బి అప్రూవల్స్ తీసుకుందని వైట్‌హౌస్ తెలిపింది. అమెరికాఫస్ట్, అమెరికన్‌ఫస్ట్ అన్న తమ దృఢసంకల్పానికి అనుగుణంగానే ఈనిర్ణయం తీసుకున్నట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి అమెరికాలో జన్మించిన వారికి ఉద్యోగాలు లభిస్తున్నాయని, అదే బైడెన్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలో అన్ని ఉద్యోగాలు విదేశీ వర్కర్లకే కేటాయించారని గుర్తుచేసింది. విదేశీ జమల్లో కూడా 71 నుంచి 72శాతం భారతీయులకే వెళుతున్నట్లు గుర్తించామన్నారు. అందువల్లనే హెచ్1బి వీసా ఫీజులను లక్ష డాలర్లకు పెంచకపతప్పలేదని వైట్‌హౌస్ వివరణ ఇచ్చింది.

## శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవాలి

### అటార్నీ జనరల్ పామ్ బోండీకి ట్రంప్ రహస్య సందేశం!

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ అటార్నీ జనరల్ పామ్ బోండీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఈ మేరకు ఓ పోస్టు పెట్టారు. అయితే ఈ పోస్టుపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బోండీకి ట్రంప్ వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. బహిరంగంగా పోస్టు పెట్టారంటూ నెటిజన్లు పేర్కొంటున్నారు. అసలేం జరిగిందంటే.. తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందంటూ పామ్ బోండీతో ట్రంప్ పేర్కొన్నారు. 'మనం ఇక ఆలస్యం చేయలేం. ఇది మన కీర్తి, విశ్వసనీయతను చంపేస్తుంది. వారు నన్ను రెండుసార్లు అభిశంసించారు. అభియోగాలు మోపారు. న్యాయం జరగాల్సిన సమయం వచ్చింది' అని రాసుకొచ్చారు. మాజీ ఎఫ్‌బిఐ డైరెక్టర్ జేమ్స్ కోమీ, కాలిఫోర్నియా డెమోక్రటిక్ సెనెటర్ ఆడమ్ షిప్, న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్‌ను ఉద్దేశిస్తూ ఆయన ఈ పోస్టు పెట్టారు. కొంతకాలం నుంచి వీరితో ట్రంప్‌కు వైరం నడుస్తోంది. ఈ క్రమంలో వారిపై చర్యలను తీసుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఈ పోస్టు పెట్టినట్లుగా ఉంది. ట్రంప్ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బోండీకి వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. ఆయన ఆన్‌లైన్‌లో పెట్టిఉంటారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే, దీని గురించి అమెరికా అధికారులు స్పందించలేదు. మరోవైపు బోండీని ప్రశంసిస్తూ ట్రంప్ మరో పోస్టు పెట్టారు. యుఎస్ అటార్నీ జనరల్‌గా ఆమె అద్భుతంగా పనిచేస్తోందన్నారు. కానీ, తన విధానాలను ముందుకు తీసుకెళ్లేందుకు వర్జీనియాలోని లిండ్సే హాలిగాన్ వంటి ప్రాసిక్యూటర్ అవసరమని అభిప్రాయపడ్డారు. ఆమెను యుఎస్ అటార్నీగా నామినేట్ చేస్తానని ప్రకటించారు. లిండ్సే అందరికీ సమాన న్యాయం చేస్తారని వ్యాఖ్యానించారు.

## కాశ్మీర్‌లోనూ గాజా పరిస్థితులే

### మళ్లీ నోరు పారేసుకున్న పాక్ ప్రధాని

**లండన్, సెప్టెంబరు 21:** పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరో కాశ్మీర్‌పై విషయం కక్కారు. గాజాలో పరిస్థితే కాశ్మీర్‌లోనూ ఉందని అక్కసు వెళ్లగక్కారు. కశ్మీర్ సమస్య పరిష్కారమైతేనే భారత్- పాక్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సాధారణ స్థితికివస్తాయని అన్నారు. లండన్‌లో పాక్ జాతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈవివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇరుప్రాంతాల్లో శాంతిస్థాపనకు భారత్ చొరవ చూపాల్సి ఉంటుందన్నారు. "భారత్- పాక్ ఇరుగుపొరుగు దేశాలు. కలిసిమెలిసి సహజీవనం సాగించాల్సి ఉంటుంది. అయితే కశ్మీర్ అంశం పరిష్కారమయ్యేంత వరకూ ఇరుదేశాల సంబంధాల్లో సాధారణ పరిస్థితి నెలకొనడం సాధ్యం కాదు. కశ్మీర్ ప్రజల రక్తం వృథా కారాదు" అని షెహబాజ్ అన్నారు. కశ్మీర్ అంశం పరిష్కారం కాకుండా ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పవచ్చని ఎవరైనా నమ్మితే వాళ్లు ఫూల్స్ ప్యారడైజ్‌లో విహరిస్తున్నట్టేనని పేర్కొన్నారు. కశ్మీర్ సమస్యపై నాలుగు యుద్ధాలు చేశామని, ఇందుకోసం లక్షలాది డాలర్లు ధార పోసామని, ఆనిధులను పాకిస్థాన్ ప్రజలఅభివృద్ధి, అభ్యుదయానికి ఉపయోగించి ఉండొచ్చని వ్యాఖ్యానించారు. పొరుగుదేశానికి సహకరించడానికి బదులు పోరాట వైఖరినే ఇండియా ప్రదర్శిస్తోందని తప్పుపట్టారు. మనం శాంతిగా జీవనం సాగించాలా, పోరాటం కొనసాగించాలా? అయితే పరస్పర ప్రేమ, పరస్పర గౌరవంతో జీవించాలన్నదే మన అభిమతం అని షెహబాజ్ అన్నారు. కశ్మీర్ అంశంపై మాట్లాడుతూనే గాజాలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని షెహబాజ్ ప్రస్తావించారు.

## 53వేల ప్యూన్‌పోస్టులకు 25 లక్షల దరఖాస్తులు




### రాజస్థాన్‌లో పెరుగుతున్న నిరుద్యోగం

**జైపూర్; సెప్టెంబరు 21:** దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుంది. చదువుకు తగిన జాబ్ రాకపోవడంతో ఏదో ఒక జాబ్‌లో సెటిలవ్వాలన్న ధోరణిలోకి వచ్చేస్తున్నారు. రాజస్థాన్‌లో ఇటీవల ప్యూన్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్‌చూస్తే నివ్వెరపోవాల్సిందే. మొత్తం 53,479 ప్యూన్ పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానించగా 24.76 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ పోస్టులకు టెన్త్ అర్హత కాగా డిగ్రీ/బీటెక్, ఎంఎస్సీ, ఎంబీఏ, లా, పీహెచ్‌డీలు చేసిన వాళ్లే ఎక్కువగా దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. ప్యూన్ పోస్టుల కోసం సుమారు 25 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2018 నుంచి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా. ఇంకా సక్సెస్ కాలేకపోయాను. కనీసం ప్యూన్ జాబ్ వచ్చినా కూడా నిరుద్యోగిగా ఉండే బాధ తప్పుతుందని జైపూర్‌లోని గోపాలపుర ప్రాంతంలో కోచింగ్ తీసుకుంటున్న కమల్ కిశోర్ తెలిపారు. తాను ఎంఎ, బిఇడి పూర్తి చేశానని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ఉద్యోగం రావడం అంటే జీవితానికి భద్రతఅన్నట్లే ప్యూన్‌గా నీళ్లు ఇవ్వడమైనా సరే ఏ అవకాశాన్ని కోల్పోవద్దని భావించామని పిజి పూర్తి చేసిన తనూజా యాదవ్, ఎంఎ, బిఇడి పూర్తిచేసిన సుమిత్రా చౌదరి అభిప్రాయపడ్డారు. ప్యూన్ పోస్టుల కోసం చివరి ఐదు గంటల్లోనే దాదాపు 1.11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అంటే ప్రతి ఆరు సెకన్లకు ఒక అప్లికేషన్ నమోదైంది. ఇంత భారీ ట్రాఫిక్ కారణంగా సైట్ తరచూ క్రాష్ అయ్యింది. దీనివల్ల అప్లికేషన్ ప్రక్రియలో పలువురు సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నారు. కొందరి డాక్యుమెంట్లు అప్‌లోడ్ కాలేవు. దీంతో అప్లికేషన్ గడువును పొడిగించాలని పలువురు నిరుద్యోగులు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను వేడుకుంటున్నారు. చిన్న చిన్న పోస్టులకు లక్షల్లో దరఖాస్తులు రావడం రాజస్థాన్‌లో ఇదే తొలిసారి ఏమీ కాదు. గతంలో 2399 ఫారెస్ట్ గార్డు పోస్టుల కోసం దాదాపు 22 లక్షల దరఖాస్తులువచ్చాయి. ఇదిలా ఉంటే, ప్రస్తుతం రాజస్థాన్‌లో అధికారిక లెక్కల ప్రకారం 18 లక్షల నిరుద్యోగులు రిజిస్టరయ్యారు. అయితే మొత్తం నిరుద్యోగుల సంఖ్య 35 లక్షల వరకు ఉండొచ్చని అంచనా.

## సంక్షిప్తంగా..

### వాణిజ్య ఒప్పందం చర్చలకోసం అమెరికాకు కేంద్ర మంత్రి గోయల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు తిరిగి ఊపందుకున్నాయి. ఈ ఒప్పందాన్ని వీలైనంత త్వరగా ఖరారు చేసే లక్ష్యంతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం అమెరికాలో పర్యటించనుంది. ఈ నెల 22న ఈ బృందం అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయానికి చెందిన అధికారులు భారతదేశానికి వచ్చి చర్చలు జరిపిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. సెప్టెంబరు 16న అమెరికా చీఫ్ నెగోషియేటర్ బ్రెండన్ లించ్ నేతృత్వంలోని బృందం ఢిల్లీలో పర్యటించింది. భారత వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని అధికారులతో వారు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన పలు కీలక అంశాలపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

### అసోం రైఫిల్స్ కాన్వాయ్‌పై మిలిటెంట్ల దాడి: ఇద్దరు మృతి

**ఇంఫాల్,సెప్టెంబరు 21:** మణిపూర్‌లో అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై దాడి జరిగింది. ఒక వాహనంలో ఉన్న వ్యక్తులు భద్రతా సిబ్బంది కాన్వాయ్‌పై కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఇద్దరు జవాన్లు మరణించారు. మరో ఐదుగురు గాయపడ్డారు. ఇటీవల ప్రధాని మోదీ మణిపూర్‌లో పర్యటించిన రోడ్డు మార్గంలో ఈ సంఘటన జరిగింది. ఇంఫాల్ శివారులోని జాతీయ రహదారిపై వెళ్తున్న అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై మెరుపు దాడి జరిగింది. ఒక వ్యాన్‌లో వచ్చిన వ్యక్తులు గన్స్‌తో కాల్పులు జరిపి పారిపోయారు. అస్సాం రైఫిల్స్‌కు చెందిన నాయిబ్ సుబేదార్ శ్యామ్ గురుంగ్, రైఫిల్‌మ్యాన్ రంజిత్ సింగ్ కశ్యప్ ఈ కాల్పుల్లో మరణించారు. మరో ఐదుగురు జవాన్లు గాయపడ్డారు. వారిని ఇంఫాల్‌లోని రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ కాల్పులకు సంబంధించి మణిపూర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను భద్రతా సిబ్బంది శనివారం అదుపులోకి తీసుకున్నారు.

### నిషేధిత ఎల్టీటిఇ పునరుద్ధరణకు శ్రీలంక మహిళ కుట్రలు




**చెన్నై, సెప్టెంబరు 21:** నిషేధిత తమిళ ఉగ్రవాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం ఎల్టీటీఇ పునరుద్ధరణకు శ్రీలంక మహిళ ప్రయత్నించింది. నకిలీ పాస్‌పోర్ట్ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆమెపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఆమెను ప్రశ్నించనున్నది. శ్రీలంక జాతీయురాలైన లెచ్చుమనన్ మేరీ ఫ్రాన్సిస్కా 2019 డిసెంబర్‌లో టూరిస్ట్ వీసాపై భారత్‌కు వచ్చింది. అయితే వీసా గడువు ముగిసిన తర్వాత కూడా చెన్నైలో ఉండటంతో పాటు నకిలీ పత్రాల ద్వారా భారత్ పాస్‌పోర్ట్ పొందింది. ఈ నేపథ్యంలో 2021 అక్టోబర్‌లో చెన్నై విమానాశ్రయంలో మేరీ ఫ్రాన్సిస్కాను తమిళనాడు సిఐడి అధికారులు అరెస్ట్ చేశారు. భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు చేశారు. నిషేధిత ఎల్టీటీఇ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది. యాక్టివ్‌గా లేని బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేయడం, ఎల్టీటీఈ క్యాడర్ల పునఃసమూహానికి సహాయపడేందుకు నిధులు మళ్లించేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలున్నాయి.

### సాధారణ సంబంధాలకు కాశ్మీర్ సమస్యే ప్రధాన అవరోధం



**లండన్, సెప్టెంబరు 21:** కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించకుండా భారత్‌తో సాధారణ సంబంధాలు సాధ్యమవుతాయని ఎవరైనా అనుకుంటే, అది పగటి కలలు కనడమే అవుతుందని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలకు హాజరయ్యే ముందు లండన్‌లో ఆయన ప్రవాస పాకిస్థానీలతో జరిగిన సమావేశంలో మాట్లాడిన షరీఫ్ ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొనాలంటే కశ్మీర్ అంశాన్ని తేల్చాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. భారత్, పాకిస్థాన్ పొరుగు దేశాలు. మనం కలిసే జీవించాలి. కానీ కశ్మీరీ ప్రజల త్యాగాలు వృథా కారాదు. వారి రక్తం ప్రవహిస్తున్నంత కాలం శాంతి సాధ్యం కాదు. భారత్ సహకరించే ధోరణిలో కాకుండా యుద్ధ వైఖరితో వ్యవహరిస్తోందని షెహబాజ్ విమర్శించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిపై అంతర్జాతీయ దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో భారత్‌తో జరిగిన నాలుగు యుద్ధాల వల్ల తమ దేశం బిలియన్ల కొద్దీ డాలర్లను నష్టపోయిందని షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డబ్బును పాకిస్థాన్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు చేసి ఉంటే దేశం ఎంతో అభివృద్ధి చెందేదని అన్నారు.

22-09pg6exHMNWJQE.qxdo/p:22-09pg6exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1




రాహు, కేతు దోష నివారణ మండపం వద్ద భక్తుల నిరీక్షణ

# మహాలయ అమావాస్య... శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్తజనం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** మహాలయ అమావాస్య. ఆదివారం రావటంతో శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం కిటకిట లాడింది. పితృదేవతలకు తర్పణాలు విడవటానికి సువర్ణముఖి తీరం చాలదన్నట్లు మారింది. పరిమిత అర్చకులతో వచ్చిన జనం తల్లడిల్లి పోయారు. దీనికి తోడు ఎండదడ పుట్టించింది. 'దేశ నలుమూలల నుంచి శివభక్తులు స్వామి అమ్మవార్ల పూజల కోసం ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహు, కేతు దోష నివారణ పూజల కోసం అమావాస్య రోజులు పూజలు జరుపుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకంతో భక్తులు ఆదివారం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఓ వైపు వేసవి ఎండలకు మించి ఎండలు దడపుట్టిస్తున్నా లెక్కచేయక కదలి వచ్చారు. దాంతో ఆలయంలో ఎటు చూసినా శివనామస్మరణతో పునీతమైంది. రాహు, కేతు దోష నివారణ పూజల కోసం బారులు తీరారు. ఓ వైపు వేసవిని మరిపిస్తూ ఎండలు దడపుట్టిస్తుండగా, మహాళయ అమావాస్య సందర్భంగా తరలి వచ్చిన జనంతో ఆలయం కిటకిట లాడింది. దళారులు తమ ఇష్టారాజ్యంగా దండుకోగా జేబు దొంగలు తమ చేతి లాఘవంతో భక్తుల డబ్బులను దండుకున్నారు.

### నేల తల్లి ఈనిందా అన్నట్లు...

ఆదివారం అమావాస్య. అదీ మహాళయ అమావాస్య కావటంతో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నేల తల్లి ఈనింద అన్నట్లు భక్తులు కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. అమావాస్య సందర్భంగా భక్తులు కదలి వస్తారనే ముందస్తు సమాచారంతో ఆలయ ఈవో డి.బాపిరెడ్డి ముందస్తు చర్యలు తీసుకున్నప్పటికి భక్తులకు ఇబ్బందులు పడ్డారు.

## సామాజిక సేవా కార్యక్రమాలతో టీం తారక్ ట్రస్టును బలోపేతం చేస్తాం!

### ట్రస్ట్ పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా బొల్లు గోవర్ధన్‌రెడ్డి



**పామిడి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూనే టీం తారక్ ట్రస్టును బలోపేతం చేస్తామని ఆ ట్రస్టు పార్లమెంట్ ఇన్‌చార్జ్ బొల్లు గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. టీం తారక్ ట్రస్టు అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా పామిడి పట్టణానికి చెందిన టీడీపీ యువనాయకుడు బొల్లు గోవర్ధన్‌రెడ్డి ఎన్నికవ్వగా తన ఎన్నికకు సంబంధించి ఆ ట్రస్టు జిల్లా అధ్యక్షుడు నరేంద్రచౌదరి అందించిన నియామక ఉత్తర్వులను ఆదివారం ఆయన పత్రికలకు విడుదల చేశారు. ఈసందర్భంగా బొల్లు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ జాతీయ ఉత్తమ నటుడుగా అవార్డును అందుకోవటం గర్వించదగ్గ విషయం అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ పేరుతో ఏర్పాటైన టీం తారక్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులంతా అనేక సామాజిక సేవా కారక్రమాలతో నిరుపేదలకు చేయూతను అందిస్తున్నారని తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలియజేశారు. జూనియర్ ఎన్టీఆర్ మాకు ఆదర్శం అంటూ టీం తారక్ ట్రస్టు అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా ట్రస్టును మరింత బలోపేతం చేస్తూనే ప్రజాభ్యున్నతికి పాటుపడుతామని బొల్లు గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు.

# కుప్పంలో ఇండస్ట్రియల్ పార్క్

- భూముల సర్వేకు అధికారుల కసరత్తు
- భారీ పెట్టుబడులతో వస్తున్న పరిశ్రమలు
- కంపెనీల రాకతో ఉపాధి, అభివృద్ధి

**కుప్పం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. కుప్పం ప్రాంతంలో సీఎం చంద్రబాబు చొరవతో వివిధ కంపెనీలు భారీ పెట్టుబడులతో వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ముందుకు వస్తున్నాయి. ఇప్పటికే పలు సంస్థలు ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ)తో సీఎం చంద్రబాబు సమక్షంలో ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. కుప ్పం ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయి.

దక్షిణాది రాష్ట్రాలకు కుప్పం నుంచి చక్కటి రోడ్ కనెక్టివిటీ ఉండడంతో పాటు విద్యుత్, నీటి వసతులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ పరిశ్రమల స్థాపనకు పెట్టుబడిదారులు ఉత్సాహం చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా కుప్పం ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో అధికార యంత్రాంగం ఇండస్ట్రియల్ పార్క్‌కు అవసరమైన భూములను గుర్తించేందుకు సర్వే చేపడుతోంది. రామకుప్పం, శాంతిపురం మండలాల పరిధిలో ప్రస్తుతం అధికారులు సర్వే చేపడుతున్నారు.

### రూ.3,908 కోట్ల పెట్టుబడులకు సుముఖం

కుప్పం నియోజకవర్గంలో దాదాపు రూ.3,908 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే సుమారు 12 కంపెనీలు సుముఖత చూపాయి. మరిన్ని పరిశ్రమలు రానున్నాయి. వీటిలో పలు సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు సైతం చేసుకున్నాయి. వీటిలో మదర్ డెయిరీ, అలీప్, ఇ-రాయిస్ మోటార్స్, ఎస్‌విఫ్ సోయా, ఏస్ ఇంటర్నేషల్, శ్రీజ మిల్క్ ప్రొడ్యూసర్, శ్రేష్ట రెన్యూవబుల్స్ వంటి సంస్థలు కోట్లాది రూపాయలను కుప్పంలో పెట్టుబడులు పెట్టనున్నాయి. మదర్ డెయిరీ, ఎస్ ఇంటర్నేషనల్ పరిశ్రమలకు ప్రభుత్వం ఇటీవలే రాయితీలు సైతం ప్రకటించింది. ఈ రెండు సంస్థలే రూ.785 కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి. పలు పరిశ్రమలకు గుడుపల్లె మండలం పొగురుపల్లి వద్ద ఏపీఐఐసీకి చెందిన 300 ఎకరాల్లో భూములు కేటాయించనున్నట్లు సమాచారం. ఈ పరిశ్రమలు ఏర్పాటైతే స్థానికంగానే యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఈ విషయంగా కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు రాజును 'ప్రభాతవార్త ప్రతినిధి' సంప్రదించగా ప్రభుత్వ ఆదేశాల మేరకు కుప్పంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు భూసర్వే ప్రారంభించామన్నారు. శాంతిపురం, రామకుప్పం మండలాల్లో భూముల లభ్యత ఏమేర ఉందనే విషయంగా సర్వే జరుగుతోందన్నారు. ఇండస్ట్రియల్ పార్కుకు ఎంత భూములు సేకరించాలనేది ఇంకా నిర్ణయించలేదన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, చిత్రంలో డైరెక్టర్ సత్యనారాయణ

## తిరుపతి ఐఐటీలో ఆర్ట్ ఎగ్జిబిషన్ అదుర్స్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటీ సారథ్యంలో రెండు రోజుల పాటు 'కళాంగిని వేడుక ఆర్ట్ వర్క్ షాప్‌ను' నిర్వహించారు. ఈ కార్యక్రమం సందడిగా మారింది. ఐఐటీలో కొత్తగా ఆర్టిస్టాది ఆర్ట్ క్లబ్‌ను స్థాపించారు. ఈ క్లబ్ సారథ్యంలో పలు సంప్రదాయ కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు వివరించారు. రెండు రోజుల పాటు నిర్వహించదలచిన కళాంగిని వేడుక ఉల్లాస పూరిత వాతావరణంలో ఈ కార్యక్రమాలు సాగాయి. ఆదివారం రాత్రి రెండు రోజుల పాటు నిర్వహించిన ఆర్టిస్టుల కళాఖండాలతో ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సంబరాలను జ్యోతి ప్రజ్వలన చేసి భానుప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో ఐఐటీతో పాటు సమీపంలోని ఐసర్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తిరుపతికి చెందిన మహిళా ఆర్టిస్టులు రాగిమాను శ్రీదేవి, జి.గాయత్రి దేవి, బత్తుల అర్చన, ఎస్ లావణ్యలు వర్క్‌షాపులో పాల్గొన్నారు. విద్యార్థులకు పెయింటింగ్‌లో మెళుకులవను వివరించారు. ఈ ఆర్టిస్టులు ఫ్లోరల్, సీనరి పాట్ ఆడోర్మెంట్, పేపర్ డెకార్, తదితర అంశాల్లో విద్యార్థిని విద్యార్థులకు టిప్స్ నేర్పటంతో పాటు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమాల్లో ఫ్యాకల్టీ అడ్వైజర్ పంచేటి జష్ణవ్, ఆర్ట్ క్లబ్ హెడ్ ఆర్వారుబీన్, మెంటర్ రోహాన్, రతన్, క్లబ్ సభ్యులు బియస్ఎన్ కౌశిక్, రిషికేశ్ రెడ్డి, స్వాత్విక్, ఇల్యానం, జి.హార్షవర్ధన్, రూబితా రంగనాథన్, సిద్దార్ధ గుంటూరు నాగశ్వేత, శ్రీవర్షిణి, రుతిక, ప్రేక్షిదర్నే, వీరాసాయి సంతోష్, మౌర్య అబ్బాదాసరి, లక్ష్మీ చైతన్య, మేఘ్‌మెహతా పాల్గొన్నారు.




## కాపులపై సవతితల్లి ప్రేమ

**విజయవాడ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** దశాబ్దాలుగా కాపు కులస్థుల పట్ల సవతి తల్లి ప్రేమను మాత్రమే చూపుతున్న ప్రభుత్వాలు అంతకంతకు వెనుకబడిపోతున్న తమ సామాజిక వర్గానికి ఇకనన్నా న్యాయం చేయాలని సమధర్మం, సమన్యాయం చేయాలంటూ కాపు రిజర్వేషన్ పోరాట సమితి కోరింది. సమితి రాష్ట్ర చైర్మన్ చనుమల్ల ప్రసాదరావు విజయవాడలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ కాపు, బలిజ, ఒంటరి కులాలపై ద్వంద్వ నీతి పాటిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మా ఓట్లు కావాలి కాని ఇప్పటికి మేము ద్వితీయ శ్రేణి పౌరులుగానే వున్నామని వాపోయారు. ఇటు బీసీలకు, అటు ఈడబ్ల్యుఎస్‌లోని ఇతర ఓసీలకు ఇబ్బంది లేకుండా తమ కాపులకు జనాభా దామాషాలో తమకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మాసాబత్తుల శ్రీనివాస్, కన్వీనర్ రావి శ్రీనివాస్, కాపు జేఏసీ నేతలు ముత్యాల రామదాసు, రాయలసేన ఈశ్వర్, కర్రి వెంకటరమణ, ఆలా తారక రామారావు, తోట సాంబశివరావు, యర్రంశెట్టి అంజిబాబు, ఎస్ రాజేశ్వరి, చందు బావన్నారాయణ, వలవల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


హెడ్ కానిస్టేబుల్ వెంకటరత్నం

# సెల్యూట్ పోలీసన్నా


- మంత్రి నారా లోకేష్ ట్వీట్

**విజయవాడ,సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని ఓ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్‌కు మంత్రి నారా లోకేష్ సెల్యూట్ చేశారు. పౌర సేవల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అర్థం చెప్పారని ప్రశంసించారు. ఈ మేరకు మంత్రి లోకేష్ ఎక్స్‌లో ఒక పోస్టు షేర్ చేశారు. కృష్ణా జిల్లా పెనమలూరు ట్రాఫిక్ విభాగంలో వెంకటరత్నం హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఓ వైపు తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే... మరోవైపు మానవత హృదయంతో స్పందించారు. చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్తున్న నిరుపేదలైన చిన్నారులను చూసి తల్లడిల్లిపోయారు. వారిని షాపులోకి తీసుకెళ్లి కొత్త చెప్పులు కొనిచ్చారు. అందుకు సంబంధించిన బిల్లును చెల్లించారు. అప్పటివరకు ఎండలో చెప్పులు లేకుండా నడుచుకుంటూ వెళ్లిన పిల్లలు... తమ కాళ్లకు కొత్త చెప్పులు రావడంతో ఆనందంలో మునిగి పోయారు. వెంకటరత్నంకు థాంక్యూ సార్ అని చెప్పారు. అయితే ఈ దృశ్యాలను ఓ వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. అయితే ఈ వీడియోపై స్పందించిన మంత్రి నారా లోకేష్.. "హ్యాట్సాఫ్ వెంకటరత్నం గారు... స్పందించిన మీ మనసుకు సెల్యూట్" అంటూ పోస్టు చేశారు. ఎండనక, వాననక అప్రమత్తంగా ట్రాఫిక్‌ని నియంత్రించే విధి నిర్వహణ... అటెన్షన్, టెన్షన్‌లు ఉన్నా పెనమలూరు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ వెంకటరత్నం స్పందించిన తీరుకు హ్యాట్సాఫ్. చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్తున్న స్కూల్ పిల్లలను చూసి తల్లడిల్లిపోయారు. వారందరినీ ఓ చెప్పుల దుకాణానికి తీసుకెళ్లి సరిపడే సైజు చెప్పులు కొనిచ్చారు. చెప్పులు వేసుకుని వెళ్తూ, థాంక్యూ సార్ అని చిన్నారులు బహుమతిగా విసిరిన చిరునవ్వుతో వెంకటరత్నం ముఖంలో వెల్లివిరిసిన సంతృప్తి.. ఎంత గొప్పది! ఇంకెంత అమూల్యమైనది. మీకు సెల్యూట్ వెంకటరత్నం అని లోకేష్ పేర్కొన్నారు. ఇదే వీడియోపై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. వెంకటరత్నంకు అభినందనలు తెలి పారు. ఈ మేరకు అనిత ఎక్స్‌లో ఒక పోస్టు చేశారు. పౌర సేవల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అర్థం చెప్పిన ట్రాఫిక్ పోలీస్ వెంకటరత్నంకు అభినందనలు చెప్పారు. పేద పిల్లల కష్టాలను చూసి చలించి మానవత్వంతో స్పందించిన తీరు అభినందనీయమని, ఫ్రెండ్లీ పోలీసింగ్ నినాదంతో రాష్ట్రంలో క్రైమ్ రేట్ తగ్గిస్తున్న పోలీసుల కృషికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు. విధినిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూనే మానవత్వంతో స్పందించి నిరుపేదలైన చిన్నారులకు తన సొంత డబ్బుతో చెప్పులు కొనివ్వడం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న వెంకటరత్నం రియల్ హీరో అని చెప్పడానికి సందేహం లేదని అన్నారు. వెంకటరత్నం గారు... మీ అమూల్యమైన సేవలకు హ్యాట్సాఫ్... అని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

## విద్యారంగ సమస్యలపై 25న రణభేరి

**కోట,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యారంగ సమస్యపై పోరాటాలు చేయాల్సిన సమయం ఏర్పడుతోందని యూటీఎఫ్ నేత, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రమణ్యం అన్నారు. కోటలోని రెడ్డి కళ్యాణమండపంలో ఆదివారం నిర్వహించిన జిల్లా మధ్యంతర కౌన్సిల్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సదస్సుకు తిరుపతి జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది ఉపాధ్యాయులు తరలివచ్చారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ 1991లో ఆనాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ఒక్క మెడికల్ కళాశాలను ప్రవేటు వ్యక్తులకు దారదాత్తం చేశారని ఆరోపణలతో ఆయన నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వం పది మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తే వాటిని నేటి ప్రభుత్వం ప్రేవేటుపరం చేయడం చూస్తుంటే విద్యారంగం సర్వనాశనం అవుతోందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. పేద విద్యార్థుకు వైద్య విద్యను దూరం చేస్తుందన్నారు. ప్రభుత్వంలో ఉపాధ్యాయులను సమాజంలో దోషులుగా చిత్రికరించే పని జరుగుతున్నదన్నారు. మరో వైపు ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వానికి మాటల్లో కనిపించే ప్రేమ చేతుల్లో కనిపించటం లేదన్నారు. 12వ పీఆర్‌సీ కమిషనర్ రాజీనామాచేసి 15 నెలలు గడిచినా మరొకరిని నియమించ లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలల దాటినా నేటి వరకు ఒక్క డీఏ కూడా ఇవ్వలేదన్నారు. సీపీఎస్‌ని రద్దు చేసి ఓపీఎస్‌గా మార్చేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. ఆర్థిక సమస్యలతో పాటు విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులను స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరిచే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ ఉద్యమిస్తుందన్నారు. ఈ నెల 25 చలో విజయవాడ పేరుతో రణబేరి మ్రోగించాలని నిర్ణయించడమైందన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండల యూటీఎఫ్ అధ్యక్షుడు ముప్వల మనోహర్, ప్రధాన కార్యదర్శి, భాస్కర్, బోగేశ్వరం, ఇంగిలా మస్తానయ్య, రాజశేఖర్, సురేష్‌కుమార్, ఎస్.ఎస్.నాయుడు, నవకోటీశ్వరరావు జి.వి,రమణ, ముత్యాల రెడ్డి, చలపతి శర్మ, దేవరాల నిర్మల, రామచంద్రయ్య పాల్గొన్నారు.



## గురజాడ అప్పారావుకు జగన్ నివాళి

**విజయవాడ, సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** మహాకవి సంఘ సంస్కర్త గురజాడ అప్పారావును వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్మరించుకున్నారు. గురజాడ జయంతి సందర్భంగా ఆయనకు వైఎస్ జగన్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యానికి వేగుచుక్క, అంధ విశ్వాసాలపై సాహిత్యాన్ని పాశుపతాస్త్రంగా ప్రయోగించి మహిళాభ్యుదయానికి పాటుపడిన సాంఘిక సంస్కర్త గురజాడ అప్పారావు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా నివాళి అర్పిస్తున్నా అని ట్వీట్ చేశారు.

# ఆర్డీటీ పరిరక్షణకు 23 నుంచి ఆందోళనలు


అఖిల పక్ష సమావేశంలో మాట్లాడుతున్న సాకే హరి

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో:** ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డీటీ పరిరక్షణే ధ్యేయంగా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23వ తేదీ నుంచి దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని అఖిల పక్ష కమిటీ నిర్ణయం తీసుకుంది. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ ఇచ్చే విషయంలో జరుగుతున్న జాప్యంపై వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశానికి సాకే హరి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆర్డీటీ పరిరక్షణ అఖిల పక్ష కమిటీ కన్వీనర్‌గా సాకే హరిని ఎంపిక చేసుకున్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బీజేపీ మినహా తెలుగుదేశం, వైసీపీ, సీపీఐ, సీపీఎం తదితర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలు, దళిత సంఘాలు, మేధావులు హాజరయ్యారు. ఆర్డీటీ సంస్థను పరిరక్షించడమే ధ్యేయంగా కేంద్ర కార్యాలయాల ముట్టడి, రైల్‌రోకో, జాతీయ రహదారుల దిగ్బంధనం, జిల్లా బంద్, రాష్ట్ర బంద్, ఛలో ఢిల్లీ కార్యక్రమాల ఉద్యమ కార్యాచరణను ఆందోళనకారులు ప్రకటించారు. ఇందుకు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేశాయి. ఈ సమావేశంలో వైసీపీ పీఏసీ మెంబర్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జనసేన పార్టీ తరుపున చంద్రశేఖర్, సీపీఐ తరుపున మల్లికార్జున, సీపీఎం తరుపున బాలరంగయ్య, కాంగ్రెస్ తరుపున సాకే శంకర్, సీపీఐఎంఎల్ తరుపున వేమన, బీఎస్పీ తరుపున గద్దల నాగభూషణం, ఎమ్మార్పీఎస్ నేత బీసీఆర్. దాస్, కె.పి.నారాయణస్వామి, కుంటిమద్ది ఓబుళేసు, సామ్రాట్ మధు, అక్కులప్ప, జనవిజ్ఞాన వేదిక నాయకులు డా.గేయానంద్, ఇమామ్, ఎస్‌ఎం.బాషా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక తరుపున కెవి. రమణ, జి.నారాయణరెడ్డి, రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు రామచంద్ర, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ తరుపున భానుజ, ఏపీఎస్ ఆర్టీసీ సంఘం నాయకులు ఆనందరాజు, మాల మహానాడు నాయకులు రామాంజినేయులు, పూసల సంఘం నుంచి హనుమంతు, న్యాయ వాధుల సంఘం నుంచి బడా నారాయణరెడ్డి, నరసింహులు, చిన్న ఆంజినేయులు, గోవిందప్ప, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీశైలం రిజర్వాయర్ నుంచి విడుదలవుతున్న నీరు

# కృష్ణమ్మకు వరద ఉధృతి

- శ్రీశైలం డ్యాం 10గేట్లు ఎత్తి సాగర్‌కు నీటివిడుదల
- 883.90 అడుగులకు చేరుకున్న నీటిమట్టం
- జూరాలకు రెండు లక్షల ఇన్‌ఫ్లో వరద పోటు
- 29 గేట్లు ద్వారా దిగువకు నీరు విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** కృష్ణమ్మకు వరద ఉధృతి పెరుగు తున్నది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీశైలం డ్యాం నిండుకుండలా మారింది. వరద క్రమంగా పెరుగుతూ వస్తున్నది. ఆదివారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు డ్యాం నీటిమట్టం 885 అడుగులకు గాను 883.90 అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070 టీఎంసీలకు 209.5948 టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల వపర్‌హౌజ్ ద్వారా 29,555 క్యూసెక్కులు, స్పిల్‌వే ద్వారా 2,02,739 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 4479 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 250 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ, కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 65,626 క్యూసెక్కులు విడుదల చేశారు. డ్యాం 10గేట్లు 10అడుగులు ఎత్తి 2,75,700 క్యూసెక్కుల వరద దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం నుంచి మొత్తంగా 3,41,326 క్యూసెక్కుల వరద నాగార్జున సాగర్‌కు విడుదల అవుతున్నది.

### జూరాలకు వరద పోటు

జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలకు జలకళను సంతరించుకున్నది. పాలమూరు వరప్రదాయిని జూరాలకు స్వల్పంగా వరద క్రమంగా పెరుగుతున్నది. ప్రాజెక్టుకు 2,20,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదు కాగా, 29 గేట్లు ఎత్తి దిగువకు 2,01,405 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పవర్‌హౌస్‌కు 24,351 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.786 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. జూరాల ఎడమ కాలువకు 1030, కుడి కాలువకు 580 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తంగా 2,28,835 క్యూసెక్కులుగా అవుట్ ఫ్లో నమోదైంది.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## టిడ్కో ఇళ్లను పరిశీలించిన జనసేన నేత లోకం ప్రసాద్

నెల్లిమర్ల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



నెల్లిమర్లలో నిర్మాణం లో ఆగి ఉన్న టిడ్కో గృహ సముదాయాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి భర్త, ఆ పార్టీ నాయకుడు లోకం ప్రసాద్, పలువురు పార్టీ నాయకులు ఆదివారం సందర్శించారు. భవనాల వాస్తవ పరిస్థితిని పరిశీలించారు. భవనాల నిర్మాణం సంబంధించి, పూర్తి చేయడానికి అవసరమైన సమయం, నిధుల వివరాలపై ఇదిగో ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలను రాబట్టారు. టిడ్కో ఇళ్లను తమకు అప్పగించాలని పలువురు లబ్ధిదారులు ఎం ఎల్ ఏ నాగ మాధవి కి, ఆమె భర్త ప్రసాద్కు పలువురు లబ్ధిదారులు అర్జీలు పెట్టుకున్న దరిమిలా ఆయన ఈ పర్యటన చేశారు. భవనాలు వాస్తవ పరిస్థితిని తెలుసుకున్నారు, భవనాలకు వెళ్లే మార్గాన్ని పరిశీలించారు. మార్గమధ్యంలో గెడ్డ వాగు పై నిర్మించాల్సిన కల్వర్టును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రవ్వ నాని,కరుమజ్జి గోవిందరావు, గంటా సతీష్, ఎం ఎం నాయుడు, పతివాడ అచ్చం నాయుడు, మాత మురళీమోహన్, కాళ్ల మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొట్యాడ జడ్పీ హై స్కూల్లో గురజాడ జయంతి వేడుకలు

లక్కవరపుకోట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



లక్క వరపు కోట మండలం లోని కొట్యాడ గ్రామం లో గల జడ్పీ హై స్కూల్లో ఎచ్ ఎం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు 16 3వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎచ్ఎం గురజాడ అప్పారావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ కవి రచయిత సంఘసంస్కర్త మన జిల్లా వాసి గురజాడ అప్పారావు మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయో అన్న గీతాలు ప్రపంచానికే తెలియజేశారు అని. ఆయన కవితలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అన్నారు ఈయన రచించిన కన్యాశులకం నాటకం ప్రపంచవ్యాప్తంగా విరాజిల్లుందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు అని .అందులో గిరీశం పాత్ర సమాజానికి పనికివచ్చే విధంగా నీతిని బోధించే దిశగా ఉందనీ ఆయన అభివర్ణించారు. తెలుగు సాహిత్యానికే వన్నెతెచ్చిన మహాకవి గురజాడ అని బాల్య వివాహాలు వలన వరకట్నం వేధింపులు వలన మహిళలకు కలుగుతున్న కష్టాన్ని నష్టంను అయన సమాజానికి తనదైన రచనలు ద్వారా తెలియజేసారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్లో పాయిజన్ గుడ్కా దందాపై ఆఫీసర్స్ నో యాక్షన్ ...!

**కిరాణా పాన్ షాపులే అడ్డా -పబ్లిక్ గా ఖైనీ జరదా గుడ్కా సేల్స్ - మనీ మత్తులో అక్రమార్కులు -మంత్లీ పేమెంట్ తో అధికారులు**

సాలూరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :



ఖైనీ గుడ్కా తంబాకు అలవాటుతో తన రెండుగాజులు అమ్ముకోవాల్సి వచ్చిందని సినిమా థియేటర్లలో ఏడ్ చూసినా బుద్ధిలేక వీటికి బానిస (ఎడిక్ట్) అయిన వారిని టార్గెట్ చేస్తూ స్లో పాయిజన్ గుడ్కాదందా పట్టణ గ్రామాలలో జోరుగా సాగుతుంది. ఇంకా చెప్పాలంటే చిన్నపాన్ షాపు అలాగే కిరాణా షాపుల్లో చూసిన గతంలో గవర్నమెంట్ బ్యాన్ లో ఉన్న గుడ్కా ఖైనీ పాన్ మసాలా పేకట్లను వేలాడుతుండడం గమనర్హం. ఈ మధ్యన ఇంకో దందా మొదలైంది వైట్ సీగర్ ( సిగరెట్) ఇది గంజాలాగ మత్తు ప్రపంచంలో తీసుకెళ్తుందని సమాచారం.అలాగే ప్రతీ పాన్ షాపులో విచ్చలవిడిగా దొరికే ఈ వైట్ సిగర్ మత్తుకు యువత ఎడిక్ట్ అయిపోతున్నారు.ఎంత దారుణమంటే ఇది పబ్లిక్ గా పాన్ షాపులో దొరుకుతుంది గంజా గల్లీలో సీక్రెట్గా దొరుకుతుంది అంతే మిగతాదంతా సేమ్ టూ సేమ్ అంటే మత్తుమాత్రం కామన్ అని జనాల టాక్. ఇది ఇలాఉంచితే ఒడిశాకు ఆనుకొని ఉండడంతో లక్షలు విలువైన గుడ్కాలు దర్జాగా చెక్ పోస్ట్ దాటుకుని రవాణా జరుగుతుంటే అధికారులు కామ్ గా ఉంటున్నారని పలువిమర్శలు వెల్లువెత్తున్నాయి. యువత ఆరోగ్యం ఫణంగా పెట్టి గుడ్కాదందా గ్రూప్ మంత్లీ పేమెంట్ అప్పణంగా ఆఫీసర్లకు అందించడమే దీనికి కారణం ఇది ఓపెన్ సీక్రెట్ అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక్కడ ఇంకో విషయం చెప్పుకోవాలి పోలీస్, సంబంధీత అధికార యంత్రాంగం నిఘా గంజాయి మీద ఉండడంతో గుడ్కాల అక్రమరవాణ సైలెంట్గా ఒడిశా నుండి ఆంధ్రాలోకి ఎంటరై జిల్లాలు దాటి పోతుంది. దీంతో పట్టణ గ్రామాల్లో ఉన్న కిరాణా ఇంకా పాన్ షాపులకు అక్రమదారులు భయం లేకుండా బైక్ అలాగే వేన్, ఆటోలపై పట్టపగలే డోర్ డెలవరీ చేయడం పెద్ద హైలట్.అమైక ప్రజలు అలాగే ముఖ్యంగా యువత హెల్త్ పై స్లో పాయిజన్ లా తయారైన ఈ గుడ్కాలు నిరోదించడపై ఇప్పటికైన పోలీస్ సంబంధిత అధికారులు నిఘా పెట్టి అక్రమదారులు పనిపట్టాలని అందరూ కోరుతున్నారు.మనిషి రక్తం మరిగిన అడవిలో ఉన్న పులిని "మేన్ ఈటర్స్" అంటారని అలాగే మనుషుల ఆరోగ్యం హనిచేసే ఇలాంటి బిజినెస్ చేస్తున్న గుట్కాబ్యాచ్ని ఈ సమాజంలో "మనీ ఈటర్స్"అంటారని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## దన్నానపేటలో ఘనంగా పోషణ మాసోత్సవ్

నెల్లిమర్ల, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త



పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని సత్తివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కే. అనిల్ కుమార్,డాక్టర్ కే పద్మావతి అన్నారు. ఐ సి డి ఎస్ సారిపల్లి సెక్టార్ పరిధిలోని దన్నానపేట అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ బొద్దల శారద ఆధ్వర్యంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. పౌష్టికాహారం, మెరుగైన ఆరోగ్యానికి సంబంధించి సుపోషిత్ భారత్ - సక్షం భారత్ పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడారు. తల్లుల పౌష్టికాహారం తీసుకుంటే వారితోపాటు పిల్లలకు కూడా ప్రయోజనం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారద తోపాటు పి హెచ్ ఎన్ ఉషారాణి, ఏఎన్ఎం, అంగన్వాడి బోధకులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## శోధన సంస్థ ప్రతిభ పరీక్షలో మందిర వలస, చీపురుపల్లి విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు


గరివిడి సెప్టెంబర్,21 ప్రభాతవార్త



శోధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ దిలీప్ వీర రాఘవన్ పేరిట నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో మండలంలోని మందిర వలస ప్రాథమిక పాఠశాల,చీపురుపల్లి రిక్షా కాలనీ పాఠశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందారు. మందిర వలస పాఠశాల 5 వ తరగతి విద్యార్థులు గెడ హేమంత్ కుమార్ కు ప్రధమ, వైశ్యరాజు జ్వాల కు తృతీయ,చీపురుపల్లి రిక్షా కాలనీ పాఠశాలకు చెందిన ఊల పార్వతి కి ద్వితీయ స్థానాల్లో నిలిచి స్కాలర్ షిప్ (ఉపకార వేతనం) లను గెలుచుకున్నారు. స్కాలర్ షిప్ లను శోధన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు డాక్టర్ పి.డి.కామేశ్వర రావు విజేతలకు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను డాక్టర్ పి డీ కె రావు ప్రశంసించారు. ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం పి.జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.మూడు మండలాల స్థాయిలో జరిగే ప్రతిభ పరీక్ష ల్లో ప్రతీ ఏటా మందిర వలస విద్యార్థులు బహుమతులు కైవశం చేసుకోవడం పట్ల పలువురు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ప్రశంసలు అందించారు.

## గొప్ప సంఘ సంస్కర్త గురజాడ

గరివిడి సెప్టెంబర్,21 ప్రభాత వార్త



సమాజంలో గొప్ప సంఘ సంస్కర్త గురజాడ అప్పా రావు అని వక్తలన్నారు. మహాకవి గురజాడ అప్పారావు 163వ జయంతి కార్యక్రమం స్థానిక శాఖా గ్రంథాల యంలో ఆదివారం ఘనంగా జరిగింది. తొలుత గురజాడ అప్పారావు చిత్ర పటానికి పూలమాలలు వేసిన విద్యావేత్తలు ఆయన సేవలను కొనియాడారు. ఎన్నో సాంఘిక దురాచారాలు రూపుమాపే రచనలు,ఇంకెన్నో జాడ్యాలపై అప్పారావు కలం గురిపెట్టే రచనలు ఆవిష్కృతమయ్యాయని వక్తలన్నారు. గరివిడి శాఖా గ్రంథాలయ అధికారి ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రిటైర్డు ప్రధానోపాధ్యాయులు కళ్యాణం పాపారావు, విద్యా, సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## యూరియా వాడకం తగ్గించండి నానో యూరియా వాడండి - ఏ వో అమర శివ

రామభద్రపురం , సెప్టెంబర్,21 ప్రభాత వార్త

ఈ రోజు రొంపల్లి గ్రామంలో రైతు సేవకేంద్రం ద్వారా యూరియా పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ అబు రఫీ జాన్, మండల వ్యవసాయ అధికారి అమరా శివ పాల్గొన్నారు.. రైతులు అధికంగా ఎరువులు వాడకుండా నానో యూరియా వాడకం పై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. 500%ఎమ్రీ% నానో యూరియా ఒక ఎకరా పొలం సరిపోతుంది అని, 2వ దపా యూరియా కి బదులుగా నానో యూరియా వాడాలని తెలిపారు... సర్పంచ్ భవిరెడ్డి శంకర రావు ,రైతు సేవా కేంద్ర సిబ్బంది టి గణపతి, పి రాము, టి శరత్, పి వెంకటరమణ పాల్గొన్నారు.

## వీధిలైట్లు వెలగక రెండు గ్రామాల ప్రజలు ఇక్కట్లు .. పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

వేపాడ, సెప్టెంబరు21, ప్రభాతవార్త



వీధిలైట్లు వెలగక నీలకంటరాజపురం, భర్తవానిపాలెం గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మండలంలోని ఈ రెండు గ్రామాల్లో గత వారం రోజుల నుండి రాత్రిపూట వీధిలైట్లు వెలగక రాకపోకలు జరపడానికి ఆయా గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు ప్రతిరోజు అడపాదడపా వర్షాలు పడుతున్నందున రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని దీంతో విష సర్పాలు కూడా రోడ్ల వెంబడి తిరుగుతుండడంతో చీకటిలో ఏ ప్రమాదం జరుగుతుందోనని తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఈ విషయంపై స్థానిక సర్పంచ్ గొటివాడ దేవిని వివరణ కోరగా వీధిలైట్లు విషయమై విద్యుత్ శాఖ ఏ ఈ ,లైన్ ఇన్స్పెక్టర్ ,లైన్ మెన్ లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తద్వారా గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సకాలంలో వీధిలైట్లకు సంబంధించి విద్యుత్తు లైన్ పునరుద్ధరించాలని సర్పంచ్ తో పాటు రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పోలమాంబ ఆలయంలో నేటి నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు

మక్కువ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



మక్కువ మండలం శంబర గ్రామంలో ఉన్న ప్రముఖ ఇలవేల్పు, ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి దేవాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆశ్వీయుజ శుక్ల పాడ్యమి సోమవారం నుండి వచ్చేనెల 02 తేదీ గురువారం వరకు శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగును. ఈ దసరా ఉత్సవములు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించడం జరుగును. అమ్మవారికి ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేక పూజలు విశేష హెూమములు నిర్వహించబడును. కావున భక్తులందరూ శరన్నవరాత్రి మహోత్సవంలలో ప్రతిరోజు పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆలయ కార్య నిర్వాహక అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటరమణకు రూ.16 వేలు వితరణ

గరివిడి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న గరివిడి కి చెందిన దొడ్డి వెంకటరమణకు పశ్చిమగోదావరి జిల్లా పద్మశాలి సంఘము యువజన విభాగం అధ్యక్షులు సప్పా మణికంఠ ఆకివీడు పద్మశాలి సంఘ సభ్యులు ద్వార సమకూర్చిన 15 వేల రూపాయలను, పద్మశాలి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మాడిమి దేవేంద్రనాద్ సమకూర్చిన వెయ్యి రూపాయలను మొత్తం 16 వేల రూపాయలు బాధితుడు వెంకటరమణకు ఆదివారం ఆయన ఇంటి వద్ద అందజేశారు. గరివిడి పద్మశాలి సంఘ సభ్యులు ద్వారా ఈ మొత్తాన్ని అందజేసి ఆయన తొందరగా అనారోగ్య పరిస్థితిలును%శీ%చి కొలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రతినిధులు కల్లూరి సీతారాం,వానపల్లి వీరబద్ర రావు,ఆర్జి అప్పలరాజు, కప్పుల లక్ష్మణరావు, గరివిడి పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శరవేగంగా ఆయిల్ బంక్ పునరుద్ధరణ ఏర్పాటు పనులు..

శృంగవరపుకోట,సెప్టెంబర్21,ప్రభాతవార్త



మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ గౌరీపురం గ్రామంలో ఇండియన్ ఆయిల్ బంక్ పునరుద్ధరణ ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయి.గతంలో కృష్ణ మహంతిపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో 20ఏళ్ళకు లీజు ఒప్పందం కుదుర్చుకుని ఆయిల్ బంక్(డీజిల్)ను ఏర్పాటు చేశారు.అయితే ఏకారణం చేతో గానీ గత మూడేళ్ళగా బంక్ ద్వారా జరుగుతున్న సేవలు పూర్తిగా నిలిపోయాయి.మళ్లి ఇండియన్ ఆయిల్ సంస్థ బంక్ ను యధావిధిగా కొనసాగించేందుకు ముందుకు వచ్చింది.ఈసారి డీజిల్ తోపాటు పెట్రోల్ ను కూడా సరఫరా చేయనున్నట్లు తెలుస్తుంది.ప్రస్తుతం పీఏసీఎస్ చైర్మన్ మేడపురెడ్డి శ్రీను పర్యవేక్షణలో బంక్ ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.వచ్చేనెల ఆయిల్ బంక్ పునప్రారంభం జరగనున్నట్లు సమాచారం.

## జిందాల్ కంపెనీని తెరిపించాలి...

కొత్తవలస, సెప్టెంబర్21,ప్రభాతవార్త



జిందాల్ కంపెనీని వెంటేన్ తెరేవాలి అని టి ఎన్ టు యు సి గౌరవ అధ్యక్షులు లెంక శ్రీను తెలీపారు. అదివారం జిందాల్ కంపెనీ యెదురుగా కార్మికులుతో కలిసి మీటింగ్ ఏర్పటు చేసారు.ఈ సందర్భంగా ఆయే మాట్లాడుతు..కంపెనీ మూత ఏయ్ 6 నెలలు పూర్తి అయిన కంపెనీ యేజేమాన్యం లో స్పందన లెదు అని తెలిపారు..ఈ నెల 26 న విశాఖపట్నంలో మీటింగ్ యున్నది అని..అందులో తేలని యెడ్ల కార్యచేరనాతో ముందుకు వెలుతమిని అయ్యేనా తీర్మేనం చేసేరు.కంపెనీ నీ వెంటేనే తెరవాలి .. కార్మికులకు లే ఆఫ్ ఇవ్వాలి అని..లేని యెడెలా 40 లక్షలు, పరిహారం ఇవ్వాలిని, కార్మికుని సంతకాలు తో వినతి పత్రం నెల 26 న విశాఖపట్నం లో %ఖ% సి ఎల్మీటింగ్ లో సబ్మిట్ చెస్తే అని టెలిపార్.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొబ్బర్ అప్పారావు, సలాది భీమయ్య, పిల్లా సీతారాం సన్యాసి, దేముడుబాబు, రమణ, రామలక్ష్మి,తడితరులు పాల్గోనిరి...

## జ్యోతి బా స్కూల్ లో పేరెంట్ టీచర్ సమావేశం

లక్క వరపు కోట, సెప్టెంబర్21,ప్రభాతవార్త



మండలం లోని జమ్మదేవి పేట గ్రామ కేంద్రం గా పని చేస్తున్న మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలలో దసరా సెలవల సందర్భంగా ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ అలాగే తల్లి దండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాలలో 4వ నెలలో జరిగిన ప్రగతిని విద్యార్థులు చదివి వినిపించడం జరిగింది విద్యార్థినిలు ఎలా చదువు తున్నది సెలవులలో ఏ విదంగా ఇంటి వద్ద చదువుకోవాలి ఈ విషయంలో తల్లి దండ్రుల పాత్ర పై ప్రిన్సిపాల్ ఇతర ఉపాధ్యాయినిలు వివరించారు ఈ సందర్భంగా తల్లి దండ్రులు నుంచి సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు.

## ఎరువుల సరఫరా పై నిర్లక్ష్యం తగదు..జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

మెరకముడిదాం, సెప్టెంబర్21,ప్రభాతవార్త




యూరియ రైతులకు సరఫరా చేయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పై జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మండిపడ్డారు. ఆదివారం మండల సమావేశ భవనంలో మండల అధ్యక్షురాలు తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా రైతులు పంట సమయములో యూరియా కోసం నానా అగచాట్లు పడుతున్నారని, అసలు రైతు లేదు యూరియా కోసం ఇబ్బందులు పడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు యూరియా సరఫరా పట్ల గగ్గోలు పెట్టారు. దీనికి స్పందించిన అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రావణ తేజ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారము యూరియా రైతులుకు అందించడం జరిగిందని, రైతుల వన్ బి ప్రాప్తికి అందించామని అన్నారు. రైతులకు సరిపడే యూరియా అందిస్తే, ఈరోజు సమావేశంలో రైతులు ఎందుకు ఆ సమస్యను లేవనెత్తుతారని, సమస్యను తప్పిపుచ్చే ప్రయత్నం చేయొద్దని వ్యవసాయ అధికారిని మందలించారు. అదేవిధంగా ఇప్పటికీ రీసర్వే గ్రామాల్లో 1బి రావట్లేదు అని సభ్యులు సభలో లేవనెత్తారు . ఉపాధి హామీ పథకంలో సిసి రోడ్లు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, తక్షణమే విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో అన్ని శాఖల సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో సుదర్శన్ పట్నాయక్, మండల రెవెన్యూ తాహ సిల్దార్ ఆకుల సులోచన రాణి, అన్ని శాఖల అధికారులు, మండల అధ్యక్షురాలుతాడ్డి కృష్ణవేణి, మండల ఉపాధ్యక్షులు తలచు ట్ల. హరిబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

## గురజాడ సేవలు చిరస్మరణీయం..డాక్టర్ వరలక్ష్మి..

శృంగవరపుకోట,సెప్టెంబర్21,ప్రభాతవార్త..



రచనలు ద్వారా వాడుక బాష వ్యాప్తికి సమాజ సంస్కరణకు ప్రముఖ కవి పితామహుడు గురజాడ అప్పారావు విశేష సేవలు అందించారని డీవీఎల్ అధినేత,డాక్టర్ వరలక్ష్మి తెలిపారు.ఆదివారం గురజాడ జయంతి సందర్భంగా ఎస్.కోట గ్రంధాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ముందుగా ఏర్పాటు చేసిన గురజాడ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకుడు దొడ్డి సూర్యారావు,గ్రంధాలయ శాఖాధికారి డి.శ్రీధర్,పాఠకులు పాల్గొన్నారు.

## ముంజేరు డ్రైనేజ్‌పై మండల సమావేశంలో ఎమ్మెల్యే-సర్పంచ్ వాగ్వాదం

భోగాపురం,సెప్టెంబర్21,ప్రభాతవార్త..




భోగాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముంజేరు గ్రామ డ్రైనేజ్ సమస్య మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. ఆదివారం మండల పరిషత్ అధికారి కే.గాయత్రి ఆధ్వర్యంలో, మండల పరిషత్ అధ్యక్షురాలు ఉప్పాడ అనూషా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణ రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. సభలో రైతులు యూరియా కొరత, విద్యుత్ అంతరాయాలు, ఎయిర్‌పోర్టు వరదనీటితో గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ క్రమంలో ముంజేరు గ్రామ డ్రైనేజ్ నీరు రోడ్డుపై ప్రవహిస్తున్న సమస్యను సర్పంచ్ పూడి నూకరాజు మరోసారి ప్రస్తావిస్తూ ఇప్పటికీ పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే లోకం మాధవి మాట్లాడుతూ, "పంచాయతీ తీర్మానం చేస్తేనే సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులు తెప్పిస్తాను" అని సూచించారు. దీనికి ప్రతిస్పందించిన సర్పంచ్ నూకరాజు, "ముంజేరు పంచాయతీకి మీరే 24 లక్షల పన్ను బకాయిగా చెల్లించాలి. ముందుగా ఆ బకాయి చెల్లిస్తేనే నేను తీర్మానం చేయిస్తాను" అని స్పష్టం చేశారు. దీనితో ఎమ్మెల్యే "ముందుగా తీర్మానం చేయండి, తర్వాత పన్ను చెల్లిస్తాను" అంటూ ఆగ్రహంగా స్పందించి సమావేశం మధ్యలోనే వెళ్లిపోవడంతో సభలో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఆ తర్వాత సమావేశం సజావుగా కొనసాగి ఇతర సాధారణ అంశాలపై చర్చ జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.రవణమ్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

రణస్థలం, సెప్టెంబర్ 21ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిసాము.. చదువులమ్మ చెట్టు నీడలో అంటూ జే ఆర్ పురం జిల్లా పరిషత్ హైస్కూల్లో 1999-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒకేచోటకు చేరుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సభలో కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని నిక్‌నేమ్‌లతో పిలుచుకున్నారు. తీపి జ్ఞాపకలను గుర్తు చేసుకొంటూ యోగక్షేమాల గురించి వివరించుకున్నారు. 25 సంవత్సరాల క్రితం విద్యార్థులకు చదువు చెప్పిన అప్పటి గురువులను దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు శృతి ఎంపిక

కవిటి సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)



మండలం చిన్న మెలియపుట్టుగకు చెందిన మొగిలిపురి బాలకృష్ణ కుమార్తె మొగిలిపురి శృతి చీరాలలో జరిగిన రాష్ట్ర సౌత్‌జోన్ అథ్లెటిక్స్‌లో శ్రీకాకుళం జిల్లా తరపున ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని కవిటి మండల శ్రీ చింతామణి సొండి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శృతిని ఆదివారం ఘనంగా సత్కరించారు. జ్ఞాపిక, ప్రశంస పత్రం అందజేసిన ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పాండవ రామారావు, ఉపాధ్యక్షుడు మొగిలిపురి నాగేశ్వరరావు, సభ్యులు పి.శేఖర్, ఎం.రామకృష్ణ, ఎం.డిల్లేశ్వరరావు, కె.ప్రశాంత్, మహేష్, సుధా తదితరులు పాల్గొన్నారు.

## ఈది బిల్లికి ఘన సత్కారం'

బొబ్బిలి, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)



మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిని ఎంతో అంకిత భావంతో విదులు నిర్వహించిన ఈది బిల్లి గణపతిరావు మాస్టారుని ముగడ, భీమవరం ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు తో అభినం దంచారు. ఇటీవల కాలంలో నే ఆయన జిల్లాలో గుర్తుంపు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ముగడ, భీమవరం ఉపాధ్యాయిలతో పాటు ఆయా సంఘాల ప్రతినిధిలతో పాటు జోగినాయుడు, పోలినాయిడు, మరియు నాని ముస్టారు తదితరులు పాల్గొన్నారు.

## సృష్టికి ప్రధాన కర్తగా విశ్వకర్మ.. జిల్లా అధ్యక్షులు

చీపురుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాత వార్త



ప్రపంచ సృష్టికే ప్రధాన మూల కారణంగా విశ్వకర్మ నిలిచారని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కే ఆచారి అన్నారు. చీపురుపల్లి పట్టణంలో హడ్కో కాలనీలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో ఆదివారం నాడు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వకర్మ ప్రపంచ సృష్టికి మూల కారణంగా నిలిచారని తెలిపారు. ఋగ్వేదం యజుర్వేదం లలో విశ్వకర్మ సృష్టికర్తగా నిలిచారన్నారు. అధర్వణ వేదం ఆహార ప్రధాన దాతగా విశ్వకర్మ అభినందించబడ్డారన్నారు. విశ్వాసానికి, దైవిక వాస్తు శిల్పిగా ,కళాత్మక నైపుణ్యం, సృజనాత్మకతలో ప్రతిరూపంగా విశ్వకర్మ ని భావిస్తారు అన్నారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి అప్పారావు, విజయనగరం పట్టణ నాయకులు ఏడాకుల గోవిందరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ సత్యనారాయణ జిల్లా యోజన విభాగం అధ్యక్షులు లోచర్ల రామకృష్ణ స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పట్నం ఈశ్వరరావు సర్వసిద్ధి భాస్కరరావు లంకలపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడితేనే ఫలితం దక్కుతుంది... మాజీ ఎంపీ బెల్లాన

చీపురుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవడం వలన ఉన్నత ఫలితాలను సాధించగలరని విజయనగరం మాజీ పార్లమెంటు సభ్యులు వైఎసీ నాయకులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం నాడు తన నివాసంలో 2025 డి ఎస్ సి లో ఉద్యోగానికి అర్హత సాధించిన చీపురుపల్లి వాసి పెద్దింటి ధనుంజయ ని ఆయన అభినందించారు. చీపురుపల్లి పంచాయతీ డైలీ మార్కెట్ వీధి పెద్దింటి ధను%శీ%జయ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విడిగా ఉద్యోగానికి అర్హత సాధించాడు ఈ సందర్భంగా ఆయన ధనంజయను అభినందిస్తూ మాట్లాడారు. జిల్లా లో 58 వ ర్యాంకు ను సాధించడం అభినందనీయమన్నారు. ధనుంజయ తల్లి చీపురుపల్లి పంచాయతీ లో ఒప్పంద పారిశుద్ధ్య కార్మికురాలు గా పని పనిచేస్తూ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించారన్నారు. ప్రతి ఒక్క యువకుడు తల్లిదండ్రుల కష్టాలకు తగిన ప్రతిఫలం వారు సాధించిన విజయాల పట్ల ఉంటుందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు

## గురజాడ గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి..

చీపురుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



గురుజాడ అప్పారావు లాంటి మహోన్నత వ్యక్తుల గొప్పతనాన్ని ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు వెంకటేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆదివారం గుర జాడ అప్పారావు జయంతి సందర్భంగా చీపురుపల్లి గరివిడి పట్టణంలోని పలు పాఠశాల పర్యటించి విద్యార్థులతో చర్చించి గురజాడ గొప్పతనాలను విద్యార్థులకు తెలియజేశారు. ఉన్నతమైన వ్యక్తుల జీవిత కథలను తెలుసుకోవడం వల్ల విద్యార్థులు భవిష్యత్తులో మంచి శిఖరాలను అధిరోహించగలరని ఆయన వివరించారు.

## విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించిన మంత్రి కొండపల్లి...

శృంగవరపుకోట,సెప్టెంబర్21,ప్రభాతవార్త...



మండల పరిధిలోని తాటిపూడి గ్రామ సమీపంలో జాతీయబ రహదారి పక్కన ఏర్పాటు చేయనున్న గొర్రిపాటి బుచ్చప్పారావు విగ్రహ ప్రతిష్ట నిర్మాణ పనులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు.అనంతరం విగ్రహ ఏర్పాటు నిర్మాణ పనులపై ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాటిపూడి జలాశయం నిర్మాణానికి నాంది పలికిన బుచ్చప్పారావు పేరును ప్రభుత్వం మళ్లి పునరుద్దించిందన్నారు.అందువలన వచ్చేనెల అక్టోబర్13న ఆయన జన్మదిన సందర్భంగా జ్ఞాపకార్థం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని మంత్రి తెలిపారు.బుచ్చప్పారావు విగ్రహం ఏర్పాటుకు కేవలం జలాశయం ఆయకట్టు రైతులు స్వచ్ఛంద విరాళాలుతో సుమారు 6.50లక్షల రూపాయలతో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారని తెలుస్తుంది.ఈకార్యక్రమంలో తాటిపూడి ఆయకట్టు నీటి సంఘం చైర్మన్ కల్లెంపూడి జగన్నాథం,టీడీపీ నాయకులు,ఇరిగేషన్ అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టార్గెట్ బాల్ పోటీల్లో డీవీఎల్ విద్యార్థులు ప్రతిభ..

శృంగవరపుకోట,సెప్టెంబర్21,ప్రభాతవార్త



విశాఖలో ఈనెల 12న జరిగిన టార్గెట్ బాల్ పోటీల్లో మండలంలోని భవానీ నగర్ డీవీఎల్ విద్యార్థులు మంచి ప్రతిభను చాటారు. విశాఖపట్నం తరుపున పాల్గొన్న సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఎం.షారోన్ ఫైనీ,బి. అనురాధ తృతీయ స్థానాన్ని అలాగే సబ్ జూనియర్ బాలుర విభాగంలో డి.హర్ష వర్ధన్, కె.దేవి ప్రసాద్ ద్వితీయ స్థానాన్ని గెలుచుకున్నారు. పోటీల్లో విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చిన పీడీ జి.రాముకు అలాగే మంచి ప్రతిభను చాటిన విద్యార్థులకు స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మి,డైరెక్టర్ కె.రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ వై.జానకీ దేవి పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

22-09pg10exH.qxdo/p:22-09pg10exH.qxd 1/1/02 6:52 AM Page 1



# ఆసియా కప్‌లో శ్రీలంక ఆట క్లోజ్

## ఒక్క మ్యాచ్ ఓడినా ఔట్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 సూపర్ ఫోర్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ శ్రీలంకను నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో, బంగ్లాదేశ్ సూపర్ ఫోర్ గెలిచిన తొలి జట్టుగా అవతరించింది. సూపర్ ఫోర్ కోసం జరిగే మ్యాచ్‌లో ఓడిన ఏ జట్టు అయినా టోర్నమెంట్ నుండి నిష్క్రమించే ప్రమాదం ఉంది. ఒకప్పుడు టైటిల్‌కు పోటీదారుగా పరిగణించబడిన శ్రీలంక ఇప్పుడు ఈ ముప్పును ఎదుర్కొంటోంది. ఇప్పటికే శ్రీలంక జట్టు క్లిష్టపరిస్థితుల్లో చిక్కుకుపోయింది. 169 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన శ్రీలంక జట్టు గడువుకు ఒక బంతి ముందే మ్యాచ్‌ను కోల్పోయింది. ఈ ఓటమి వారిని టోర్నమెంట్ నుండి నిష్క్రమించే ప్రమాదంలో పడేసింది. శ్రీలంకతో పాటు, సూపర్ 4లో మరో మూడు జట్లు ఉన్నాయి. అంటే ప్రతి ఓటమితో, ఎలిమినేషన్ ముప్పు జట్లపై కొనసాగుతుంది. ముఖ్యంగా శ్రీలంక జట్టుకు మిగిలిన మ్యాచ్‌లు టీమిండియా మరియు పాకిస్తాన్ వంటి బలమైన జట్లతో గట్టి పోటీ ఉండటంతో సూపర్ ఫోర్‌కు గట్టెక్కే పరిస్థితి కనిపించడం లేదు. ఈ రెంటిలో ఒక్క మ్యాచ్‌లో ఓడినా శ్రీలంక ఈ టోర్నమెంట్ నుండి వైదొలగాల్సి వస్తుంది. ఇక బంగ్లాదేశ్‌తో ఓటమి పాలైన శ్రీలంక జట్టు ఈ నెల 23న పాకిస్థాన్‌తో తలపడనుంది. పాకిస్తాన్ ప్రదర్శనతో ఈ మ్యాచ్ హోరాహోరీగా ఉంటుందని భావిస్తున్నారు.



మరోపక్క,శ్రీలంక ఈ నెల 26న శుక్రవారం భారత్‌తో తలపడనుంది. శ్రీలంక జట్టు టీమ్ ఇండియా కంటే చాలా బలహీనంగా ఉంది. ఇది లంకేయులకు మరింత సవాలుగా మారింది. కాగా శ్రీలంకతో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌చేసిన శ్రీలంక168 పరుగులు చేసింది. శ్రీలంక తరఫున దాసున్ షనక 64 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత సైఫ్ హసన్ 61, తౌహిద్ హ్రిడోయ్ 58 పరుగులు చేశారు. బంగ్లాదేశ్ చివరి ఓవర్‌లో ఒక బంతి మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఈ పరిస్థితుల్లో శ్రీలంక సూపర్ ఫోర్‌లో ఎంత వరకూ స్థానం దక్కించుకుంటుందనేది అనుమానమే.

## ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్..

# ముగిసిన భారత్ గ్రీకో-రోమన్ ఆశలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత గ్రీకో-రోమన్ రెజ్లింగ్ జట్టు నిరాశపరిచింది. ముగ్గురు పురుష రెజ్లర్లు ముందుగానే నిష్క్రమించి, రిపీషేజ్‌కు అవకాశం లేకుండా పోయారు. ఆదివారం జరిగిన 63 కిలోల విభాగంలో, సన్నీ కుమార్ అర్హత రౌండ్‌లో 1-3 తేడాతో ఇరాన్‌కు చెందిన అరెఫ్ హోస్సేన్‌ఖౌన్ మొహమ్మది చేతిలో ఓడిపోయాడు. సెమీఫైనల్‌కు ముందే అరెఫ్ హోస్సేన్‌ఖౌన్ మొహమ్మది నిష్క్రమించాడు. దీనితో కుమార్‌కు రిపీషేజ్ అవకాశం లేకుండా పోయింది. అలాగే 67 కిలోల కేటగిరీ రౌండ్ ఆఫ్ 32లో, అనిల్ ఖతార్‌కు చెందిన గాగిక్ ఎంస్నజోయన్ చేతిలో 0-7 తేడాతో ఓడిపోయి అతను కూడా ముందుకు సాగలేకపోయాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో



కరణ్ కాంబోజ్ (87 కిలోలు) అమెరికన్ పేటన్ జాకబ్సన్ చేతిలో 0-8 తేడాతో పరాజయం చెందాడు. జాకబ్సన్ ఫైనల్స్‌కు చేరుకోకపోవడంతో, కాంబోజ్‌కు రెండవ అవకాశం పోయింది. ఇక 97 కిలోల విభాగంలో, నితేష్ రెపిచేజ్ రౌండ్‌లో పోరాడాడు కానీ జార్జియాకు చెందిన జార్జి మెలియా చేతిలో 4-5 తేడాతో ఓడిపోయి ప్రచారాన్ని ముగించాడు. అంతకుముందు, సూరజ్ వశిష్ట్ (60 కిలోలు) క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడం ద్వారా ఆశాజనకంగా ఉన్నా కానీ భారత్‌కు చెందిన మిగిలిన పురుష రెజ్లర్లు వారి మ్యాచ్‌లను సద్వినియోగం చేసుకోలేకపోయారు. దీంతో ఈ ఏడాది ఛాంపియన్‌షిప్‌లో 53 కిలోల విభాగంలో దేశానికి ఏకైక కాంస్య పతకాన్ని అందించిన మహిళగా ఆంటిమ్ పంఘల్ నిలిచింది.




## స్పీడ్ స్కేట్ ఛాంపియన్‌షిప్‌లో

# ప్రపంచ ఛాంపియన్‌గా వెల్‌కుమార్

**న్యూఢిల్లీ:** ప్రపంచ స్పీడ్ స్కేట్ ఛాంపియన్‌షిప్ పురుషుల మారథాన్ స్పీడ్ స్కేటింగ్ ప్రపంచ ఛాంపియన్‌గా ఆనంద్ వెల్‌కుమార్ నిలిచాడు. పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన కొద్ది రోజులకే, భారత్‌కు చెందిన ఆనంద్ వెల్‌కుమార్ ఆదివారం 2025 ప్రపంచ స్పీడ్ స్కేట్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 42 కి.మీ మారథాన్ టైటిల్‌ను గెలుచుకుని తన రెండవ బంగారు పతకాన్ని సాధించాడు. రోడ్ ఈవెంట్‌లో అత్యధిక సమయం పాటు జంక్‌ను అధిగమించిన ఆనంద్ మారథాన్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచేందుకు తన కుడి కాలును ముగింపు రేఖకు అడ్డంగా పెట్టి విజయం సాధించాడు. తమిళనాడుకు చెందిన ఈ యువకుడు గత వారం 500 మీటర్లు+డి స్ప్రింట్‌లో కాంస్య పతకాన్ని సాధించడం ద్వారా ప్రపంచ స్పీడ్ స్కేట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలి పతకాన్ని గెలుచుకున్నాడు. ఆ తర్వాత ఆనంద్ పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్‌లో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు, పురుషుల మారథాన్ టైటిల్‌ను గెలుచుకునే ముందు స్కేటింగ్‌లో భారతదేశపు మొట్టమొదటి ప్రపంచ ఛాంపియన్‌గా గుర్తింపు పొందాడు.

# బిల్లీ జీన్ కింగ్ కప్‌లో ఫైనల్స్‌కు పెగులా, నవారో

**న్యూఢిల్లీ:** గ్రేట్ బ్రిటన్‌పై జెస్సికా పెగులా, ఎమ్మా నవారో సాధించిన పునరాగమన విజయాలు, 2018 తర్వాత షెన్‌జెన్‌లో జరిగిన బిల్లీ జీన్ కింగ్ కప్ ఫైనల్‌కు అమెరికాను పంపాయి. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో నవారో 3-6, 6-4, 6-3 తేడాతో సోనాయ్ కార్తాల్‌పై గట్టి పోటీతో ప్రారంభం కాగా, పెగులా కేటీ బౌల్టర్‌పై 3-6, 6-4, 6-2 తేడాతో విజయం సాధించి అమెరికన్లకు టైను ఖరారు చేసింది. ఈ విజయంతో యుఎస్ఎ రికార్డు స్థాయిలో 31వ సారి తీరిరీ కప్ ఫైనల్‌కు చేరుకుంది. ఏడో ర్యాంక్‌లో ఉన్న పెగులా, 18వ ర్యాంక్‌లో ఉన్న నవారో వారి వారి సింగిల్స్ మ్యాచ్‌లలో భారీ ఫేవరెట్‌లుగా పరిగణించబడ్డారు. ఇక ప్రపంచ ర్యాంక్‌లో 55వ స్థానంలో ఉన్న బౌల్టర్, బిజెకె కప్ సింగిల్స్ మ్యాచ్‌లలో 146 విజయ, ఓటముల రికార్డును, మరియు పెగులాపై 10 హెడ్‌టుహెడ్ రికార్డును కలిగి ఉంది. 29 ఏళ్ల బ్రిటన్ అద్భుతమైన ఆరంభాన్ని ప్రారంభించి పెగులాపై రెండుసార్లు 36 నిమిషాల్లో ఒక సెట్ ఆధిక్యాన్ని సంపాదించింది. ఈ జంట సెకనులో బ్రేక్‌లు ఇచ్చిపుచ్చుకున్నారు, తర్వాత పెగులా మరో ఆధిక్యాన్ని సాధించి మ్యాచ్‌ను సమం చేసింది. బౌల్టర్ దోషాల సంఖ్య పెరగడంతో, పెగులా 5-2తో ఆధిక్యంలోకి వెళ్లి సెమీఫైనల్‌ను నిర్ణయాత్మకంగా మార్చుకుని కేవలం రెండు గంటల్లోనే ముగించింది. మొదటి సెట్‌లో ఐదు సర్వ్ బ్రేక్‌లు వచ్చినా 37 నిమిషాల్లోనే ఒక సెట్ ఆధిక్యాన్ని సాధించడంతో కార్తాల్ తన ప్రయోజనాన్ని పదిలం చేసుకోగలిగింది.



# లావర్ కప్‌లో అల్కరాజ్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** లావర్ కప్ 2025లో అల్కరాజ్ సంచలన ఓటమి చెందాడు. ప్రపంచంలో ఐదవ ర్యాంక్‌లో ఉన్న ఫ్రిట్జ్, ఈ సంవత్సరం వింబుల్డన్‌లో జరిగిన సెమీఫైనల్స్‌తో సహా మునుపటి మూడు పరాజయాల తర్వాత స్పానిష్ సూపర్ స్టార్‌పై ఆదివారం తన తొలి విజయాన్ని సాధించాడు. లావర్ కప్‌లో నాలుగు మ్యాచ్‌లను క్లీన్ స్వీప్ చేయడంతో, అమెరికన్ టేలర్ ఫ్రిట్జ్ 6-3, 6-2 తేడాతో ప్రపంచ నంబర్ వన్ కార్లోస్ అల్కరాజ్‌ను ఓడించి ప్రపంచ టెన్నిస్ ఈవెంట్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. మొదటి సెట్‌లో ఒకసారి, రెండవ సెట్‌లో రెండుసార్లు అల్కరాజ్‌ను బ్రేక్ చేసి, అతను ఎదుర్కొన్న రెండు బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నాడు. ఇక ఆస్ట్రేలియన్ అలెక్స్ డి మినార్, అర్జెంటీనాకు చెందిన ఫ్రాన్సిస్కో సెరుండోలో సింగిల్స్ విజయాలను జోడించారు. అలాగే డి మినార్ అలెక్స్ మిచెల్సెన్‌తో జతకట్టి డబుల్స్‌ను గెలుచుకున్నాడు, కెప్టెన్ ఆండ్రీ అగస్సీ జట్టు టీమ్ యూరప్‌పై 9-3 ఆధిక్యాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో రెండు పాయింట్ల విలువైన విజయాలతో, టీమ్ వరల్డ్ ఆస్ట్రేలియన్ డి మినౌర్ 6-1, 6-4 తేడాతో ప్రపంచ మూడో నంబర్ జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై విజయం సాధించడంతో సమం చేసింది. ఆ తర్వాత అర్జెంటీనాకు చెందిన సెరుండోలో డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రూన్‌ను 6-3, 7-6(5)తో ఓడించాడు.



## చైనా మాస్టర్స్‌లో సాత్విక్-చిరాగ్ ఓటమి

**న్యూఢిల్లీ:** 2025 చైనా మాస్టర్స్‌లో భారత పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ ఈ సీజన్‌లో రెండోసారి ఓటమి చెంది రన్నరప్‌తో సరిపెట్టారు. ఆదివారం షెన్‌జెన్ అరీనాలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ 7వ ర్యాంక్‌లో ఉన్న సాత్విక్-చిరాగ్ ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, టాప్‌సీడ్ కొరియా జంట కిమ్ వాన్ హో-సియో సుంగ్ జే చేతిలో 45 నిమిషాల్లో 19-21, 15-21 తేడాతో ఓడిపోయింది. తొలి గేమ్‌లో భారత జట్టు బలంగా ఆడటంతో 14-7తో ఆధిక్యంలో ఉంది. ఆ తర్వాత కొరియన్లు వరుసగా ఐదు పాయింట్లు గెలుచుకుని స్కోరును 15తో సమం చేశారు. సాత్విక్-చిరాగ్ జంట కీలక సమయాల్లో నిలదొక్కుకోవడానికి ఇబ్బంది పడింది. రెండవ గేమ్‌లో, భారత జట్టు 8-6తో ఆధిక్యంలో బలంగా ఆడింది. కానీ కొరియన్లు స్థిరంగా ఉండి త్వరగా వారిపై నియంత్రణ సాధించి స్థిరమైన ఆటతో మ్యాచ్‌ను ముగించగలిగారు. భారత జంట సాత్విక్-చిరాగ్ ఇప్పుడు 16 నెలలుగా టైటిల్ లేకుండా ఉన్నారు. వారి చివరి టైటిల్ మే 2024లో థాయిలాండ్ ఓపెన్‌లో వచ్చింది.






# ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.7945 కోట్లు వెనక్కి!

**న్యూఢిల్లీ,** సెప్టెంబరు 21: విదేశీ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీ మార్కెట్లనుంచి సెప్టెంబరులో 7945కోట్ల నిధులు విత్‌డ్రాచేసారు. అమెరికా సుంకాలతోపాటు భౌగోళిక ఉద్రిక్తతలు కూడా ఇందుకు కొత్తకారణం అయ్యాయి. ఆగస్టులో 34,990 కోట్లు, జులైలో 17,700 కోట్లు కూడా ఇలాగే విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేయడం గమనార్హం. 2025లో ఇప్పటివరకూ ఎఫ్‌పిఐలు 1.38 లక్షలకోట్ల రూపాయల నిధులు విత్‌డ్రా అయ్యాయని దీనివల్లనే మార్కెట్లలలో అనిశ్చితిపెరిగిందని ట్రేడర్ల అంచనా. రానున్న స్థూల ఆర్థిక గణాంకాలు, అమెరికా,భారత్‌లనుంచి వచ్చేవే ఈవారంలోప్రభావితంచేస్తాయని అంచనా. రానున్న వారాల్లో ఎఫ్‌పిఐలు పెరగాలంటే అమెరికా వైఖరి ముందు పరిగణనలోనికి తీసుకుంటారు. అమెరికా ఫెడ్‌రిజర్వు 25 బేసిస్ పాయింట్లు కోత విధించడంతో విదేశీ ఇన్వెస్టర్లు భారత్ మార్కెట్లలో 900 కోట్లవరకూ పెట్టుబడులుపెట్టారు. అంతేకాకుండా ఫెడ్‌రిజర్వు 2025లో మరో రెండుసార్లు ఫండ్‌రేట్లు తగ్గించవచ్చున్న సంకేతాలివ్వడంతో ఇన్వెస్టర్లంతా ఈక్విటీలు, పసిడిమార్కెట్ల బాటపట్టారు. అయినా కూడా ఇన్వెస్టర్లు ఎక్కువగా సెప్టెంబరు విక్రేతలుగానే నిఇచారు. అలాగే డెట్‌మార్కెట్లలో పెట్టుబడులు 900 కోట్లవరకూ వచ్చాయి. సాధారణ పరిమితి 1100 కోట్లవరకూ ఉన్నది. స్వచ్ఛంద రిటెన్షన్‌రూటులోనే ఈ మొత్తం పెట్టుబడులు పెట్టుకోవచ్చు.

## పండుగ ఆఫర్లు, జిఎస్టీ మార్పులతో

# ధరలు తగ్గిన టివిలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** కొత్త జీఎస్టీ శ్లాబులు 22నుంచి అమలులోకి వస్తుండటంతో జిఎస్టీ తగ్గింపుప్రయోజనాలు కస్టమర్లకు కంపెనీలు బదలీచేస్తున్నాయి. టెలివిజన్ తయారీదారులు టివిలపై రూ.2500 నుంచి రూ.85వేలవరకూ కూడా తగ్గింపును ప్రకటించారు. కస్టమర్లకు పండగ సీజన్ ఆఫర్లతోపాటు జిఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు కూడా లభిస్తున్నాయి. 32 అంగుళాలపైబడిన టివిలపై జిఎస్టీ రేటు 28 నుంచి 18శాతంకు వచ్చింది.



స్క్రీన్‌సైజులు, ఫీచర్ల ఆధారంగా ధరలు తగ్గుతాయని ఉత్పత్తిసంస్థలు చెపుతున్నాయి. సోనీ, ఎల్జీ, పానాసోనిక్ వంటి అగ్రటివి బ్రాండ్లు 22నుంచి వచ్చే కొత్తధరల పరిధిలోనే విక్రయిసానతమని చెప్పాయి.సౌండ్ బార్లు, పార్టీ స్పీకర్ల అమ్మకాలు కూడా గణనీయంగాపెరుగుతాయని అంచనా. సోని టీవి 43నుంచి 98 అంగుళాలవరకూ ఉన్న బ్రావియా మోడళ్లు రూ.5వేలనుంచి రూ.71వేలవరకూ తగ్గుతోంది. 98 అంగుళాల టాప్ ఎండి రేటు రూ.9 లక్షలనుంచి రూ.8.29 లక్షలవరకూ తగ్గుతుంది. ఎల్జీ రేట్లు కూడా రూ.2,500నుంచి రూ.8500వరకూ తగ్గుతున్నాయి. ఇక పానాసోనిక్ టివిలు 43 అంగుళాల మోడళ్లపై రూ.3వేలనుంచి రూ.4700వరకూ ఉంది. 55 అంగుళాల మోడళ్లు ఏడువేలు తగ్గించింది. 65 అంగుళాలపై రూ.3.20 లక్షలవరకూ తగ్గింపుఉంది. 75 అంగుళాల టివిధర రూ.4 లక్షలనుంచి రూ.3.68 లక్షలవరకూ ఉన్నట్లు ప్రకటించాయి.

# మెట్రోనగరాల్లో 4% తగ్గిన హౌసింగ్‌సేల్స్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారత్‌లోని తొమ్మిదిప్రధాన నగరాల్లో జులై సెప్టెంబరు త్రైమాసికంలో ఇళ్ల అమ్మకాలు నాలుగు శాతం పడిపోయాయి. ఈ త్రైమాసికంలో 1,00,370యూనిట్లు మాత్రమే విక్రయించినట్లు డేటా చెపుతోంది. ఎన్ఎస్ఇ జాబితా అయిన రియల్ ఎస్టేట్ ప్రాప్ ఈక్విటీసంస్థచేసిన సర్వేలప్రకారం వరుసగా పదో త్రైమాసికంలో కూడా ఇళ్ల అమ్మకాలు తగ్గినట్లు తేలింది. కొత్తగా ప్రారంభించిన వెంచర్లుకూడా స్థిరంగా ఉన్నాయి. 92,229 యూనిట్లు ప్రారంభించినట్లు తేలింది. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 10శాతం క్షీణించాయి.మహారాష్ట్ర వెనకబడి ఉంటే, దక్షిణాది నగరాల్లో మాత్రం పెరుగుతున్నాయి. ముంబయి, నవీ ముంబ,ఇ థాణె, పూణె, నగరాల్లో ఆరునుంచి 28శాతం వరకూ పడిపోయాయి.

పూణెలో అత్యధిక మార్కెట్ ఉంటుంది. 17,762యూనిట్లు విక్రయించినా గత ఏడాదితోపోలిస్తే 16శాతం క్షీణించాయి. బెంగళూరులో అయితే 21శాతం పెరిగి 16,840 యూనిట్లువిక్రయిస్తే చెన్నైలో కూడా 16శాంపెరిగి 5406 యూనిట్లు విక్రయించారు. కోల్‌కత్తాలో 25శాతం పెరిగి 4732 యూనిట్లు విక్రయిస్తే ఢిల్లీ ఎన్సీఆర్ హైదరాబాద్ నగరాల్లోకూడా నాలుగుశాతంచొప్పున పెరిగాయి. తొమ్మిదినగరాల్లోను సగటున ఒకటిశాతం తక్కువకాకుండా క్షీణించాయి. ఢిల్లీ ఎన్సీఆర్‌ప్రాంతంలో అయితే 24శాతం క్షీణత ఉంది. థాణెలో 11శాతం క్షీణత నమోదుచేసింది. ఇక బెంగళూరు, హైదరాబాద్, ముంబయి నగరాల్లోమాత్రం స్వల్పంగా ఇళ్ల విక్రయాలుపెరిగాయి. కొత్త ప్రాజెక్టులు లాంచ్ అయినా కూడా డిమాండ్ మందగమనంతోనే ఉంది. బెంగళూరు మొత్తంప్రాజెక్టుల్లో ఐదో వంతు ప్రారంభం అయితే పదిశాతం క్షీణించింది. చెన్నై, నవీముంబయి, పూణె, కోల్‌కత్తాల్లో కొంతమేర పెరుగుదల ఉంది. హైదరాబాద్,ముంబయి, థాణె, ఢిల్లీ ఎన్సీఆర్‌లలో మాత్రం క్షీణించాయి. త్రైమాసికం వారీగాచూస్తే డిమాండ్‌కు తగినట్లు సరఫరా లేదు. పదిశాతం క్షీణత ఉంది. ప్రాప్ ఈక్విటీసంస్థ సిఇఒ సమీర్ జాసూజా మాట్లాడుతూ కొత్త ప్రాజెక్టులకంటే ధరలు ఎక్కువగా ఉన్నాయి. 2025లో నాలుగు లక్షలయూనిట్లు ప్రారంభం కావచ్చని, సుమారుగా 4.5 లక్షల యూనిట్లు విక్రయించవచ్చని చెపుతున్నా ఆస్థాయికి చేరలేదు. పండుగసీజన్‌లో కొంతమేర డిమాండ్ పెరగవచ్చని చెపుతున్నారు.

## అణువిద్యుత్ ప్రాజెక్టుల కోసం

# ఎన్టీపిసి 'యురేనియం'పై ఫోకస్




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారత్ ఇంధన దిగ్గజం ఎన్టీపీసి విదేశాల్లోని యురేనియం ఆస్తులు కొనుగోలుకు ఆసక్తిచూపిస్తోంది. భవిష్యత్తు అణు ఇంధన ప్రాజెక్టులకోసం యురేనియంను సేకరించుకోవాలని నిర్ణయించింది. 1975లోనే ఎన్టీపీసి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సంస్థగా వచ్చిన ఈ కంపెనీ కొత్త తరం ఇంధన ఉత్పత్తులకోసం ప్రాజెక్టులు అమలుచేస్తోంది. కంపెనీకి ప్రస్తుతం 83,026 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. వీటికి బొగ్గు, ద్రవరూపింధనం, హైడ్రో, సోలార్ వనరులు ఉన్నాయని ఎన్టీపీసీ వెల్లడించింది. శిలాజ ఇంధన ఆధారిత విద్యుత్ ఉత్పత్తికోసం కంపెనీ అణువిద్యుత్‌ప్రాజెక్టులను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేయాలనిచూస్తోంది. ఇందుకోసం యురేనియం ఆస్తులు కొనుగోలుచేసేందుకునిర్ణయించింది. ఇప్పటికే యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో ఒడంబడిక చేసుకున్నది. టెక్నో కమర్షియల్ సహకారంతో విదేశాల్లో నియురేనియం నిల్వలుకొనుగోలుకు యత్నిస్తోంది. ఎన్టీపీసి ఈ వనరులు సేకరించిన వెంటనే అణుశక్తి విద్యుత్ నిగమ్ అశ్విని ఏర్పాటుచేసి 2800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి శ్రీకారం చుడుతుంది. మహి బన్‌స్వారా న్యూక్లియర్‌ప్రాజెక్టును రాజస్థాన్‌లో నిరినమంచనున్నది. ఎన్‌పిసిఐఎల్‌తో జాయింట్ వెంచర్‌లో 51శాతం వాటా ఎన్‌పిసిఐఎల్, ఎన్టీపీసి 49శాతం వాటాలతో పనిచేస్తాయి. బిల్డ్ ఓన్‌ఆపరేట్ పద్ధతిలో భారత్‌లో అణు ఇంధన ప్రాజెక్టులు నిర్మించున్నాయి. ఎన్టీపీసి తన అనుబంధంగా ఉన్న ఎన్టీపీసీ పరమాణు ఊర్జానిగమ్ సంస్థ ద్వారా స్వతంత్ర ప్రాజెక్టులు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. అమెరికా కేంద్రంగా ఉన్న క్లీన్‌కోర్ థోరియమ్ ఎనర్జీ అనీల్‌బేస్డ్ ఇంధనం ఉత్పత్తికి భారత్‌కువస్తోంది. ప్రభుత్వానికి 100 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని 2047 నాటికిచేరుకోవాలని లక్ష్యంగా ఉంది. మార్చి నాటికి 475,212 మెగావాట్లు ఇంధన సామర్థ్యం ఏర్పాటుచేసుకుంది. అణువిద్యుత్‌లో 8180 మెగావాట్లుగా ఉన్నట్లు ఎన్టీపీసి వివరించింది.



# ఐదేళ్లలో 8800 కోట్లకు టర్నోవర్ వృద్ధి

## అర్బన్‌భారత్‌లో ఆన్‌లైన్ హోంసర్వీసెస్‌కు డిమాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారత్ ఆన్‌లైన్ హోంసర్వీసెస్ మార్కెట్ సమిష్టిగా 18 నుంచి 22శాతం వృద్ధిని సాధిస్తుందని, 2030 నాటికి 8800 కోట్లకు చేరుతుందని సర్వేల్లో తేలింది. క్విక్ కామర్స్ వృద్ధిచెందుతున్న తరుణంలో ఇన్‌స్టంట్‌హోం సర్వీసెస్ అనేది ప్రస్తుతం ఎక్కువగాప్రాచుర్యంలోకి వచ్చింది. ఇండియా డిజిటల్ ఆర్థికవ్యవస్థలో ప్రధాన వనరుగా మారుతోంది. అర్బన్ కన్స్యూమర్లు ఎక్కువగా ఆన్‌లైన్‌హోమ్ సేవలనే కోరుకుంటున్నట్లు కన్సల్టెంట్ సంస్థ రెడ్‌సీర్ వెల్లడించింది. భారత్‌లో ప్రస్తుతం హోం సర్వీసెస్ మార్కెట్ విలువలు రూ.5.1 నుంచి 5.21 లక్షలకోట్లుగా ఉందని అసంఘటిత రంగం ఇప్పటికీ ఈ రంగాన్ని డామినేట్‌చేస్తున్నట్లు అంచనా.కస్టమర్లు ఎక్కువగా సౌలభ్యం, నమ్మకం, విశ్వసనీయత, బాధ్యతాయుత వైఖరిపట్ల ఆకర్షితులవుతున్నట్లు తెలుస్తోంది. భారత్‌లోని ఎనిమిది ప్రధాన నగరాల్లో 85 నుంచి 90శాతం ఆన్‌లైన్ హోం సర్వీసెస్ వృద్ధిచెందాయి. కొవిడ్ వ్యాప్తి తర్వాత పట్టణీకరణ శరవేగంగా మార్పులు చెందుతోంది. దీనితోడు అర్బన్‌ప్రాంతాల వినియోగదారుల ఆలోచనా ధృక్పథం కూడా మారుతూ వస్తోంది. కాలనుగతంగా వస్తున్న వేగవంతమైన మార్పులవల్ల పట్టణాల్లో తమ అవసరాలకు ఎక్కువగా కుటుంబీకులు ఆన్‌లైన్ సేవలపైనే ఆధారపడుతున్నారు. క్షణాల్లో ముందుకురావడం అప్పటికప్పుడు పనులుపూర్తిచేసి సేవలకు రుసుం వసూలుచేసుకని వెళ్లడంజరుగుతోంది. తమకు పూర్తిస్థాయిలో అవసరాలు తీరుతుండటంతో ఆన్‌లైన్ హోంసర్వీసెస్‌కే ఎక్కువ డిమాండ్ లభిస్తున్నట్లు తేలింది. విశ్వసనీయత, బాధ్యాతా యుత వైఖరిపై రాజీలేని వైఖరివల్లనే ఆన్‌లైన్‌హోం సర్వీసులకు మెట్రోనగరాల్లో భారీ డిమాండ్ ఉందని రెడ్‌సీర్ పార్టనర్ రోహల్ అగర్వాల్ తెలిపారు.

## జిఎస్టీ సవరణలతో తగ్గుతున్న ఎసిల ధరలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** జీఎస్టీ హేతుబద్ధీకరణచేసి రెండు శ్లాబులుగా చేసిన నిర్ణయాలు 22వ తేదీనుంచి అమలులోకి వస్తుండటంతో ఎయిర్ కండిషనర్లు, డిష్ వాషర్లు కొనాలనుకునేవారికి పండగ రాయితీలతోపాటు జిఎస్టీ తగ్గింపుప్రయోజనమూ కలిసి రానుంది. ఎసీలమీద సగటున రూ.4500 వరకూ డిష్ వాషర్లపై రూ.8వేలవరకూ ధరలు తగ్గుతాయి. వోల్టాస్, డైకిన్, గోద్రెజ్ అప్లయెన్సెస్, పానసోనిక్, హైయర్ తదితరసంస్థలు కొత్తధరలను ప్రకటించాయికూడా. కొత్తధరలతోనే డీలర్లవద్ద బుక్‌చేసుకోవచ్చని చెపుతున్నాయి. ఎసీలతోపాటు ఇతర ఉపకరణాలపైనీ జీఎస్టీ తగ్గింపుతోకూడినధరలు అమలులోకి వస్తాయి. గోద్రెజ్ టవర్ ఎసిల ఎంఆర్‌పి రూ.8550నుంచి 12,450వరకూ తగ్గిస్తోంది. హైయర్‌కూడా కొన్ని రకాల మోడళ్లపై రూ.3905 తగ్గిస్తోంది. వోల్టాస్ ఫిక్స్‌డ్ విండోఎసి ఎంఆర్‌పిని రూ.42,990 నుంచి రూ.39,590గాచేసింది ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వన్‌టన్ 3స్టార్ ఎసి ధరలు రూ.2800 మేరకు తగ్గుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

Main tab page 7_Main tab page 7.qxd 9/22/2025 12:23 AM Page 1



# ఇంటి పట్టా అందజేసిన చింతకాయల విజయ్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**

ప్రజల వద్దకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ నర్సీపట్నం మున్సిపాలిటీ 3వ వార్డులో పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా కంటిపోము డేవిడ్ రాజు సమస్యను తెలుసుకొని, 24 గంటలు గడవకముందే ఆయనకు ఇంటి పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడుతూ "గత 70 సంవత్సరాలుగా తాటాకు ఇంట్లోనే నివసిస్తున్నాను అని తెలిపారు. తాను నర్సీపట్నం మున్సిపాలిటీ 3వ వార్డు ఎస్సీ కాలనీలోని నివాసం ఉండేవాడినని . అమ్మవారి పండుగల సందర్భంగా డప్పులు కొడుతూ, చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాను అని చెప్పారు. ఇప్పటివరకు తనకు ఎటువంటి ఇంటి పట్టా గాని, ఇల్లు గాని లభించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజల వద్దకే ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డులోకి వచ్చిన చింతకాయల విజయ్ నన్ను "రాజు" అని పిలిచి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. నేను 70 సంవత్సరాలుగా కమ్మల పాకలో నివసిస్తున్నాను, ఒక ఇంటి పట్టా కావాలని అడగ్గా 24 గంటలు గడవకముందే నా చేతిలో ఇంటి పట్టా ఇచ్చారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇది తన జీవితంలో మరచిపోలేని మేలుగా నిలుస్తుంది అని చెప్పారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబానికి తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అన్నారు. వారి కృతజ్ఞతలు జీవితాంతం గుర్తుంచుకుంటాను" అని భావోద్వేగానికి లోనయ్యారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

# ఏపీలో నాలుగు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు




## - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని

**విశాఖపట్నం, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**

ఏపిలో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మాట్లాడుతూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు.ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్..2025 అక్టోబర్ 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి అని తెలిపారు. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, ప్రచురించాలి అని చెప్పారు. నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి అన్నారు. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి అని పేర్కొన్నారు. డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేస్తామని డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. చివరకు అంటే 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రయత్నిస్తామని వివరించారు.

# మారండి..లేదంటే అరదండాలే..!

- రౌడీ షీటర్లకు పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలే
- సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**విశాఖ క్రైమ్ (ప్రభాతవార్త)**

రౌడీషీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. జోన్1 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డీసీపీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నార్త్ ఏసిపి అప్పలరాజు, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ద్వారక ఏసిపి నరసింహమూర్తి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. అలాగే జోన్ 2 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు హార్బర్ ఎసిపి కాళిదాసు, సౌత్ ఏసిపి శ్రీనివాసరావు, వెస్ట్ ఎసిపి పృధ్వి రాజు వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధిత పోలీస్ అధికారుల చేత రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహింప చేశారు..అలాగే టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో సీఐలు భాస్కరరావు,అప్పలనాయుడు ల ఆధ్వర్యంలో రెండు జోన్లలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా రౌడీ షీటర్లతో పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించే వారిపై గట్టి నిఘా ఉంటుందని హెచ్చరించారు.. సరైన నడవడికతో ఉండాలని ఎలాంటి ఆసాంఘీక కార్యకలాపాలు చేయుద్దని హెచ్చరించారు. నేరాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరిం పులకు సంబంధించి ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రౌడీషీటర్లంతా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండేలా ప్రతీ ఒక్కరూ ఆదివారం పోలీస్ స్టేషన్లో సంతకాలు చేసి వెళ్లాలని సూచించారు. జీవించడానికి సదరు వ్యక్తులంతా ఏయే వృత్తుల్లో ఉన్నారు అనే విషయాలను నమోదు చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు ఎటువంటి శాంతి భద్రతల సమస్య సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు. అలాగే, మంచి ప్రవర్తన చూపిస్తూ చట్టాన్ని గౌరవించే రౌడీషీటర్లకు ప్రోత్సాహం అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. అవసరమైతే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

# జాతీయ ఈ-గవరనెన్స్ సదస్సును విజయవంతం చేయండి




## - జాయింట్ సెక్రటరీ సరితా చౌహాన్, రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**

అధికారులంతా సమన్వయంతో పని చేసి 28వ జాతీయ ఈగవరన్నెన్స్ సదస్సును విజయవంతం చేయాలని జాయింట్ సెక్రటరీ సరితా చౌహాన్, రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. అశోక్ ఇతర అధికారులతో కలిసి వారిద్దరూ కలెక్టరేట్ మీటింగు హాలులో ఆదివారం ఉదయం సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం, మంగళవారం స్థానిక నోవాటెల్ హోటల్లో జరగనున్న సదస్సు నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై కేంద్ర, రాష్ట్ర, జిల్లా అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కార్యక్రమ నిర్వహణలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభంగా ఉండేందుకు గాను అధిక సంఖ్యలో కౌంటర్లు పెట్టాలని, ప్రత్యేక వెబ్ లింక్ ఓపెన్ చేసి ఆన్లైన్లో కూడా ప్రతి ఒక్కరూ రిజిస్టర్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కంట్రోల్ రూమ్ లో ఉండే వారు అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరేం అడిగినా సమాచారం ఇచ్చేలా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. లైజన్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎయిర్ పోర్టు, రైల్వే స్టేషన్ నుంచి వచ్చే అతిథులను ప్రధాన వేదికకు తీసుకురావాలని, వారికి కావాల్సిన సహాయ, సహకారాలు అందించాలని పేర్కొన్నారు. విశాఖలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈగవర్నెన్స్ జాతీయ సదస్సు విజయవంతానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కృషి చేయాలని, వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. సదస్సులో రాజకీయ, అధికార ప్రముఖులు భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు.

# ఆకర్షణీయంగా మహావిశాఖనగర సుందరీకరణ

## - పనులు వేగవంతం చేయండి: జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త)**

నగరంలో చేపడుతున్న సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ పరిధిలోని తాటి చెట్ల పాలెం నుండి రైల్వే ఫంక్షన్ హాల్ జంక్షన్ వరకు చేపడుతున్న సెంటర్ మీడియన్ సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న సెంటర్ మీడియన్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్ ను ఆదేశించారు. తాటిచెట్లపాలెం నుండి రైల్వే ఫంక్షన్ హాల్ వరకు సుమారు రూ.38 లక్షలు జీవీఎంసీ నిధులతో చేపడుతున్న సెంటర్ మీడియన్ సుందరీకరణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మార్గం గుండా ఎంతోమంది ప్రముఖులు వస్తారని తెలిపారు. సోమ, మంగళవారాల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడుతోపాటు రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖులు ఈ మార్గంలో 28వ జాతీయ ఈ గవర్నెన్స్ సదస్సు కు వస్తున్నందున రెండు రోజులు పాటు పనులు నిలుపుదల చేయాలన్నారు. తదుపరి బుధవారం నుండి పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ భరణి తదితరులు పాల్గొన్నారు.





# నేడు నగరానికి సీఎం చంద్రబాబు

## - ఈ గవర్నెన్సుపై జాతీయ సదస్సులో పాల్గొనున్న సీఎం




**విశాఖ, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**

నగరంలో 28వ జాతీయ ఈగవర్నెన్స్ సదస్సును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 22, 23 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును ఎలక్ట్రానిక్స్ , సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. "సివిల్ సర్వీస్ అండ్ డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్" థీమ్ తో ఈ ఏడాది సదస్సును నిర్వహిస్తున్నారు. వికసిత్ భారత్ లో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సైబర్ సెక్యూరిటీ, పౌర సేవలు, అగ్రిస్టాక్ వంటి అంశాలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఐటీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఈ సదస్సు కు హాజరై ప్రసంగించనున్నారు. విశాఖలోని నోవోటెల్ హోటల్ వేదిక గా జరుగునున్న ఈ సదస్సులో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా హాజరు కానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జాతీయ ఈగవర్నెన్స్ అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఈగవర్నెన్స్ లో ఉత్తమ ఆవిష్కరణలు, సముద్ర గర్భ కేబుల్స్, డేటా సెంటర్లు, గ్రామీణ స్థాయిలో ఈగవర్నెన్స్ ఆవిష్కరణలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈగవర్నెన్స్ కార్యక్రమాలు, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. ముగింపు కార్యక్రమంలో "విశాఖపట్నం డిక్లరేషన్ ఆన్ ఈగవర్నెన్స్ 2025 ను కూడా ఆవిష్కరించనున్నారు. మధ్యాహ్నం విశాఖ నుంచి అమరావతి చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు శాసన సభలో సమావేశాల్లో పాల్గొనున్నారు. శాసన సభలో వ్యవసాయ రంగంపై లఘు చర్చలో పాల్గొని ప్రసంగించనున్నారు. శాసన సభ ముగిసిన అనంతరం విజయవాడ లోని వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు.

# విశాఖ నగర పోలీసులకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు

## - రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రంనకు దక్కిన అరుదైన గౌరవం




**విశాఖ క్రైమ్, (ప్రభాతవార్త)**

నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చి చొరవ తో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం విశేషమైన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు దక్కింది. ఈనెల 20వ తేదీన ఢిల్లీ లో జరిగిన 102 వ స్కోచ్ అవార్డుల ప్రధానోత్సవములో సదరు అవార్డును విశాఖ నగర పోలీసులు అందుకున్నారు.. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్ అసిస్టెంటెన్స్ సెంటర్ విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆఫీస్ ప్రాంగణంలో గత ఏడాది డిసెంబర్ 8వ తేదీన ప్రారంభించారు.గుర్తు తెలియని వాహనం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల్లో (హిట్ అండ్ రన్ ) బాధితులకు లేదా బాధిత కుటుంబీకులకు ప్రభుత్వం కల్పించే ఆర్థిక పరిహారం వారి అకౌంట్ లలో జమ అయ్యేంతవరకు అవసరమైనటువంటి సహాయ సహకారాలు అందించడం ఈ సహాయ కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, తీవ్ర గాయాల పాలైన వారికి రూ. 50 వేలు మంజూరు చేయడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ ల వద్ద నుండి ఎఫ్ ఐ ఆర్,గాయాల సర్టిఫికెట్, పోస్టుమార్టం సర్టిఫికెట్, శవ పంచనామా మొదలగు డాక్యుమెంట్లను ఈ సహాయక కేంద్రం సంబంధిత పోలీస్ స్టేషన్ల ద్వారా బాధితులకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా బాధితులు పరిహారం పొందడానికి కావలసిన వివిధ ఫారం లను ఉచితంగా అందించి వాటిలో అంశాలను పొందుపరచడానికి కావలసిన సహాయ సహకారాలు కూడా అందించడం జరుగుతుంది. అలాగే ఈ సహాయక కేంద్రం ద్వారా ఒక్కొక్క బాధితునికి ఒక్కొక్క పోలీస్ కానిస్టేబుల్ ని జతపరిచి బాధితులు రెవెన్యూ అధికారుల వద్ద తమ అప్లికేషన్ ను ఇచ్చినప్పటి నుంచి అవి ఎంక్వయిరీ దశ దాటి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంకు వెళ్లేంతవరకు వాటిని ఎప్పటికప్పుడు

మిగతా 10లో..

# ఆపరేషన్స్ లంగ్స్ 2.0

- 2476 ఆక్రమణల తొలగింపులు...
- నాలుగవ రోజు 717 తొలగింపులు, ఇప్పటివరకు మొత్తంగా 2476 ఆక్రమణలు తొలగింపులు



10లో

మొదటిపేజీ తరువాయిలు

## మారండి..లేదంటే అరదండాలే..!

రౌడీ షీటర్లకు వన్ టౌన్ సీఐ జీడి బాబు కౌన్సిలింగ్ : సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఆదివారం రౌడీషీటర్లకు వన్ టౌన్ సిఐ జీడి బాబు పోలీసులకు కౌన్సె లింగ్ నిర్వహించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షింది లేదని ఈ సందర్భంగా రౌడీ షీటర్లకు హెచ్చరించారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీస్ శాఖ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందన్నారు. విశాఖను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పాత నేరస్థులు, సస్పెక్ట్ షీటర్లకు,రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చినట్టు వన్ టౌన్ సిఐ జీడిబాబు ప్రభాత వార్తకు తెలిపారు.

## విశాఖ నగర పోలీసులకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు

పర్యవేక్షించడం జరుగుతుంది. ఈ విధంగా ఈ సహాయక కేంద్రం ద్వారా ఏప్రిల్ ఒకటో తేదీ 2022 తేదీ నుండి జరిగిన రోడ్డు ప్రమాదాలలో రూ.63,50,000 లను బాధితులకు జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, ముంబై వారి ద్వారా పరిహారం అందించడం జరిగింది. హిట్ అండ్ రోడ్డు ప్రమాదాలలో బాధితులు లేదా బాధిత కుటుంబీకులు ఈ సహాయక కేంద్రం యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి ఫోన్ చేసినట్లయితే సంబంధిత పోలీస్ స్టేషన్ల నుంచి అవసరమైనటువంటి డాక్యుమెంట్లను బాధితులకు ఇప్పించేందుకు అన్ని రకాల చర్యలు ఈ సహాయక కేంద్రం తీసుకుంటుంది. ఈ సదుపాయాన్ని విశాఖనగర ప్రజలు సద్వినియోగం చేసుకోనవలసినదిగా విశాఖ సిటి పోలీసులు విజ్ఞప్తి చేశారు.. రోడ్డు ప్రమాద బాధితులకు వారి కుటుంబ సభ్యులకు అవసరమైనసమయంలో సేవలు అందిస్తున్న రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నకు ప్రతిష్టాత్మిక స్కోచ్ అవార్డు రావడం పట్ల హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాద బాధితులు మరియు బాధిత కుటుంబీకులు, నగర పోలీసు అధికారులు తమ హర్షం తెలియజేస్తూ, ఇటువంటి సేవా కేంద్రం ఏర్పాటు చేసిన సిపి శంఖబ్రత భాగ్చికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆపరేషన్స్ లంగ్స్ 2.0

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



జీవీఎంసీలో ఆపరేషన్ లంగ్స్ 2.0 పేరిట నగరంలో ఫుట్ పాత్ లు, రోడ్లు, జంక్షన్లలో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుంది. రోడ్లపై, ఫుట్ పాతులపై ఉన్న ఆక్రమణలను అన్ని జోన్లలో తొలగిస్తున్నారు. ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా, ప్రజల సురక్షిత నడకకు, వాహనాల రాకపోకులకు భద్రత, రక్షణ సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు ఆపరేషన్ లంగ్స్ 2.వీ విస్తృత కార్యాచరణ కొనసాగిస్తున్నట్టు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ రావు వెల్లడించారు. ఆదివారం 717 ఆక్రమణలు తొలగింపులు జరుగగా, 4 రోజులకు మొత్తంగా 2476 ఆక్రమణలు గుర్తించి వాటిని వెంటనే పోలీసు వారి సహకారంతో తొలగింపు కార్యక్రమం చేపట్టినట్లు చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు తెలిపారు. గత 4 రోజులలో 2476 ఆక్రమణలను తొలగించి ప్రజల రాకపోకలకు రవాణా సౌకర్యానికి వీలు కలిగించేలా ట్రాఫిక్ రద్దీని అరికట్టేందుకు ఆపరేషన్ లంగ్స్ విస్తృతమైన కార్యాచరణ అన్ని జోన్లలో కొనసాగిస్తూ చేపట్టిందని సిసిపి తెలిపారు. ఈ ఆక్రమణల తొలిగింపు కార్యక్రమంలో సంబందిత జోనల్ కమీషనర్లు, సహాయ ప్రణాళికాధికారులు, ప్రణాళికా విభాగము సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీచ్ రోడ్డులో పారిశుద్ధ్య పనులు మెరుగుపరచండి

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



బీచ్ రోడ్డులో వ్యర్థాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి పారిశుద్ధ్య పనులను పరిశీలన చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఆర్కే బీచ్ కాళీమాత గుడి వద్ద ప్రధాన వైద్యాధికారి ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ తో పాటు ప్రజా ఆరోగ్యపు అధికారులతో పారిశుద్ధం నిర్వహణపై పర్యటిస్తూ సమీక్షించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ బీచ్ రోడ్ లో ఉన్న ప్రతి దుకాణాలను, ఫుడ్ కోర్ట్ ల వద్ద వ్యర్థాలు లేకుండా చూడాలని, 3, 4 జోన్ల సహాయ వైద్యాధికారులను, బీచ్ రోడ్డు పరిధిలో ఉన్న వార్డుల శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శులను ఆదేశించారు. బీచ్ రోడ్డులో ఉన్న ప్రతి దుకాణాన్ని ప్రత్యేకంగా తనిఖీ నిర్వహించాలని, దుకాణాల వద్ద వ్యర్థాలు లేకుండా డస్ట్ బిన్లలో వేయాలని వారికి తెలియ పరచాలన్నారు. అలాగే వారికి కేటాయించిన స్థలంలోనే వ్యాపారం నిర్వహించేలా చూడాలని, వ్యర్థాలు గాని పరిధి దాటి వ్యాపారం నిర్వహిస్తే మొదటి తప్పుగా వెయ్యి రూపాయలు అపరాద రుసుము విధించి, మరల వారు అదే తప్పు చేసినట్లయితే ఆ దుకాణాన్ని వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారులు బి. ప్రసాద రావు, డాక్టర్ కృష్ణంరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు, వార్డు శానిటేషన్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రోత్సాహకాలు స్ఫూర్తిదాయకం

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



ప్రస్తుత సమాజంలో ఉన్నత విద్యాభ్యాసంతోనే విద్యార్థులకు అపారమైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఇండియన్ క్రికెటర్ కోన శ్రీకర్ భరత్ అన్నారు. ఆదివారం ఎన్ఏడి జంక్షన్, కాకానినగర్ కేటిబి కళాక్షేత్రంలో విద్య, క్రీడల్లో రాణిస్తున్న సుమారు 35 మంది విద్యార్థులకు క్రికెటర్ భరత్ చేతుల మీదుగా విద్యా ప్రోత్సాహకాలను అందజేశారు. ప్రశంస పత్రం.. నగదు.. జ్ఞాపకలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భరత్ మాట్లాడుతూ విద్యార్థులు తాము కోరుకున్న రంగంలో రాణించేందుకు తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఇప్పుడు క్రీడల ద్వారా కూడా అనేకమందికి ఎన్నో అవకాశాలు లభిస్తున్నట్లు భరత్ చెప్పారు. రక్షణ రంగంలో సేవలు అందిస్తున్న డాక్ యార్డ్ ఉద్యోగులు ఒకవైపు దేశ రక్షణలో సేవలు అందిస్తూనే, మరోవైపు సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అయ్యా రంగాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు విద్య.. క్రీడా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం క్రికెటర్ భరత్, ప్రముఖ వైద్యులు రాజేష్, సంఘం గౌరవ అధ్యక్షులు గంట శ్రీనుబాబు జబర్దస్త్ ఫేమ్ అప్పారావు తదితరులను కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్ యార్డ్ కే.టిబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి విజనగరి భాస్కరరావు లు మాట్లాడుతూ అసోసియేషన్ నిర్వహించిన అనేక కార్యక్రమాలను వివరించారు.. ఈ కార్యక్రమంలో పలువురు కార్యవర్గ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 85వ వార్డ్ టీడీపీ యువత అధ్యక్షుడుపై దువ్వాడ పోలీసులకు మహిళ ఫిర్యాదు

గాజువాక,సెప్టెంబర్20,ప్రభాతవార్త

జె ఎన్ ఎం ఆర్ యు ఇల్లును ఇప్పిస్తానని 2లక్షలు తీసుకొని మోసం చేసాడని 85వ వార్డ్ తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ పై దువ్వాడ పోలీసులకు బలిరెడ్డి మహాలక్ష్మీ ఆదివారం ఫిర్యాదు చేసింది. వార్డ్ లో బలిరెడ్డి బాబూరవు అనే వ్యక్తి కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నాడు. అయితే జే ఎన్ యం యు ర్ వై ఇల్లు ఇప్పిస్తాను వారి నుంచి 85వ వార్డ్ తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ రెండు లక్షలు తీసుకున్నాడని,ఇల్లు ఇప్పించకుండా గత 3సం నుంచి తిప్పుతున్నాడని బాధిత మహిళ బండారు మహాలక్ష్మీ తెలిపింది. అనేకమార్లు అడిగిన తప్పించుకు తిరుగుతున్నాడని, చివరకు ఒక ప్రాంసరి నోట్ ఇచ్చాడని తెలిపింది. రెండు డిడి లు తీసినట్టు జెరాక్స్ కాపీలు ఇచ్చాడని,ఇప్పటికె ఒకసారి దొంగ చాటుగా ఇల్లు కూడా చూపించేసాడని అయితే ఇంతవరకు ఇల్లు లేదని డబ్బులుకూడాఅడిగిన ఇవ్వడంలేదని పోలీసులకుఫిర్యాదుచేసినట్లు తెలిపింది. డీ డి లు అసలువో నకిలివో తేల్చి, తెలుగుయువత అధ్యక్షులుపై చర్యలు తీసుకుని న్యాయం చెయ్యాలని దువ్వాడ పోలీసులను ఆశ్రయించినట్లు బలిరెడ్డి బాబురావు మహాలక్ష్మీ దంపతులు తెలిపారు.

## 16 ఏళ్ళ బాలిక అదృశ్యం

విశాఖ క్రైమ్ ప్రభాతవార్త



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గవర జగ్గయ్యపాలెం, పీలానగర్ నివాసి వడ్డి మేనక (36) తన కుమార్తె వడ్డి గీత (16) అదృశ్యమైనట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం మధ్యాహ్నం మధ్యాహ్నం సుమారు 1.20 గంటల సమయంలో తాము ఇంటికి చేరుకోగా, తమ కుమార్తె వడ్డి గీత ఇంటిలో లేకపోవడమే కాకుండా, ఆమె బట్టలు, సిమ్ లేని మొబైల్ ఫోన్ కూడా కనిపించలేదనీ ఫిర్యాదుల పేర్కొన్నారు.. అదృశ్యమైన బాలిక వడ్డి గీత(16) ఎత్తు - 5.5 అడుగులు, రంగు - చామన చాయ) కలిగి ఉన్నట్లు ఫిర్యాదులు తెలిపారు..దీంతో పెందుర్తి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి బాలిక కోసం గాలింపు చర్యలు చేపట్టారు.. ఎవరికైన వడ్డి గీత గురించి సమాచారం తెలిస్తే తక్షణమే పెందుర్తి పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 9676797314 లేదా దర్యాప్తు అధికారి సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఫోన్ నెంబర్ 7989452239, కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు

## ఆకట్టుకున్న ఫ్యాషన్ డిజైన్స్ ప్రదర్శన ఘనంగా ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ డిజైన్ షో

విశాఖపట్నం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ డిజైన్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో ప్రధానంగా ఫ్యాషన్స్, ఇంటీరియర్ ఫోటోగ్రఫీ లకు సంబంధించిన పలు రకాల శైలిని ఔత్సాహికులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ డిజైన్ ప్రతినిధి స్వాతి బండారు మాట్లాడుతూ తమ సంస్థ తరఫున మూడవ ఎడిషన్ గా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసామన్నారు. గతంలో రెండుసార్లు నిర్వహించిన ఫ్యాషన్ షో విజయవంతం కావడంతో ఈసారి కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఫ్యాషన్, ఇంటీరియర్ మరియు ఫోటోగ్రఫీ రంగాలలో రాణించాలి అనుకునే వారికి ఈ ప్రదర్శన చక్కని మార్గదర్శిగా ఉంటుందని చెప్పారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ డిజైన్స్ కళాకారులు, ఫ్యాషన్ డిజైనర్స్ మరియు ఫోటోగ్రాఫర్ల లోని విశిష్టమైన ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. ఈ తరహా అద్భుత ప్రదర్శనల ద్వారా వారిలోని ప్రతిభకు విస్తృత ప్రచారం గుర్తింపును కలిగించే లక్ష్యంతో ఈ షో నిర్వహించామన్నారు. ఈ ప్రదర్శనలో నగరానికి చెందిన ఔత్సాహికులు పలువురు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ షోలో ప్రదర్శించిన విభిన్నమైన ఇంటీరియర్ డిజైన్స్, సృజనాత్మకమైన ఫోటోగ్రఫీ చిత్రాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో విశాఖ నగరానికి చెందిన పలువురు కళాకారులు ఫ్యాషన్ ప్రియులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల టీడీపీ అధ్యక్షుడుగా కోరాడ రమణ ఏకగ్రీవ ఎన్నిక

పద్మనాభం, సెప్టెంబరు 21 ప్రభాతవార్త



పద్మనాభం మండల టీడీపీ అధ్యక్షుడుగా కోరాడ రమణనను మండల టీడీపీ నాయకులు ఆదివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో ఎన్నికున్నారు.ఈ మేరకు గంటా రమణతో పాటు కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసారు. త్మ్ముమ్ముచ్చటగా మూడవసారి కూడా రమణ ఎన్నిక కావడంతో పలువురు టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు. ఉపాధ్యక్షుడుగా సబ్బవరపు రాము,ప్రధాన కార్యదర్శిగా ఆవాల గంగరాజు, కార్యదర్శులుగా కె.వెంకటలక్ష్మి,సుంకర పైడినాయుడు, పైలశ్రీను మహంతి శ్రీనులు ఎన్నకయ్యారు.వీరిని గంటా శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు.

## దళితవాడలలో విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యాలయాలు నిర్మించండి

మాధవధార :సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్రంలోని దళితవాడలలో 1000 ఆలయాలను నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు టీటీడీ చైర్మన్ ప్రకటించడం పట్ల భారత నాస్తిక సమాజం రాష్ట్ర నాయకులు టి శ్రీరామమూర్తి మరియు జిల్లా నాయకులు వై నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు.విశాఖలో ఆదివారం వారు మాట్లాడుతూ ఇప్పటికీ రాష్ట్రంలోని అనేక గ్రామాలలో దళితుల పట్ల వివక్షత చూపుతున్నారని, దళితులపై దాడులు ప్రతినిత్యం జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దళితవాడలలో ఆలయాలకు బదులుగా విద్యార్థుల భవిష్యత్తు కోసం కార్పొరేట్ స్థాయి స్కూళ్లు,కాలేజీలు,హాస్టళ్ళు నిర్మిస్తే దళిత,అణగారిన వర్గాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాకుండా వారిని ఉన్నత స్థాయి ఉద్యోగులుగా, మేధావులుగా తీర్చిదిద్దే నాయకులు అవుతారని పేర్కొన్నారు.రాష్ట్రంలోని అనేక స్కూళ్లలో, హాస్టల్ల లో కనీస వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,స్కూళ్లకు వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేక వాగులు, వంకలు దాటుకుంటూ వెళ్తున్నారన్నారు. ఆలయాల నిర్మాణానికి పెట్టే ఖర్చు విద్యార్థుల అభివృద్ధికై ఉపయోగించాలని ఈ విషయంపై ముఖ్యమంత్రి పునరాలోచించాలని కోరుతున్నట్లు తెలిపారు.

## రౌడీ షీటర్లకు పెందుర్తి పోలీసుల కౌన్సిలింగ్

విశాఖ క్రైమ్ ప్రభాతవార్త



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు ఆదివారం సిఐ సతీష్ కుమార్ మార్గదర్శకత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్లు దేవుడు బాబు , విజయ్‌కుమార్ లు కౌన్సెలింగ్ నిర్వహించారు. మంచి ఆలోచనలతో సమాజంలో సజ్జనులుగా మెలగాలని ఈ సందర్భంగా రౌడీషీటర్లకు సూచించారు. ప్రతి ఒక్కరి నడవడికను పోలీసులు తరచూ గమనిస్తారని, ఎటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే, వారి ప్రవర్తన కుటుంబాలపై, సమాజంపై ప్రతిబింబిస్తుందని గుర్తు చేశారు. కుటుంబ సభ్యుల గౌరవం, సమాజంలో మంచి పేరు పొందాలంటే, సన్మార్గంలో నడవడం మాత్రమే మార్గమని తెలియజేశారు.పోలీసులు వారికి మంచి జీవన శైలి, క్రమశిక్షణతో కూడిన నడవడిక, సమాజానికి ఉపయుక్తంగా ఉండే పనులు చేయాలని ప్రోత్సహించారు. సమాజ శాంతి, భద్రత కోసం అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని మహిళా పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (ఏసిపి) ఎస్.అప్పలరాజు పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎండాడ సమీపంలోని మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒరిస్సా స్టీవ్ డోర్స్ లిమిటెడ్, మహిళా పోలీస్ స్టేషన్ సారథ్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్య నివారణకు, ప్రకృతి విపత్తులు అడ్డుకునేందుకు మొక్కలు పెంచడమే పరిష్కారమన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఒరిస్సా స్టీవ్ డోర్స్ లిమిటెడ్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జె.కే.నాయక్, హిమ హ్యూమానిటీరియన్ అసోసియేషన్ సలహాదారులు కందుకూరి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ మెట్రోపాలిటన్ కోర్టు రిటైర్డ్ మెజిస్ట్రేట్ పైలా సన్ని బాబు, మహిళా పోలీస్ స్టేషన్ సిఐలు జి.నిర్మల, జి.మల్లేశ్వరి, ఎస్సై రూప, ఎం. ఎన్. కుమారి, మల్ల అప్పలరాజు, హిమాసంస్థ వ్యవస్థాపకులు టీ.వి.డి. దాస్, సభ్యులు వెంకటేశ్వర హరి, శంకర్, సుబ్రహ్మణ్యం తదితరులు మొక్కలు నాటారు.

## అదృశ్యమైన ముత్యాలునాయుడు పంటపొలాలులో మృతి

పద్మనాభం సెప్టెంబరు21 ప్రభాతవార్త



మండలంలో విలాసఖానపాలెం గ్రామంలో నాలుగు రోజుల కిందట అదృశ్యమైన బోని ముత్యాలునాయుడు పంటపొలాలల మద్య మృతి చెందినట్లు సి ఐ శ్రీధర్ చెప్పారు.ఈ సంఘటనపై ఆయన అందించిన వివరాలు ప్రకారం ఇదే గ్రామానికి చెందిన ముత్యాలునాయుడు ఈనెల 18 న సాయంత్రం పంటపొలానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో పోలీసులకి మృతుడు కుమారుడు నరేష అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేసాడు. అయితే ముత్యాలనాయుడు ఆదివారం పంటపొలాల మద్య బోర్లాపడి మృతి చెందడం రైతులు చూసి నరేష్ కి చెప్పారు.తమ తండ్రి గుండెపోటుతో మృతి చెందాడని నరేష్ ఫిర్యాదు చేసాడు. కేసునమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సిఐ చెప్పారు.

## నేటి నుంచి కనకదుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

మాధవధార సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



స్థానిక 51 వ వార్డు సీతాన గార్డెన్స్ లో వెలసిన కనకమహాలక్ష్మి, గాయత్రీ దేవి, దుర్గాదేవి ఆలయంలో సోమవారం నుంచి కనకదుర్గాదేవి శరన్నవరాత్రులు ప్రారంభం కానున్నాయని ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు. ఆదివారం ఆలయ ఆవరణలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సోమవారం నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి క్షీరాభిషేకం, గణపతి హోమం, సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 30వ తేదీన మధ్యాహ్నం 12 గంటల నుంచి సుమారు 5000 మందికి అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు కీర్తి తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల పౌర్ణమి రోజున గాయత్రి దేవి అమ్మవారికి ఉదయం నుంచి క్షీరాభిషేకం భక్తుల స్వహస్తాలతో నిర్వహించడం జరుగునని పేర్కొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కీర్తి కోరారు. భక్తుల సౌకర్యకర్థం సుమారు పది లక్షల వ్యయంతో ఆలయాన్ని ఆధునీకరించారు. సోమవారం అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## ఓం శాంతి ఆధ్వర్యంలో వ్యాసనాల విముక్తి

గాజువాక,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త




గాజువాక బీసీ రోడ్ లో గల ఓం శాంతి సెంటర్లో మనీ అక్కయ్య ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం వ్యసనాల విముక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎ ఎ ఎ లీగల్ ఫార్మ్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది అండీ బోయిన లక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ మన భారత దేశంలో చెడు వ్యసనాల నుండి విముక్తి కలిగించడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన వ్యసనాల విముక్తి కార్యక్రమం అద్భుతంఅనిఅన్నారు. దీనివలన యువత చెడు మార్గంనుంచి బయటపడుతుందని అన్నారు. ప్రజలలో అవగాహన కల్పిస్తున్న ఓం శాంతి లాంటి ఆర్గనైజేషన్ మనీ అక్కయ్యకు అభినందించారు. ఈ కార్యక్రమంలో అండి బోయిన అప్పారావు,దొమ్మేటి రమణారావు, అండి బోయిన శ్రీనివాస్, బ్రహ్మకుమారిస్ భవాని స్వాతి ప్రమీల వరలక్ష్మి ఓం శాంతి అక్కయ్యలు అన్నయ్యలు పాల్గొన్నారు.

## పక్షవాతంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సాయం

గాజువాక సెప్టెంబర్ 20,ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు, సాగుతున్నారు. ప్రతి జిల్లాలో కోఆర్డినేటర్లు అక్కడ ఉన్నటువంటి ప్రధాన సమస్యను లోకేష్ ఫౌండేషన్ టీం కి చేరవడంతో, అధ్యక్షులు చదరం తులసి రామ్ దాన్ని పరిశీలించి, టీం సభ్యులతో చర్చించి ఆ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుంది, ఇందులో భాగంగా విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గం 69 వ వార్డు సీనయర్ లీడర్ ,రాష్ట్ర లోకేష్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గోపిశెట్టి గోపి లోకేశ్ టీం కి సమాచారం అందించడంతో వెంటనే స్పందించి తెలుగుదేశం పార్టీలో సీనియర్ కార్యకర్తగా పనిచేసినటువంటి అవతార పెరాలసిస్టోక్కుతో ఇబ్బంది పడుతూ జీవనం సాగించడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నటువంటి అవతార్ లోకేశ్ ప్రజాశక్తి ఫౌండేషన్ ద్వారా రు 10వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపిశెట్టి గోపి, కలపాల శ్రీనివాసరావు, పద్మ, ముద్రగడ శ్వేత , శేఖర్ లక్ష్మణ్ , యువరాజు, కాకినాడ జిల్లా నుండి మొగల్తుర్తి సత్యనారాయణ, కులయప్ప, చిరంజీవి, గాది జోగారావు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామల్లేశ్వరి ఆలయంలోదసరా మహోత్సవాలు

**- పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్**

**- ఉత్సవాలకు మాధవ్‌ని ఆహ్వానించిన ఆలయ చైర్మన్ మార్గాన వెంకటేశ్వరరావు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



అమ్మవారికి రోజుకొక అలంకరణతో భక్తులకు దర్శనంరామ నగర్ జీవీఎంసీపక్కన ఉన్న దుర్గామల్లేశ్వరి ఆలయ దసరా మహోత్సవాలను సెప్టెంబర్ 22 నుంచి అక్టోబరు 2 వరకు 11రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్టు ఆలయ అభివృద్ధి సంఘం ప్రతినిధులు, ఆలయ చైర్మన్ మార్గాన వెంకటేశ్వరరావు తెలిపారు. దసరా మహోత్సవములకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌ని ఆలయ చైర్మన్ మార్గాన వెంకటేశ్వరరావు, రాజ్ గౌడ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని ఆలయ అభివృద్ధి సంఘం ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో మహేష్,కృష్ణ, బేకరీ రవి, పల్లా దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు మాజీ మేయర్ అన్నదానం

ఆరిలోవ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త




పోలేర అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఇందిరానగర్ ఆనంద్ మార్గ చిల్డ్రన్ హోమ్ లో అనాధలకు ఆదివారం విందు భోజనం సమకూర్చారు. ఈ సందర్భంగా చిల్డ్రన్ హోమ్ పని తీరు గురించి నిర్వాహకులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హోమ్ లో చిన్నారులు క్రమశిక్షణతో మెలిగి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని హితవు పలికారు.హోం నిర్వాహకులు సౌమ్యానంద అవధూత,చైర్మన్ ఆర్.ఎ.పాత్రోలు హరి వెంకట్ కుమారి,కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిరు వ్యాపారుల బడ్డీ లను తొలగించడం అన్యాయం

గాజువాక,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడిలో వ్యాపారాలపై దాడులు సరికాదని వైస్సార్సీపీ 87వ వార్డ్ సీనియర్ నాయుకులు ఇల్లపు రాము, ప్రగధ వేణుబాబు ఆందోళన వ్యక్తం చేసారు. ఇల్లపు రాము మాట్లాడుతూ ఏళ్ల తరబడి రోడ్డు ప్రక్కన వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారాలని , తోపుడు బండ్లను తొలగించి, ఆ వ్యాపారులను రోడ్డున పడేయడం దుర్మార్గమన్నారు. చిరు వ్యాపారుల రెక్కల విరిచిన కూటమి ప్రభుత్వానికి సరికాదని మండిపడ్డారు. తక్షణమే అధికారులు స్పందించి చిరు వ్యాపారుల ను ,తోపుడు బండ్లను అదే స్థలం లో గాని ప్రత్యామ్నాయం ఉండేట్టు గాని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## వైకాపా రాష్ట్ర కార్యదర్శి వెంకటరామయ్యకు అభినందనలు

గాజువాక,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త



జీవీఎంసీ 87 వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగాధ వేణుబాబు, ఇల్లపు రాము ఆధ్వర్యంలో ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా,విశాఖకు చెందిన దక్షిణ, పశ్చిమ నియోజకవర్గాలకు పరిశీలికలుగా నియమితులైన గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్యని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలకు 2029 లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నప్రసాద వితరణ

విశాఖపట్నం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో భారత్ వికాస్ పరిషత్,లయన్స్ క్లబ్ ద్వారకా నగర్ సంయుక్త ఆధ్వర్యంలో మహాలయ అమావాస్య, పొలాల అమావాస్య పర్వదినం సందర్భంగా సనాతన సంప్రదాయంలో భాగంగా అన్నార్తులకు నిరుపేదలకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాన్ని దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు ప్రారంభించారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/22/2025 12:18 AM Page 1






# గాలి వాన బీభత్సం... నేలకొరిగిన పలు చెట్లు...

- ఎల్ఐసి ఆఫీసు సమీపంలో కారు మీద పడ్డ చెట్టు..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త**

పట్టణంలోని ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఈదురు గాలులు వర్షం పడటంతో పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. ఎల్ఐసి ఆఫీసు సమీపంలోని మారుతి కారుపై చెట్టు పడటంతో కారుతో అంశమైంది, అదేవిధంగా గాంధీనగరం ,రైల్వే స్టేషన్ రోడ్, జలాలు వీధి, ఒరుగంటి వారి వీధి, పరమేశ్వరి థియేటర్ చెట్లు నేలకొరవ డంతో కరెంటు స్తంభాలు వైర్లు తెగి రోడ్ల మీద పడ్డాయి. వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి,కమిషనర్ ప్రసాద్ రాజు, ఏఈ గణపతి సుబ్బారావు సంఘటన స్థలానికి చేరు కొని చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈదురు గాలులు విపరీతంగా రావడంతో పట్టణమంతా అస్తవ్యస్తంగా తయారైంది, విద్యుత్ వైర్లు ఎక్కడికక్కడ తెగి రోడ్ల మీద పడ్డాయి. మున్సిపల్ అధికారులు సిబ్బంది గాలులకు నేలకొరిగిన చెట్లను తొలగించే



కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంత భయానకరమైన పరిస్థితి గతంలో ఉదూత్ తుఫాను సమయంలోనే చెట్లు నేలకొరిగిన సంఘటన జరిగాయని ఇప్పుడు ఇదే మాదిరిగా జరిగింది. విద్యుత్ శాఖ



అధికారులు ఎక్కడెక్కడ తెగిన వైర్లను పునరుద్ధించే పనిలో నిమగ్నమైనారు.

## నేడు పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో స్వదేశీ వస్తువులు వినియోగంపై అవగాహన ర్యాలీ..

**ఎలమంచిలి ,సెప్టెంబర్ 21 ,ప్రభాతవార్త**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న సేవా వక్షోత్సవాలలో భాగంగా నేడు ఉదయం 9 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ఆంధ్ర బ్యాంకు ప్రక్కనగల భారతీయ జనతా పార్టీ కార్యాలయం వరకు స్వదేశీ వస్తువులను వినియోగించే అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ ర్యాలీలో అభిమానులు నాయకులు కార్యకర్తలు యువతి యువకులు పాల్గొని మన దేశం ఆర్థికంగా బలపడే చేసే కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వాల్సిందిగా కోరారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ శ్రీనివాస్ బుజ్జి, శ్యామల (బుజ్జి వెజిటేబుల్స్) ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం మొక్కలకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి,జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, ఊటకూటి రమేష్ నాయుడు , కొటారు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఇలాంటి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. అత్యవసర సమయంలో ఎవరికైనా రక్తం కావాలంటే ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం



వల్ల వారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్, సీఐ ధనుంజయరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, గిన్నె వరహాల రెడ్డి, కరణం రవికుమార్, సుంకర బుల్లి బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆవు గేదె మృతి.. షాక్ కు గురైన మహిళ

**గొలుగొండ సెప్టెంబర్ 21, ప్రభాతవార**



మండలంలో శ్రీరాంపురం గ్రామం లో పిడుగుపాటుకు ఆవు గేదె మృతి చెందగా ఒక మహిళ షాక్ కు గురైంది. ఆదివారం మధ్యాహ్నం నుండి ప్రారంభమైన వర్షంతో పాటు ఉరుములు మెరుపులతో గాలులు విచాయి. ఈ సమయంలో ఆరుబయటే కట్టుకున్న రాయపరెడ్డి మల్లి బాబుకు చెందిన ఆవు, సుర్ల వెంకటరమణ కు చెందిన గేదె అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ పిడుగుపాటు సమయంలోనే దగ్గర్లో ఉన్న మహిళకు షాక్ తగిలి అస్తవస్తతకు గురైంది. వెంటనే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గేదె, ఆవు మృతితో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పక్షవాతంతో బాధపడుతున్న జన సైనికుడికి నిత్యవసరాలు పంపిణీ

**గొలుగొండ సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



పక్షవాతంతో మంచాన్ని పడి ఇబ్బంది పడుతున్న జనసైనికుడికి జనసేన పార్టీ తరఫున నియోజకవర్గం ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర నిత్యవసరాలు అందజేశారు. మండలం లో కొత్తఎల్లవరం గ్రామానికి చెందిన దొంక రాంబాబు పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈ విషయం జన సైనికుల ద్వారా జనసేన పార్టీ జిల్లా సెక్రటరీ అల్లాడ సురేష్ దృష్టికి వెళ్లడంతో స్పందించి ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించారు. ఆదివారం ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఆపదలో ఉన్న వారికి జనసేన పార్టీ తరపున సహాయం చేయడానికి తాము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, నాయకులు లోకారపు అప్పారావు, సఖిరెడ్డి మణిబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోయిన చిరంజీవి, లింగంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం.అబ్బానాయుడు, బాబురావు, స్వామినాయుడు, టీడీపీ నాయకులు కొల్లు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దార్శనిక దృక్పథానికి నిలువుటద్దం గురజాతెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నవ్యసాహిత్య వికాసానికి వెలుగుబాట,నవయుగవైతాళికుడు గురజాడ వేంకట అప్పారావు జయంతి కార్యక్రమాన్ని మండలంలో సీతంపాలెంగ్రామ కూడలిలో చిన్నారులు, తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గురజాడ వేంకట అప్పారావు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ ఆనాటి సామాజిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని దార్శనిక దృక్పథంతో రచనలు చేసిన మహనీయుడు గురజాడ అన్నారు.కవిగా,నాటకకర్తగా, భాషాభిమానిగా, దేశాభిమానిగా,సంఘ సంస్కరణాభిలాషిగా తెలుగు సాహితీ ప్రియుల హృదయాలలో స్థానం సంపాదించుకున్నారన్నారు. ప్రేక్షకాదరణను చూరగొన్న కన్యాశుల్కం నాటకం ఆయన మేధాసంపదకు అద్దం పట్టిందన్నారు. దిద్దుబాటు కథానికతో నవ్యసాహిత్యవికాసానికి వెలుగుబాట వేశారన్నారు. ఆయన రచనలన్నీ సంఘ సంస్కరణ కు దోహదపడేవేనని,ఆయన ముందుచూపునకు ప్రతీ తెలుగు వ్యక్తీ చేతులెత్తి నమస్కరించాలని, అజ్ఞానం లోంచి విజ్ఞానంలోకి నడవాలంటే గురజాడ సాహిత్యం ప్రతీ ఒక్కరూ చదవాలని ఆచార్యులు పేర్కొన్నారు. అనంతరం తొమ్మిదవ తరగతి విద్యార్థులు మేఘన,ఉదయలక్ష్మి ఆలపించిన గురజాడ దేశభక్తి గేయం దేశమును ప్రేమించుమన్నామంచియన్నది పెంచుమన్నా పలువురిని ఆకట్టుకుంది.ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలలో గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు గురించి తొమ్మిదవ తరగతి విద్యార్థిని మేఘన అనర్గళంగా మాట్లాడింది. వీరికీ ఉపాధ్యాయుడు ఆచార్యులు విలువైన ప్రోత్సాహకబహుమతులను స్వంతఖర్చులతో తన చేతులమీదుగా అందించారు.కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వీట్లు పంచారు.

## మొక్కలు నాటిన మండల స్థాయి అధికారులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్.రాయవరం మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలో లోని పలు గ్రామాల్లో ఘనంగా శనివారం నిర్వహించారు.గ్రీన్ ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాలలో పలు జాతుల మొక్కలు నాటారు. పచ్చదనం పెంచుకోవడం ద్వారా పర్యావరణం పరిరక్షించుకోవాలని,ఇది మానవ జాతి మనుగడకు తప్పనిసరి అని డిప్యూటీ ఎంపిడిఓ పేర్కొన్నారు.మండల కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి రమేష్ బాబు పలు శాఖల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజయ్యపేటలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట గ్రామ సచివాలయంలో శనివారం గ్రామ సర్పంచ్ పిక్కి అప్పలనర్స, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, కూటమి నాయకులు సమక్షంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోసల కాసులమ్మ,ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి సీనియర్ నాయకులు పిక్కి రాంబాబు, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి), సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు పిక్కి కొండలరావు,అంగన్వాడి టీచర్ పిక్కి పైడితల్లి, కూటమి నాయకులు వాసుపల్లి శివాజీ, బొంది గుర్రన్న, మడదా రాంబాబు, మాజీ వైస్ ప్రెసిడెంట్ సిరిపల్లి అప్పలరాజు,పిక్కి దేముడు, వాసుపల్లి రాము, పిక్కి చిన్నారి, లోవరాజు, మైలపల్లి ప్రసాద్,అప్పలరాజు, దార్ల,కోదండరావు,నూకరాజు, శ్రీను, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

## ఇది చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రేషన్ కార్డులు కొత్త తరహాలో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమని జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు అన్నారు. మండలంలోని జానకయ్యపేట తో పాటు పెద్ద తీనార్ల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంపీటీసీ లు మైలపల్లి శ్రీనివాసరావు, మెరుగు నాగేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గోసల చినతాత రావుల చేతుల మీదుగా అందజేయగా జానకయ్య పేట గ్రామంలో కూటమి నాయకులు కురుందాసు నూకరాజు, కురందాసు సింహాచలం, జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు ,ఇతర గ్రామ నాయకులు చేతుల మీదుగా అందజేశారు.

## నేడు భారీ గణనాథుని నిమజ్జనం

**అనకాపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



తెలుగు రాష్ట్రాలలో చరిత్ర సృష్టించిన 126 అడుగుల భారీ లక్ష్మి గణపతి నిమజ్జన కార్యక్రమం సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుందని కమిటీ అధ్యక్షులు బుద్ధ భూలోక నాయుడు తెలిపారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఈ వినాయకుడిని తిలకించేందుకు ఉభయ గోదావరి జిల్లాలు, అల్లూరి, విశాఖ, విజయ నగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి భక్త జనం వచ్చి తిలకించారు. సుమారు 80 లక్షల రూపాయలతో శిల్పి కామధేను ప్రసాద్ సారథ్యంలో రూపొందించారు. సుమారు నెలరోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రజా ప్రతినిధులు, అన్ని రాజకీయపార్టీల నాయకులు, జీవీఎంసీ, రెవెన్యూ, పోలీస్, ఫైర్, మీడియా వర్గాలకు భూలోక నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. పదివేల మందితో భారీ అన్న సమారాధన నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో సహకరించిన భక్త భజన బృందాలకు, స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఫైర్ ఇంజన్ సహాయంతో జరుగు నిమజ్జన కార్యక్రమంలో భక్తులు పాల్గోవాలని కోరారు.

## భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం చేస్తున్న ఆన్ రాక్(ఫయినీర్)

**మాకవరపాలెం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



భూమిలిచ్చిన నిర్వాసితుల ను అన్ రాక్ కంపెనీ అన్యాయం చేస్తుందని ఆప్రాంత రైతులు వాపోతు న్నారు. ఈ మేరకు ఆదివారం పయనీర్ కంపెనీ నిర్వాసిత రైతులు తమ సమస్యలను వివరించారు. నిర్వాసి రైతుల తరఫున రాచపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు రుత్తల వెంకటేశ్వరరావు (జమిందార్) మాట్లాడుతూ కంపెనీ వల్ల తీవ్రస్థాయిలో నష్టం జరుగుతుందని దుయ్యపట్టారు. కంపెనీ కోసం 15 సంవత్సరాల క్రితం భూములు సేకరించారని, నాటి నుంచి నేటి వరకు నిర్వాసిత పంచాయతీలకు కంపెనీ యాజమాన్యం ఒక పైసా చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. భూములు కోల్పోయిన నిర్వాసిత పంచాయతీలు ఆర్థికంగా నష్టపోయినట్లు ఆయన తెలిపారు. దీనిపై అధికారుల ద్వారా కంపెనీ యాజమాన్యాన్ని లిఖితపూర్వంగా కోరిన, వారిలో కించెత్తు చలనం లేదని జమీందార్ వాపోయారు. కంపెనీ నుంచి పంచాయతీలకు రావలసిన నగదు విషయమై ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లడం జరిగిందన్నారు. అన్రాక్ (పయినీర్) అల్యూమినియం కంపెనీ ఎస్ఈ జెడ్ లో లేదని లిఖితపూర్వకంగా సమాధానం చెప్పినట్లు జమీందారు తెలిపారు. అన్ రాక్ కంపెనీకి భూములు ఇచ్చిన రైతు కుటుంబాలు తీవ్ర స్థాయి నష్టపోయిన, కంపెనీ యాజమాన్యం ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోలేదని దుయ్యపట్టారు. కంపెనీలో కాంట్రాక్టు పద్ధతిపై తూతూ మంత్రంగా కొంతమంది మాత్రమే ఉపాధి కల్పించినట్లు ఆయన తెలిపారు. నిజమైన ఉద్యోగాలు స్థానికేతరులు కనిపిస్తూ స్థానిక యువతకు అన్యాయం చేస్తున్నారని జమిందార్ ఆవేదన వ్యక్తపరిచారు. వందలాది ఎకరాలు భూములు రైతుల నుంచి సేకరించిన కంపెనీ యాజమాన్యం రైతు కుటుంబాలను గాలికి వదిలేయడం ఏమిటని ప్రశ్నించారు.కంపెనీ పరిధిలో నిర్వాసిక గ్రామాలైన రాచపల్లి కోడూరు, జి.వెంకటాపురం రామన్నపాలెం, ఎరకన్నపాలెం, వెంకయ్యపాలెం, గ్రామాలకు చెందిన రైతులు సాగు భూములు కోల్పోయారని, వారి కుటుంబాలలో ఉపాధి కల్పిస్తామని నమ్మ పలికిన యాజమాన్యం మోసం చేసిందని జమీందారన్నారు. ఎప్పటికైనా నిర్వాసిత గ్రామాల రైతులకు అధికార యంత్రాంగం, కంపెనీ యాజమాన్యం చర్యలు చేపట్టి న్యాయం చేయాలని రైతుల కోరుతున్నారు. కంపెనీలో పనిచేసే చిన్నపాటి ఉద్యోగులు ప్రమాదాల గురైతే కంపెనీ నిర్లక్ష్యంగా వదిలేస్తుందని దీనిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో రాచపల్లికి చెందిన అధిక సంఖ్యలో నిర్వాసితులు, రైతులు, యువకులు, పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో గల సమస్యలపై మంత్రి నారాయణ కలిసిన ప్రగడ నాగేశ్వరరావు, నమ్మి రమణ

**ఎలమంచిలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



రాష్ట్ర మున్సిపల్, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ను రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, ఎలమంచిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నమ్మి రమణ, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని వార్డులతో పాటు పెద్దపల్లి, మంత్రిపాలెం, పెద్ద గొల్లల పాలెం, త్రాగునీరు, డ్రైనేజీ, రహదారుల నిర్మాణం పై మంత్రి దృష్టికి తీసుకెళ్లారు, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పర్యటన చేసి మరింత అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని తెలిపారని అన్నారు.

## బాలింతలకు సర్పంచ్ నందకిషోర్ వితరణ

**మాకవరపాలెం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



ఆగ్రామంలో శుభకార్యమైన, అశుభ కార్యమైన, కష్టమొచ్చిన,సుఖమొచ్చిన నేనున్నానంటూ ఇదో తతంగా సహాయం అందించే గ్రామ సర్పంచే రుత్తల నందకిషోర్. మాకవరపాలెం మండలం భీమబోయినపాలెం పంచాయతీ సర్పంచ్ గా కొనసాగుతున్న నంద కిషోర్ పలువురు సర్పంచులకు ఆదర్శంగా నిలుస్తారు. భీమబోయినపాలెం పంచాయతీ పరిధిలోని చింతలూరు, గండిపేట గ్రామాలలో ఎవరికి కష్టమొచ్చినా నష్టం వచ్చిన నేనున్నానంటూ తనదైన రీతిలో సహాయం చేయడం ఆయన అలవాటు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే అడపా,దపా ఆర్థిక సహాయంలో కక్కుర్తి పడి చేతివాటం చూపించే నాయకులను చూడడం పరిపాటి. దీనికి భిన్నంగా తన సొంత సొమ్మును ప్రజల కష్టాలకు ఉపయోగించే సర్పంచిగా నందకిషోర్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గ్రామంలో ఆడపిల్లకు వాణి ఫంక్షన్ అయినా,వివాహమైన, బాలింతైన, గ్రామంలో ఎవరైనా తనువు చాలించిన( మరణించిన) తాను ఉన్నానంటూ తగిన రీతిలో ఆ కుటుంబానికి సహాయం అందించే నందకిషోర్ పలువురు ప్రశంసలు అందుకుంటున్నారు. దీనిలో భాగంగా ఆదివారం భీమబోయినపాలెం గ్రామానికి చెందిన కొమ్మోజు పార్వతి కుమార్తె సంతోష్, కర్రీ రమణమ్మ కుమార్తె దుర్గా, ప్రసవం(పురుడు పోసుకున్న) సందర్భంగా సర్పంచ్ సహాయం అందజేశారు. బాలింతలు ఒక్కొక్కరికి 25కేజీల బియ్యం రూ, 2000 నగదు చొప్పున అందజేశారు. సర్పంచ్ చేస్తున్న సహకారానికి గ్రామంలోని పలువురు పెద్దలు మహిళలు హర్షం వ్యక్తపరుస్తున్నారు. తమ కుటుంబాలుకు కష్టసుఖాలలో అండ,దండలుగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న సర్పంచ్ కిషోర్ కి రుణపడి ఉంటామంటూ మహిళలు ఆశీర్వదిస్తున్నారు.

## అండర్ 17 బేసు బాల్ రాష్ట్ర పోటీలకు 5గురు విద్యార్థులు ఎంపిక

**మాకవరపాలెం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



ఉమ్మడి విశాఖ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్17 విభాగంలో మాకవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం వ్యాయామ ఉపాధ్యాయులు రవి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అండర్17 విభాగంలో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఐదుగురు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగే బేస్బాల్ పోటీల్లో పాల్గొంటారని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రదేవి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం.! ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని వేంపాడు కాగిత టోల్ ప్లాజా వద్ద తృటిలో ఘోర ప్రమాదం తప్పింది విశాఖపట్నం నుంచి తుని వైపు వెళుతున్న సల్ఫరిక్ యాసిడ్ లోడుతో ఉన్న ట్యాంకర్ ఆదివారం తెల్లవారుజామున సాంకేతిక కారణాల వల్ల రోడ్డు పక్కనే లారీ డ్రైవర్ నిలుపుదల చేశాడు. నిలుపుదల చేసిన యాసిడ్ ట్యాంకర్ డ్రైవర్ ఆగిపోయిన విషయాన్ని వెనుక నుంచి వచ్చే వాహనాలకు సూచనగా ఎటువంటి భద్రతా చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా రోడ్డు పక్కకు తీసి నిలుపుదల చేశాడు. ఈ విషయాన్ని గమనించని విశాఖపట్నం కాకినాడ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయి ఢీకొట్టింది.! ఆర్టీసీ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సులో ఉన్న పదిమంది ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు ట్యాంకర్ నుంచి పొగ రావడంతో విషయం తెలుసుకున్న సీఐ కే. కుమార్ స్వామి, ఎస్సై సన్ని బాబు, హైవే ఫైర్ సిబ్బంది, సిబ్బంది అప్రమత్తమై పరిస్థితిని చక్కదిద్ది ఎటువంటి ప్రమాదం కాకుండా చర్యలు చేపట్టారు. సకాలంలో పోలీసులు స్పందించడం వలన బస్సులో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు బస్ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాజకీయ పార్టీలకు కొమ్ము కాస్తున్న ఎన్నికల కమిషన్

**అనకాపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల వైపు ఉండవలసిన ఎన్నికల కమిషన్ పార్టీలకు కొమ్ము కాయడం విచారకరమని నాగులపల్లి లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎలమంచిలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తనకాల అనంతరావు అన్నారు. ఎన్నికల కమిషన్ తప్పిదాలపై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాలకు జవాబు ఇవ్వకుండా రాజకీయ పార్టీలు అబండాలు వేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ తను తప్పిదాలను తెలుసుకొని నిస్వార్థంగా పనిచేయాలని అన్నారు, రాజ్యాంగ వ్యవస్థలను తమకు అనుకూలంగా మలుచుకోవడంలో కేంద్రంలో బిజెపి పార్టీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందున్నాయనన్నారు విశాఖపట్నంలో దాదాపు 1000 కుటుంబాలు ఫుడ్ కోర్టు నిర్వహించుకుంటూ బ్రతుకుతున్న కుటుంబాలను అన్యాయంగా రోడ్డును పడవేశారని అన్నారు, బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు అంతేకాకుండా ప్రభుత్వం నడపవలసిన మెడికల్ కాలేజీ లను కూడా ప్రైవేట్ పరం చేస్తున్నారని విమర్శించారు, ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయం తీవ్ర ఒరుదుడుకుల్లో ఉందని అన్నదాతను ఆదుకునే వారు లేరని అన్నారు. వచ్చే గురువారం నుండి ఎలమంచిలి లో పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఓట్ చోరీ అంశంపై సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి ఆదిమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం వి ఆర్ రాహుల్, డిసిసి ఉపాధ్యక్షులు రావి రామసత్యం, మండల అధ్యక్షులు దొడ్డి రవి, బొెట్టి మోహన్, కాండ్రేగుల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 9/22/2025 12:19 AM Page 1






# అక్రమంగా తరలిస్తున్న 100కేజీల గంజాయి పట్టివేత

**- ఐదుగురు అరెస్టు నిందితుల్లో ఒడిశా, కడప, అల్లూరి జిల్లా వాసులు**



**హుకుంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని కొంతిలి జంక్షన్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు వస్తుండగా, ఈ తనిఖీల్లో ఎం.పి 21 ఎం.ఆర్ 9399 నంబరు గల కారులో అక్రమంగా తరలిస్తున్న 100 కేజీల గంజాయిని పట్టుకున్నమని సి.ఐ. సన్యాసి నాయుడు తెలిపారు. దీని విలువ సుమారు రూ. 5 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. పోలీసుల విచారణలో, నిందితుల్లో ఒకరు ఒడిశా రాష్ట్రానికి చెందినవారు కాగా , మరొకరు కడప జిల్లాకు, మిగిలిన ముగ్గురు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందినవారుగా గుర్తించామన్నారు. వీరంతా కలిసి ఒడిశా నుంచి గంజాయిని బెంగళూరుకు తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి గంజాయితో పాటు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పాలుపంచుకున్న సిబ్బందిని సిఐ అభినందించారు.

## ఏపిఐఐసి డైరెక్టర్‌గా ఎన్నికైన పెద్దిరాజుకు ఘన సన్మానం

**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



బడదనాంపల్లి పంచాయితీ కేంద్ర గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు ఇటీవల కాలంలో ఏపిఐఐసి డైరెక్టర్ గా ఎన్నికైన నేపథ్యంలో శనివారం ఘన సన్మానం జరిగింది. అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో పంచాయితీ ప్రజలు అందరూ పెద్దిరాజు, బడదనాంపల్లి సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ దంపతులను ఘనంగా సన్మానం జరిగింది. ముందుగా అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు దంపతులు, పెద్దిరాజు సోదరుడు సత్తిబాబు దంపతులు పెద్దిరాజుతో కేక్ ను కట్ చేయించి అందరికి పంచి పెట్టారు. అనంతరం పెద్దిరాజు దంపతులను గ్రామస్తులు, మహిళలు,పెద్దలు ఆయనకు పూలమాలలు వేసి శాలువాలను సత్కరించుకున్నారు. కార్యక్రమంలో దంతులూరి శివరామచంద్రరాజు, బడదనాంపల్లి సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, ఉపసర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్రమణ్యం, పీసా ఉపాధ్యక్షులు జి. సత్తిబాబు, గ్రామకమిటీ అధ్యక్షులు నీలాద్రి కృష్ణవర్మ, దొడ్డంరెడ్డి చినతల్లి, ప్రశాంత్ వర్మ, పెదిరెడ్ల సత్యనారాయణ, జెట్టి మధుశేఖర్, అద్దేపల్లి చిన్న, వార్డుమెంబర్లు కె. వరలక్ష్మీ, సి.హెచ్. లక్ష్మీ, కె. అర్జున్, సి. హెచ్. సింహాద్రి భారీగా ప్రజలు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ మంగా బొజ్జయ్య

**రంపచోడవరం .సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



రంపచోడవరం గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో వివిధ ప్రాంతంలో సీసీ రోడ్లు మరియు డ్రైన్లు వేయుటకు యర్రంరెడ్డి నగరంలో సర్పంచ్ మంగా.బొజ్జయ్య అధ్వర్యంలో శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ బొజ్జయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని సమస్యలు ఒక్కొక్కటి తీర్చడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ నిధులతో గ్రామంలో వివిధ రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం మండల వైస్ ఎంపీపీ కొమిశెట్టి.బాలకృష్ణ, ఉపాధ్యక్షులు కన్నబాబు, వార్డు సభ్యులు సుధాకర్ , కె. వెంకట్ రావు, మాజీ డిసిసిబి సొసైటీ ప్రెసిడెంట్ జె. రమన్న దొర , మాజీ డిసిసిబి సభ్యులు దాకల నాగేశ్వరరావు, పండు ,పంచాయతీ కార్యదర్శి కామరాజు తదితరులు పాల్గొన్నారు

## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో సర్వీసులు మార్పు : డియం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త**

మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో రాత్రి బస్సు సర్వీసులులో మార్పులు చేయడం జరిగిందని ఏలేశ్వరం ఆర్. టి. సి డిపో మేనేజర్ సత్యనారాయణ ప్రయాణికులకు తెలియజేస్తున్నారు. ఏలేశ్వరం నుండి రేవళ్ళ బస్సు రాత్రి కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో ఉండి ఉదయం రేవళ్ళ వెళ్ళి వస్తాదని అన్నారు. ఏలేశ్వరం నుండి నర్సీపట్నం బస్సు రాత్రి మీదుగా వెళ్లి ఉదయం నర్సీపట్నం నుండి కె. డి. పేట మీదుగా ఏలేశ్వరం వస్తాదని అన్నారు. ఏలేశ్వరం నుండి వై. రామవరం వెళ్లే రాత్రి బస్సు అడ్డతీగలలో రాత్రి ఉండి ఉదయం వై. రామవరం వెళ్లి ఏలేశ్వరం వస్తాదని అన్నారు. రాజవొమ్మంగి నుండి ఏలేశ్వరం రావడానికి సాయంత్రం నాలుగు గంటలు దాటిన తరువాత బస్సు సర్వీసు ఉండదని అన్నారు. రాజమండ్రి నుండి నర్సీపట్నం వైపు వెళ్లే బస్సులు సాయంత్రం. ఉండవని అన్నారు. 28 తేదీ వరకూ జరిగే ఈ మార్పుకు ప్రయాణికులు సహకరించాలని డి. యం. అన్నారు.

## మోడీ వ్యక్తిత్వం స్ఫూర్తిదాయకం

**- బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి**

**పాడేరు,సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యక్తిత్వం అందరికీ స్ఫూర్తిదాయకమని భారతీయ జనతా పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు ఆయన ఆయురారోగ్యాల కోరుకుంటూ సేవాపక్షోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఆదివారం మఠం పంచాయతీ వనవాసి కళ్యాణ్ ఆశ్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ మఠం శాంతకుమారి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.గోపాల పాత్రుడు. సభ్యులు తంగుల సత్యవతి,జిల్లా ఉపాధ్యక్షులు,కొర్ర ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## నేచర్స్ నెక్స్ట్‌లో నూతన ఉద్యోగులకు ఘన సన్మానం

**అరకులోయరూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



అరకులోయ మండలం లోని నేచర్ నెక్స్ట్ లో ఆదివారం నూతన ఉద్యోగులుగా నియమా యకమైన లోతేరు పంచాయతీ కి చెందిన ఉద్యోగులను కిల్లో ప్రసాద్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. లోతేరు పంచాయతీ కేంద్రంలో నూతనంగా నియమితులైన ఉపాధ్యాయుడు అలాగే పోలీస్ శాఖలో జరిగిన రిక్రూట్మెంట్లో ఉత్తీర్ణత సాధించి కానిస్టేబుల్ గా నియమితులైన కిల్లో అరవింద్ కుమార్, పూజారి కోగేశ్వరరావు లను యువ నాయకుడు కిల్లో ప్రసాద్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిల్లో ప్రసాద్ మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఏ శాఖలోనైనా ఉద్యోగం సంపాదించవచ్చని సన్మాన గ్రహీతలు నిరూపించారని, వీరి నిదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లి మంచి మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సూపర్ జడ్పిటిసి, లోతుర్ పంచాయతీ నాయకుడు కూన రమేష్, ఎంపీటీసీ కిల్లోనోభో, ఉపాధ్యాయులు కిల్లో రాజు, జరా సోమేశ్వరరావు, గోబాయి త్రినాధరావు, తాంగుల విజయ్, అప్పలరాజు, పంచాయతీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో ప్రసవం.. శిశువు మృతి

**పాడేరు,సెప్టెంబర్21, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో శనివారం అర్ధరాత్రి గర్భిణీ ఆటోలో ప్రసవించగా శిశువు మృతి చెందింది.వివరాల్లోకి వెళితే.. పాడేరు ఐటీడీఏ కార్యాలయం వెనుక ఉన్న సిల్వర్ నగర్ వద్ద గెమ్మెలి శాంతికి పురిటి నొప్పులు రావడంతో బంధువులు అంబులెన్సుకు ఫోన్ చేసినా రెండు గంటలైనా అంబులెన్స్ రాకపోవడంతో గత్యంతరం లేక మహిళా పురిటి నొప్పుల అధికం కావడంతో ఆటోలో ఆసుపత్రికి వెళ్లే సమయంలో మహిళ ఆటో లో ప్రసవించింది. ఆటోలో ప్రసవించిన శిశువు మృతి చెందింది.దీంతో బందువులు శిశువు మృతికి వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణమని మహిళ బందువులు ఆరోపిస్తున్నారు.వారిపై చర్యలు తీసుకోవాలని భాదితురాలు గేమ్మెలి శాంతి బందువులు డిమాండ్ చేశారు.

## మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో తనిఖీలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త**

మావోయిస్టు వారోత్స వాలు నేపథ్యంలో రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ ఆదివారం రాజవొమ్మంగి లో విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేకుండా వాహనాలను వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు ఉంటాయని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను వినియోగించాలన్నారు.

## కాఫీ బెర్రీ బోరార్ కీటకం వ్యాప్తిని అరికట్టాలి

**- మా తోట రైతు ఉత్పత్తిదారుల సంఘం మేనేజర్ కంకిపాటి గాంధీ పడాల్**

**చింతపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



కాఫీ బెర్రీ బోరార్ కీటకం విప్తిని ప్రాథమిక స్థాయిలోనే అరికట్టాలని మాతోట రైతు ఉత్పత్తిదారుల సంఘం మేనేజర్ కంకిపాటి గాంధీ పడాల్ అన్నారు. ఆదివారం మండలంలోని సాడిక గ్రామంలో ఆదివాసీ రైతులకు కాఫీ బెర్రీ బోరార్ కీటకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మా తోట ఎఫ్ పి ఓ మేనేజర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తొలిసారిగా ఈ కీటకం బయటపడిందన్నారు. ఈ కీటకం కాఫీ గింజల లోపలికి ప్రవేశించి గింజను తొలిచివేసి నాశనం చేస్తుందన్నారు. ఈ కీటకం వల్ల కాఫీ దిగుబడి పూర్తిగా దెబ్బతింటుందని అన్నారు. కాఫీ బెర్రీ బోరర్ అరకులోయ చింతపల్లి ఉద్యాన పరిశోధనా స్థానంలో మాత్రమే కనిపించిందని అదృష్టవశాత్తు ఇతర ప్రాంతాలలో ఎక్కడ ఈ కీటకం కనిపించలేదన్నారు. రైతులు కీటకంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. కీటకం ఆశించినట్టు గుర్తిస్తే వెంటనే నియంత్రణ చర్యలు ప్రారంభించాలని ఈ కీటకం కలిగించే నష్టాన్ని గుర్తించి ముందుగా చింతపల్లి జికె వీధి మండలాల గిరిజన గ్రామాలు మా తోట ఎఫ్ పీ ఓ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ ఏడాది ఎఫ్ పి ఓ ద్వారా గిరిజనులు పండించిన కాఫీ గింజలకు అంతర్జాతీయ ధరలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పి ఓసి ఈ ఓ చిన్నారావు పాల్గొన్నారు.

## స్వస్ట్ నారి పరివార్ అభియాన్ ప్రత్యేక శిబిరాలు

**చింతపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



ఈ నెల 22 న అరకు లోయలో, 23న చింతపల్లిలో స్వస్ట్ నారి శశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ ఎం నీలవేణి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రులు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో స్వస్ట్ నారి శశక్తు పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరాలు మహిళలకు ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన మహిళలు కుటుంబాల కోసం భారత ప్రభుత్వం ఈ మహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈనెల 17 వ తేదీ నుండి అక్టోబరు రెండు వరకు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఏరియా ఆసుపత్రుల్లో స్వస్ట్ నారి శశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ ప్రత్యేక శిబిరాల్లో వైద్య నిపుణులు మహిళలకు పూర్తిస్థాయి ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తారన్నారు.ప్రధానంగా రక్త పోటు మధుమేహం ఓవరాల్ రొమ్ము గర్భాశయ క్యాన్సర్లు క్షయ పై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. పోషణ్ అభియాన్ సమతుల్య ఆహారం తల్లి బిడ్డ సేవలు వయోవృద్ధులు మానసిక ఆయుష్ సేవలతో పాటు కిషోర్ బాలికలకు అందించే ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పిస్తారు అన్నారు. మహిళలకు ఆరోగ్య స్థితిని తెలుసుకునేందుకు ఈ వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమాలు ఈనెల 22వ తేదీన అరకులోయ ఏరియా ఆసుపత్రిలో, 23న చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో, 25న రంపచోవడం ఏరియా ఆసుపత్రి లో ,27న కూనవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ శిబిరాలను మహిళలు కిషోర్ బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## కొండకుమ్మర్ల సమస్యలను పరిష్కరించాలి

**- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి కి వినతిపత్రం ఇచ్చిన కొండకుమ్మర్ల నాయకులు**

**పాడేరు,సెప్టెంబర్21, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మాజీ మంత్రి కిడారి క్యాంపు కార్యాలయంలో కొండకుమ్మర్ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు వినతిపత్రం ఆ సంఘం నాయకులు అందజేశారు ఈ సందర్భంగా గిరిజన ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్న కొండకుమ్మర్లను ఎస్టీ నాయికంలుగా ప్రభుత్వం గుర్తించాలని గిరిజన ప్రాంతంలో కొండకుమ్మర్లగా ఉండటం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఎస్టీ నాయికంగా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పందించి రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి కొండాకుమ్మర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## ఆచార్య ఎన్జీరంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఫ్రెషర్స్ డే ప్రోగ్రాం

**- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి**

**చింతపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం చింతపల్లిలో ఉన్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో 202526 అకాడమిక్ విద్యా సంవత్సరంలో నూతన విద్యార్థినీ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నూతనంగా వ్యవసాయ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ప్రోగ్రాం తో పాటు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ కూడా నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలు కలిగి ఉండి వాటిని సాధించుకోనడానికి కటోర శ్రమ పట్టుదల మరియు ఏకాగ్రత కలిగి ఉండాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ సర్టిఫికెట్ చాలా విలువైనదని భవిష్యత్తులో ఈ కోర్సు కు మంచి డిమాండ్ ఉందని అలాగే ఈ రోజుల్లో పట్టణ ప్రాంత ప్రజలందరూ సేంద్రియ పంటలపై ఆధారపడుతున్నారని తెలిపారు. అకాడమిక్ మ్యాటర్స్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ కే బాల హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కోర్స్ యొక్క వివరాలు ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి వెంకటేష్ బాబు, శాస్త్రవేత్త బి ఎన్ సందీప్ నాయక్, శాస్త్రవేత్త ఈ జోగారావు, కళాశాల టీచింగ్ అసోసియేట్స్ ఆఫీసు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

**అనంతగిరి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



మండలంలోని డముకు వ్యూ పాయింట్ వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదంలోని ఓ వ్యక్తి మృతిచెందాడు.. స్థానికులు సమాచారం మేరకు.. విజయనగరం జిల్లా ధర్మవరంకు చెందిన కిశోర్ (32) అనే వ్యక్తి అరకు వచ్చి, ఆదివారం సాయంత్రం తిరుగు ప్రయాణంలోని స్వగ్రామానికి వెళ్తుండగా డముకు వ్యూ పాయింట్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఘటన స్థలంలోనే మృతి చెందాడు.. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, మృతుడు వివరాలపై ఆరా తీస్తున్నారు.. కుటుంబ సభ్యుల నుంచి పిర్యాదు అందాల్సి ఉంది..

## ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష,కార్యదర్శిలుగా బి.శ్రీనివాసరావు ఆర్.నాగభూషణంలు ఎన్నిక**

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. మండల కేంద్రంలో జరిగిన ఈ ఎన్నికల్లో నూత నప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా పిడిమి విజయవెంకట్ (వార్త) ఎన్నోకోబడగా, అధ్యక్షులుగా బి.శ్రీనివాసరావు(ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా కూడ మోహన్ (విశాలాంధ్ర), కార్యదర్శిగా రెయ్యల నాగభూషణం (ప్రజా ప్రతిభ), కోశాధికారిగా గంపరాయి కోటిబాబు (ప్రజాశక్తి)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై నప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాసరావు, నాగభూషణం లు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ బలోపేతంతో పాటు జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎవరికీ ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, సభ్యులందరికి సహకారంతో సమస్యల పరిష్కారానికై అడుగులు ముందుకు వేస్తామని వారు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికి నూతన కమిటీ కృతజ్ఞతలు తెలియజేసారు. సభ్యులుగా బి.ప్రసాదరావు,కాంతారు మోహన్, వైశ్యరాజు ఉదయ్ కుమార్, సర్ని సురేష్, ఎస్.శంకర్ రావు, పి.బాస్కర్ రావు. కె.అనిల్, కె.రాంబాబు, పి.పులిరాజు ఎన్నికయ్యారు.

## అందుబాటులో యూరియా....

**గూడెం కొత్త వీధి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



గూడెం కొత్తవిది మండలం దామనపల్లి పంచాయతీ మరియు వంచుల పంచాయతీ కి యూరియా సరఫరా జరిగిందని మండల వ్యవసాయ అధికారి డి గిరిబాబు తెలిపారు. దామనాపల్లి 6 టన్నులు వంచుల 6 టన్నులు రైతు సేవ కేంద్రాలకు సరఫరా చేసినట్టుగా వివరించారు. మరియు మంగళవారం మరో 20 టన్నుల యూరియా రాబోతుందని రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు.

## 24న కూనవరం పంచాయతీ నిధుల అవినీతి ఆరోపణలపై రికార్డుల తనిఖీ....!

**- డివిజనల్ పంచాయతీ అడ్మినిస్ట్రేషన్ అధికారి సుబ్బారావు**

**కూనవరం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**




కూనవరం మేజర్ గ్రామపంచాయతీలో నిధులు వినియోగంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, పనిచేయని పనులకు బిల్లులు చెల్లింపులు, శానిటేషన్ పనులు, పైప్లైన్ మరమ్మత్తుల పనులలో లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందని సోషల్ మీడియా వేదికగా గత కొన్ని రోజుల నుండి పలు సంఘాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. 2022 సంవత్సరం నుండి 2025 వ సంవత్సరం వరకు జరిగిన పనులు జరిగిన పనుల అవినీతిపై అవినీతిపై విచారణ జరగాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు దళిత సంఘం ఆధారాలతో ఆరోపిస్తున్నామని ప్రకటనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డివిజనల్ పంచాయతీ ఏవో ( అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్) సుబ్బారావు తనిఖీ నిమిత్తం ఈనెల 24వ తేదీ బుధవారం రోజున రానున్నారు. రికార్డుల తనిఖీ నిమిత్తం తనతో పాటు మరో ఇరువురు కార్యదర్శులు, స్థానిక ఎంపీడీవో పాల్గొనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి గతంలో పనిచేసిన గ్రామ కార్యదర్శి సురేష్ కు, మరియు ప్రస్తుత కార్యదర్శికి నోటీసులు పంపడం జరిగిందని కూడా తెలిపారు. తమ కార్యాలయానికి లిఖిత పూర్వక ఫిర్యాదు ఇంతవరకు రాలేదని తెలిపారు. కేవలం సుమెటాగా స్వీకరించి తనిఖీ నిమిత్తం రానున్నట్లు తెలిపారు.

## లొట్టి త్రినాధ్ కుటుంబానికి పరామర్శించిన కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,సెప్టెంబర్21, ప్రభాతవార**



అల్లూరి జిల్లా పెదబయలు మండలం పెదబయలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లొట్టి త్రినాధ్(చిన్ని)తండ్రి లొట్టి రామ్మూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలుసుకున్న రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అందుబాటులో లేకపోవడం వలన రామ్మూర్తి అంత్యక్రియలకు హాజరు కాలేకపోయారు.లొట్టి త్రినాధ్ కుటుంబానికి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పెదబయలు చేరుకొని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లొట్టి చిన్ని కుటుంబానికి ఆదివారం నాడు పరామర్శిస్తూ ధైర్యంగా ఉండాలని టిడిపి పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి పెదబయలు మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన భౌతికంగా మన మధ్యలో లేకపోయినా టిడిపి కుటుంబ సభ్యులు అందరి గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో పెదబయలు మండల అధ్యక్షులు వెచ్చంగి కొండయ్య. టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి. గోమంగి టిడిపి అధ్యక్షులు గంపరాయి ధనుంజయ, పీఏసిఎస్ చైర్మన్ నారంజి ప్రసాద్, మండల టిడిపి సీనియర్ నాయకులు టైసాబ్ త్రినాథ్, రైతు సంఘం నాయకులు కూడా భూషణం కొర్ర రాజారావు,రూడి త్రినాథ్ ,జంపరంగి తిరుపతిరావు, లింగేటి టిడిపి అధ్యక్షులు కొర్ర శేషు, లైకోన్, వీర్రాజు మహిళఅధ్యక్షురాలు మహేశ్వరి, గంపరాయి స్వప్న, తిరుపతిరావు, బాలు, అబ్దుల్లా తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమం

**పాడేరు,సెప్టెంబర్21, ప్రభాతవార్త**



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆదివారం అన్నప్రసాద కార్యక్రమం పాడేరు గ్రామస్తులు కీ.శే. కొల్లూరు వెంకటరాయలు కన్నతల్లి జ్ఞాపకార్థం వారి కుమారుడు కొల్లూరి గోవింద్,రాణి వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరైఆన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేసిన బిజెపి నాయకులు



మండల కేంద్రంలో బిజెపి నాయకులు శ్రమదానంతో ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేశారు. ఆదివారం ఆర్ అండ్ బి ఎక్సైజ్ శాఖ కార్యాలయ ల పరిసరాల్లో ఉన్నటువంటి చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా బిజెపి కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు జయతి ప్రభాకర్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు బస్టాండ్ పాఠశాలలు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కదుల్ల శ్రీనివాస్ రావు, బిజెపి జిల్లా ఐటీ కన్వీనర్ పండా ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మహేష్, మండల నాయకులు వసుపరి శ్రీనివాస్, మాతే లక్ష్మణరావు, ఉండిగా శివ, మాతే శివ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.